ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

రాజమహేంద్రవరం fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

29-2-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 29 పేజీలు: 12 వెల: 6.50



అమెరికన్లు ఇష్టపడే మహిళ మిచెల్ ఒబామా 5లో

రష్యాకు ఉత్తర కొరియా ఆయుధాలు




## పెళ్లి ప్రతిపాదన కార్యరూపం దాల్చకపోవడం మోసంకాదు: సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 28:** పెళ్లి ప్రతిపాదన మొదలై.. అది కార్యరూపం దాల్చకపోవ డానికి అనేక కారణాలుండవచ్చని సుప్రీం కోర్టు పేర్కొంది. ఓ పెళ్లి ప్రతిపాదనకు సంబంధించి కర్ణాటకు చెందిన వ్యక్తిపై నమోదైన చీటింగ్ కేసును భారత సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. వివాహ ప్రతిపాదన మొదలై అది కార్యరూపం దాల్చక పోవడడానికి అనేక కారణాలు ఉండొచ్చని అభిప్రాయపడింది. చీటింగ్ కింద నేరం రుజువు చేయాలంటే .. మోసం చేయాలనే ఉద్దేశం మొదటి నుంచీ ఉండాలనే విషయాన్ని ఉన్నత న్యాయస్థానం పదే పదే చెబుతోందని గుర్తు చేసింది.తనను పెళ్లి చేసుకోకుండా రాజు కృష్ణ షెడ్బాల్కర్ అనే వ్యక్తి మోసం చేశాడని పేర్కొంటూ కర్ణాటకకు చెందిన మహిళ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివాహం నిశ్చయం అయినాక తామిద్దరం ఫోన్‌లో మాట్లాడుకున్నామని, కల్యాణ మంటపం కోసం 75 వేలు అడ్వాన్సుగా ఇచ్చారని..చివరకు రాజు మరో అమ్మాయిని వివాహం చేసుకున్నట్లు తెలిసిందని వెల్లడించింది. రాజుతో సహా ఆయన సోదరు, తల్లి మోసం చేశారని ఫిర్యాదులో పేర్కొంది. సెక్షన్ 417 కింద నమోదైన ఈ కేసును విచారించిన కర్ణాటక హైకోర్టు కేవలం రాజును దోషిగా తేల్చింది.వివాహ వేదికను బుక్ చేయాలని మహిళా తండ్రిని ప్రేరేపించినట్లు ప్రాథమికంగా తెలుస్తోందని పేర్కొంటూ తీర్పు వెలువరించింది.హైకోర్టు తీర్పును సవాలుచేస్తూ రాజు కృష్ణ 2021లో సుప్రీం కోర్టును ఆశ్రయించాడు. విచారించిన జస్టిస్ సుధాన్షు ధులియా,జస్టిస్ ప్రసన్న బీ వరాలేలతో కూడిన సుప్రీంధర్మాసనం ..గతంలో హైకోర్టు నిర్ణయాన్ని తోసిపుచ్చింది. ఒక నిర్దిష్ట సందర్భంలో మోసం ఉండవచ్చని.. ఇటువంటి కేసుల్లో నేరాన్ని నిరూపించడానికి విశ్వసనీయ సాక్ష్యాలు ఉండాలని పేర్కొంది. ఈ కేసులో మహిళ మోసం చేసే ఉద్దేశం ఆ వ్యక్తికి ఉన్నట్లు కనిపించడం లేదని తెలిపింది.

# పెట్టుబడి సాయంతో రైతుకు స్వయం సమృద్ధి



బుధవారం రైతుభరోసా -పిఎం కిసాన్ పెట్టుబడి సాయం మొత్తానికి భారీ చెక్కు ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

### వైఎస్సార్ రైతు భరోసా- పిఎం కిసాన్ కింద ఒక్కోరైతుకు రూ.2000చొప్పున 53.58 లక్షల మంది ఖాతాల్లో రూ.1,078.36 కోట్లు జమ

### 10,78,615 మంది రైతులకు రూ.215,98 కోట్ల వైఎస్సార్ సున్నావడ్డీ రాయితీ సొమ్ము

**విజయవాడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** రైతులు అన్ని విధాలు పరిపుష్టంగా ఉన్నప్పుడే ఆ రాష్ట్రం ఆర్థికంగా శక్తివంతమవుతుందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పునరుద్ఘాటించారు.రైతులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటేనే రాష్ట్రం బాగుం టుందన్నారు.వరుసగా ఐదో ఏడాది రైతు భరోసా అందిస్తున్నామన్నారు.మన ప్రభుత్వం వేసిన ప్రతి అడుగు కుడా రైతులు,వ్యవసాయ కూలీలు, కౌలురైతులు బాగుండాలని వేసామన్నారు.క్రమం తప్పకుండా వైఎస్సార్ రైతు భరోసా,ప్రధానమంత్రి కిసాన్ కార్యక్రమం కింద అందించా మన్నారు.రాష్ట్రంలో దాదాపు 50శాతం లోపు రైతున్నలకు భూమి అర హెక్టారులోపలే,హెకార్డు లోపల ఉన్న రైతులు 70శాతం ఉన్నారన్నారు.ఈ పెట్టుబడి సహాయం వారికి ఎంతో మేలు చేసింది. వంద శాతం రైతులకు 80శాతం ఖర్చు రైతు భరోసా కవర్ అయ్యింది.

రైతుల పక్షపాత ప్రభుత్వం మనదన్నారు. దీనికి తాను గర్వపడుతున్నానన్నారు.సున్నా వడ్డీ కింద కుడా రూ.215.98 కోట్లు విడుదల చేస్తున్నామ న్నారు.రుణాలు తీసుకుని క్రమం తప్పకుండా కట్టే రైతులకు మేలు చేస్తున్నామన్నారు.ఇప్పటి వరకు 84.66లక్షల మంది రైతన్నలకు ఇప్పటి వరకు అందించిన వడ్డీ రాయితీ రూ.2,050 కోట్లు అందించామన్నారు..వరుసగా ఐదోవ ఏడాది.ఈ సంవత్సరం మూడో విడుతగా వైఎస్సార్ రైతు భరోసా-పిఎం కిసాన్ కింద ఒక్కోరైతుకు రూ.2000 చొప్పున 53.58 లక్షల మంది రైతన్నల ఖాతాల్లో రూ.1,078.36 కోట్లు, రబీ 2021-22, ఖరీఫ్ 2022లో రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించిన 10,78,615 మంది రైతన్న లకు రూ.215,98 కొట్ల వడ్డీ రాయితీ సొమ్ము బటన్ నొక్కి వారి ఖాతాల్లో నేరుగా బుధవారం సీఎం జగన్ తన మజిలీ కార్యాలయం నుంచి కంప్యూటర్ బటన్ నొక్కి నేరుగా జమచేసారు. ఇందుకు సంబంధించిన భారీ నకలు చెక్కులను ఆవిష్కరించారు.

బిసి,మైనార్టీ కౌలు రైతులు,ఆర్వోఎఫ్ఆర్వో(అటవీ) దేవదాయ భూములు సాగుచేసుకుంటున్న రైతున్నలకు కుడా వైఎస్సార్ రైతు భరోసా కింద ఏటా రూ.13,500ల రైతుభరోసా సాయం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మనదేనన్నారు. ఇప్పుడు అందిస్తున్న సాయం రూ.1,078,36 కోట్లుతో కలిపి ఈ 57 నెలల్లో రైతన్నలకు అందిం చిన మొత్తంలో కేవలం వైఎస్సార్ పిఎం కిసాన్ సాయంగా మాత్రమే రూ.34,288 కోట్లు అందిస్తా మన్నారు.2014-15 నుండి 2018-19 వరకు పెండింగ్ పెట్టిన బకాయిలతో సహా నేడు అంది స్తున్న రూ.215.98కోట్లుతో కలిపి ఈ నెల 57 నెలల్లో వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు కింద 84.66లక్షల మంది రైతన్నలకు అందించిన వడ్డీ రాయితీ రూ.2,050.53 >>2



### తమిళనాడు తీరం నుంచి ఇస్రో రాకెట్ ప్రయోగం

# సక్సెస్

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ తొలి మినీ రాకెట్‌ను ఎగురవేసి ఆరు దశాబ్దాలు దాటింది. మళ్లీ మరో సరికొత్త రాకెట్ ప్రయోగ కేంద్రం నుంచి బుధవారం ఆర్‌హెచ్ 200 రాకెట్‌ను శాస్త్రవేత్తలు విజయవంతంగా ఎగురవేశారు. ప్రధాని నరేంద్రమోడీ దక్షిణావనిపై పార్లమెంటు ఎన్నికల ముందు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఎన్నో ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు ప్రారంభిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం తమిళనాడులోని తూత్తుకుడి జిల్లా కులశేఖరపట్టణంలో శ్రీహరి కోటకు ప్రత్యామ్నాయంగా లాంచ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించారు. వర్చువల్ విధానంతో కులశేఖర పట్టణం రాకెట్ ప్రయోగ కేంద్రానికి శంకుస్థాపన చేసిన ప్రధానమంత్రి తమిళనాడుకు తాము ఇస్తున్న ప్రత్యేకగౌరవాన్ని ప్రస్తావించారు. మంగళ వారం ఆయన ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి జిల్లా శ్రీహరికోటలో నిర్మితమైన పిఎస్ఎల్‌వి ఇంటిగ్రే షన్ ఫెసిలిటి భవనాన్ని, తమిళనాడుకు చెందిన మహేంద్రగిరిలో, కేరళకు చెందిన తిరువనంత పురంలో రెండు భారీ ప్రాజెక్టులు ప్రారంభిం చారు.

బుధవారం కులశేఖరపట్టణంలో రాకెట్ ప్రయోగ కేంద్రం ఏర్పాటుకు నిదర్శ >>2



ప్రధాని మోడీకి జ్ఞాపికను బహూకరిస్తున్న ఇస్రో ఛైర్మన్ సోమనాథ్

# వచ్చే ఎన్నికల్లో విజయం మాదే



తాడేపల్లిగూడెంలో బుధవారం టిడిపి, జనసేనల ఉమ్మడి జెండా బహిరంగసభలో పాల్గొన్న ఇరుపార్టీల నేతలు

### టిడిపి-జనసేన విన్నింగ్ టీం, వైఎస్సార్సీది చీటింగ్ టీం

### తాడేపల్లి గూడెంలో జెండా ఉమ్మడి సభలో చంద్రబాబు, పవన్ వెల్లడి

**విజయవాడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో తెలుగు దేశం- జనసేన కూటమి విజయాన్ని ఆపడం ఎవ్వరి తరం కాదని మాజీ ముఖ్యమంత్రి చంద్రాబాబునాయుడు స్పష్టం చేసారు.కూటమిలో జనసేన ఎక్కువ, తెలుగుదేశం తక్కువ అనే తేడా లేదన్నార. జెండా పేరిట తెలుగుదేశం పార్టీ- జనసేన ఉమ్మడి ఎన్నికల ప్రచార సభలో చంద్రబాబు ఉద్వేగంగా మాట్లాడారు. తెలుగుదేశం.జనసేన దెబ్బకు ఫ్యాన్ ముక్కలైపోవాలి, పొత్తు గెలవాలన్నారు. రాష్ట్రం నిలబడాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ఇక అన్‌స్టాపబుల్, రాష్ట్రంలో విధ్వంసా నికి పుల్‌స్టాప్ పడుతుందన్నారు. జనసేనత తెలుగుదేశం పార్టీది విన్నింగ్ టీమ్ వైకాంగ్రెస్‌ది చీటింగ్ టీమ్ అన్నారు.తెలుగుదేశం పార్టీ అగ్నికి వాయు వులా పవన్ తోడయ్యారన్నారు.ఈ సభ చూసాక, మా గెలుపు ఎవరు >>2



బుధవారం విజయవాడలో మీడియాతో షర్మిల

### ఎపికి ప్రత్యేక హోదాపై తిరుపతిలో డిక్లరేషన్

### పిసిసి చీఫ్ షర్మిల

**విజయవాడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలో మార్చి1 జరగనున్న బహిరంగ సభ ద్వారా ఎపికి ప్రత్యేక హోదాపై డిక్లరేషన్ ఇస్తామని పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు.అధికార వైఎస్సార్సీ ప్రత్యేక హోదాపై మాటలు మాత్రమే చెప్పిందన్నారు.విజయవాడలో కాంగ్రెస్ రాష్ట్ర కార్యాలయం ఆంధ్రరత్న భవనంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎపిని హర్డ్ వేర్ హబ్‌గా మారుస్తామని, చమురు రిఫైనరీలు ఇస్తా >>2

### ఆత్మ గౌరవంకోసమే

# పార్టీని వీడుతున్నా

### ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాస రెడ్డి



బుధవారం మీడియాతో మాట్లాడుతున్న మాగుంట

**ప్రభాతవార్త ప్రతినిధి, ఒంగోలు:** మాగుంట కుటుంబం 33సంవత్సరాలుగా ఒంగోలులో రాజకీయం చేస్తుందని, 1991లో కీ.శే మాగుంట సుబ్బరామిరెడ్డితో ప్రారంభమై ఆయన మరణా నంతరం మాగుంట పార్వతమ్మ, తరువాత తాను ఎంపీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నామని మొత్తం 8 సార్లు పార్లమెంట్ సభ్యులుగా, రెండు సార్లు ఎమ్మెల్యేలుగా, ఒకసారి ఎమ్మెల్సీగా మొత్తం 11 పర్యాయాలు పోటీ చేశామన్నారు.

బుధవారం ఒంగోలు రామ్‌నగర్‌లోని తన కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన భావోద్వేకంగా మాట్లాడారు. మాకు రాజ కీయ జన్మనిచ్చింది ప్రకాశం జిల్లా అని, మాకున్న నివాసాల్లో ఒంగోలులో నివాసమే అత్యంత ముఖ్యమైందని మాగుంట చెప్పారు. మాగుంట సుబ్బరామిరెడ్డి నేర్పించిన అడుగుజాడల్లో తాము నడుస్తున్నామని అన్నారు. మాగుంట కుటుంబం అంటే ఒక బ్రాండ్ అని, ఆ >>2






తమిళనాడు తూత్తుకుడిలో బుధవారం గ్రీన్ హైడ్రోజన్ హబ్ ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న ప్రధాని మోడీ

# విజయం మాదే

>> ఆపలేరన్నారు.వచ్చే ఎన్నికల్లో రాష్ట్రానికి ఎంతో కీలకం, వైకాంగ్రెస్ దొంగలపై తెలుగుదేశం- జనసేన పోరాడనున్నారు.రాష్ట్ర ప్రజలు వైకాంగ్రెస్ నుంచి విముక్తి చేసేందుకు కుదిరిన పొత్తు ఇదన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం ప్రజలు మాతో చేతులు కలపాలి.2029 విజన్ డాక్యుమెంట్ తయారు చేసాం. హైదరాబాద్‌గా కంటే మిన్నగా రాజధాని ఉండాలని, అమరావతికి రూపకల్పన చేసామన్నారు.పోలవరం ద్వారా ప్రతి ఎకరాకు నీళ్లిచ్చే సంకల్పంతో ముందుకు వెళ్లామన్నారు. రాష్ట్రంలో ఇప్పుడు సైకో పాలన ఉందన్నారు.ఏ సిఎం అయినా అభివృద్ధి పనుతో పాలన సాగిస్తారు. ఈ సిఎం సంక్షేమంటూ, మాస్క అది కన్పించదు...జగన్ సిఎం అయ్యాక అరాచకాలతో పాలన సాగిస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యాన్ని జగన్ అపహాస్యం చేసారు. వైకాంగ్రెస్ వేధింపులు తట్టుకోలేక క్రికెటర్ హనుమ విహారి పారిపోయే పరిస్థితి వచ్చిందన్నారు.సొంత చెల్లి మరో పార్టీలో చేరితే సోషల్ మీడియాలో వేధించారు. జగన్ మానసిక స్థితికి ఈ ఘటనలే నిదర్శనం అన్నారు. అందుకే వైకాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించి సైకో నుంచి రాష్ట్రానికి విముక్తి కలిగించాలి.జగన్ 25 ఎంపీను ఇస్తే ప్రత్యేక హోదా తెస్తామన్నారు.కుప్పం ప్రాంతానికి నీళ్ల పేరిట జగన్ నాటకాలు వేసారు.వచ్చే ఎన్నికల్లో కుప్పంలో లక్ష ఓట్లు మెజార్టీ వస్తుంది.జగన్‌దో అట్టర్ ఫ్లాప్ సినిమా.అలాంటి సినిమాకు సీక్వెల్ ఉంటుందా? జనసేన- టీడీపీది విన్నింగ్ టీమ్,ఫైనల్ పులివెందుల అన్నది తమ నినాదం అన్నారు. జగన్ ప్రభుత్వానికి కాలం చెల్లిందన్నారు.

**అన్ని వర్గాలను జగన్ మోసం చేసాడు**

జెండా సభలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ పర్వతం ఎవ్వరికి వంగి సలాం చేయదు,సముద్రం ఎవ్వరి తరగి ఒక ఎత్తుతో దేశ చేవు జెండాకు ఉన్నంత పొగరు ఉంటుంది. మన విజయానికి స్ఫూర్తి జెండా అందుకే జెండా పేరుతో సభను ఏర్పాటు చేసామన్నారు. పొత్తులో భాగంగా 24 అసెంబ్లీ సీట్లు తీసుకున్నాం.ఇన్ని సీట్లేనా అని అవతలి పక్షం విమర్శించింది. జగన్‌ను అడపాతాడానికి తొక్కిపారేస్తోనే పేరు పవన్ కాదన్నారు. కార్యకర్తలారా వ్యూహం నాకు వదిలండి, నన్ను నమ్మండి గాయత్రి మంత్రం కూడా 24 అక్షరాలే, అంకెల్లో సీట్లెక్కపెట్టవద్దని విమర్శకులకు చెప్పండి. ఒక్కో ఇటుక పేర్చి ఇల్లు కడుతున్నా, కోట కూడా కడతాం, జగన్ తాడేపల్లి కోట బద్దలు కొడతాం సలహాలు ఇచ్చే వాళ్లు అక్కర్లేదు,యుద్ధం చేసే వాళ్లు కావాలి. ఎపి రోడ్లపై వెళ్లాలంటే రోజుల నరకం గదిపోయే పరిస్థితి. ఐదుగురు రెడ్డి కోసం 5 కోట్ల ప్రజలు తిప్పలు పడుతున్నారని ఆరోపించారు. మనందరికైనా సిద్ధం,ఇక యుద్ధం మొదలైంది.జగన్ నువ్వు ఎన్నో చెబుతున్నావ్,ఇక నీకు చివరి రోజులొచ్చాయన్నారు.ఈ సభ వేదికగా యుద్ధానికి శంఖారావం పూరిస్తున్నా నన్నారు. తనకు ఓట్లు వేయకపోతే తనకేమీ నష్టం లేదన్నారు.అత్యంత గంభీర్యంగా పవన్ మాట్లాడుతూ నా మీద అనేక విమర్శలు చేస్తున్నారు.నేను బాధితులకు అండగా నిలవడానికి వచ్చాను.గత ఎన్నికల్లో అభిమానులు రెండు చోట్ల ఓడించారు.నేను అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడుతున్నాను.ఓటమి వెనుదిరిగే వాడిని కాదన్నారు.అనుకున్నది సాధిస్తానన్నారు.జగన్ అక్రమంతో బలిపుమైన క్రైగా ఎదిగాం.అతన్ని ఎదుర్కోవాలన్న పొత్తు అవసరమన్నారు.జగన్ విముక్త ఆంధ్రప్రదేశ్ కావాలంటే టిడిపి,జనసేన పొత్తు అవసరమన్నారు. జగన్ సంక్షేమం పేరుతో వంచిస్తున్నారన్నారు.అతనిది ప్రచారం మాత్రమేనన్నారు.ఓట్లు కోసం కులాలను రెచ్చగొట్టే స్థితికి జగన్ దిగజారడన్నారు.జగన్ పతనానికి ఈ తాడేపల్లిగూడెం జెండా కార్యక్రమానికి వచ్చిన జనం నిదర్శనమన్నారు.వీర మహిళలు అవసరమైతే కత్తులు పట్టుకోవాలన్నారు.జగన్ సమూహం అతను ఎన్ని తప్పులు చేసినా అతన్ని క్షమిస్తుందన్నారు.అతనితో కలిసి ముందుకు సాగుతున్నారు.నా సమూహం నా నిర్ణయాన్ని గౌరవించి ముందుకు సాగాలన్నారు.జగన్ తనకు ఎప్పుడు నలుగురు పెళ్లాలంటూ ఉంటాడన్నారు.నా నాలుగో పెళ్లాం జగన్‌నేనేమో అన్నారు. జనసేన నేతలు బొలిశెట్టి శ్రీనివాస్,నాదెండ్ల మనోహర్,వలవల బాబ్జీ,కొత్తపల్లి సుబ్బారాయుడు,కొణతాల రామకృష్ణ టిడిపి నేతలు అచ్చెన్నాయుడు, నందమూరి బాలకృష్ణ, నిమ్మల రామానాయుడు సభలో పాల్గొన్నారు.



బుధవారం తాడేపల్లిగూడెంలో జరిగిన జెండా సభలో దేశం, జనసేన జెండాలను ప్రదర్శిస్తున్న బాబు, పవన్

# అక్రమ మైనింగ్‌పై నివేదిక ఇవ్వాలి: ఎపి హైకోర్టు

**విజయవాడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** గుంటూరు జిల్లాలోని వీరంకినాయుడు పాలెంలో అక్రమ మైనింగ్‌పై ఎం ప్రభుదాస్ దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై బుధవార హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. మైనింగ్‌కు ఇక్కడ రెండెకరాలకే అనుమతి తీసుకున్నారని పిటిషన్‌లో అభియోగించారు.60 ఎకరాలకు ఫెన్సింగ్ వేసి అక్రమ మైనింగ్ చేస్తున్నారని పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు.డీకే పట్టా భూముల్లో మైనింగ్ ఎలా చేస్తారని,ఫిర్యాదులు వస్తున్నా ఎందుకు పట్టించుకోవట్లేదని ధర్మాసనం ప్రశ్నించింది. రెండు వారాల్లో స్టేటస్ రిపోర్టు ఇవ్వాలని గనులశాఖను ఆదేశించింది. మైనింగ్ శాఖ ఇచ్చే నివేదికలో తేడాలు ఉండొద్దని,అదే జరిగిత స్థానిక న్యాయాధికారితో విచారణ జరిపిస్తామని హెచ్చరించింది. అవసరమైతే గనుల శాఖ ముఖ్యకార్యదర్శి, జిల్లా అధికారిని కోర్టుకు పిలుస్తామని తెలిపింది. తప్పని తేలితే అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది.

**రుషికొండ తవ్వకాలపై విచారణ వాయిదా**

విశాఖపట్టణంలోని రుషికొండపై అక్రమ తవ్వకాలు, భవన నిర్మాణాలు, గ్రావెల్ తరలింపుపై ఉన్నత న్యాయస్థానంలో విచారణ జరిపింది.జనసేన కార్పోరేటర్ పీతల మూర్తి యాదవ్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టుట విచారణ చేపట్టింది. కేంద్ర పర్యావరణ,అటవీ మంత్రిత్వశాఖ నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదికపై తీసుకునే నిర్ణయాన్ని కోర్టుకు సమర్పించేందుకు కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖ నిపుణల కమిటీ ఇచ్చిన నివేదిక తీసుకునే నిర్ణయాన్ని కోర్టుకు సమర్పించేందుకు కేంద్ర ప్రభుత్వం తరపు న్యాయవాది రెండు వారాల సమయంలో కోరారు. ఇప్పటికే పిటిషనర్ ఎన్జీటీకి వెళ్ళగా డిస్మస్ చేసారని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది.వాదనలు విన్న న్యాయస్థానం తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

**సిఆర్‌జడ్‌లో నిర్మాణాలపై విచారణ**

భీమిలి కోస్టల్ రెగులేషన్ జోన్‌లో నిర్మాణాలపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. సీఆర్‌జడ్‌లో అక్రమ నిర్మాణాలు చేపట్టారంటూ జనసేన కార్పోరేటర్ మూర్తి యాదవ్ దాఖలు చేసిన ఫిల్‌పై హైకోర్టు విచారణ చేసింది.బీచ్ వద్ద శాశ్వత నిర్మాణాలు చేపడుతున్నారని పిటిషన్‌లో పేర్కొన్నారు, విచారణ జరిపిన న్యాయస్థానం సీఆర్‌జడ్‌లో నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని నిర్మాణ స్థలంలో ఉన్న యంత్రాలను సీజ్ చేయాలని సూచించింది. తీసుకున్న చర్యలపై నివేదిక ఇవ్వాలని ఆదేశించింది.

## మార్చి 4,5 తేదీల్లో తెలంగాణలో

# ప్రధాని మోడి పర్యటన

**హైదరాబాద్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** రాష్ట్రంలో వచ్చే నెలలో ప్రధానమంత్రి నరేంద్రమోడి రెండు రోజులపాటు పర్యటించనున్నారు. దీనికి సంబంధించిన షెడ్యూల్ ఖరారు అయింది. మార్చి 4, 5 తేదీలలో పర్యటించనున్నారు. ఆదిలాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో పర్యటనలకు షెడ్యూలు ఖరారు అయింది. మార్చి 4వ తేదిన ఆదిలాబాద్ జిల్లాలో ప్రధాని పర్యటించనున్నారు. ఆదిలాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు అదే రోజున బహిరంగ సభలో పాల్గొననున్నారు. మార్చి 5వ తేదిన సంగారెడ్డి జిల్లాలో పర్యటించిన పలు అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేసి బహిరంగ సభలో పాల్గొననున్నారు.

# రైతుకు స్వయం సమృద్ధి

>> కోట్లు అని సిఎం జగన్ తెలిపారు. చక్రవడ్డీల పద్మవ్యూహంలో చిక్కుకొని అన్నదాతలను అప్పుల ఊబిలో పడిపోకుండా వారికి అండగా నిలుస్తూ, ఈ- క్రాప్ డేటా ఆధారంగా రూ.లక్ష లోపు పంట రుణాలు తీసుకుని ఏడాది లోపు సమయానికి తిరిగి చెల్లించిన రైతులకు సున్నావడ్డీ పంట రుణాల పథకం కింద వడ్డీ రాయితీని ప్రభుత్వం అందిస్తోందన్నారు.మొత్తంగా వివిధ పథకాలు కింద రైతు తమ ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.1,84చ567 కోట్లు అందించిందని వివరించారు. వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, అగ్రిమిషన్ వైఎస్ ఛైర్మన్ విఎస్ నాగిరెడ్డి, వ్యవసాయశాఖ సలహాదారులు ఐ.తిరుపాల్‌రెడ్డి, ఉద్యానవనశాఖ సలహాదారు పి.శివప్రసాద్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, వ్యవసాయశాఖ స్పెషల్ కమిషనర్ సి,హరికిరణ్, ఉద్యానవన శాఖ కమీషనర్ డాక్టర్ ఎస్ఎస్ శ్రీధర్ ఇతర ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# డిక్లరేషన్

>> మని మోడీ చెప్పారు.వాటిలో ఒక్క మాటా నిలబెట్టుకోలేదు,పదేళ్లుగా ఎపి ప్రజలను భారతీయ జనతా పార్టీ మోసం చేసింది, ప్రత్యేక హోదా వచ్చిన రాష్ట్రాలకు పరిశ్రమలు వస్తాయి,తద్వారా ఉద్యోగాలు వస్తాయి. మరి ఎపికి ఏం వచ్చాయి? కనీసం 10 పరిశ్రమలు కుడా రాలేదు. ఉద్యోగాలు దొరక్క యువత పొరుగు రాష్ట్రాలకు వస్తున్నారు. మెగా డీఎస్సీ అని దగా చేసారు. జాబ్ క్యాలెండర్ అని జగన్ అన్నారు.యువతను మోసం చేసారు. ప్రత్యేక హోదా పేరు చెప్పి ఓట్లు దండుకున్నారే తప్ప,ఎవరూ పోరాటం చేయలేదు. ప్రత్యేక హోదా పోలవరం,రాజధాని విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిలిపివేత వంటి నిర్ణయాలు అమలు కావాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని షర్మిల అన్నారు.వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ అధికార పగ్గాలు చేపడుతుందన్నారు.

# డ్రెడ్జింగ్ బోట్లతో ఇసుక అక్రమ తవ్వకాలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** ఉభయ గోదావరి జిల్లాలను సస్యశ్యామలం చేస్తున్న వరదాయిని కాటన్ బ్యారేజీ ప్రమాదంలో పడింది. బ్యారేజీకి అతి సమీపంలో ఇసుక దోపిడీ జరుగుతుంది. ఇసుక దోపిడీని అరికట్టాల్సిన ఇరిగేషన్ శాఖ అధికారులు, మైన్స్ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, సెబ్ లా అండ్ ఆర్డర్ పోలీసులు చూసి చూడనట్లు వ్యవహరించడంతో ఇసుక దోపిడీదారులు రెచ్చిపోతున్నారు. ధవళేశ్వరం కాటన్ బ్యారేజీకి సమీపంలో ఉన్న గాయత్రి ర్యాంపులో డ్రెడ్జింగ్ బోట్లుతో ఇసుక తవ్వకాలు ఎధేచ్ఛగా సాగుతున్నాయి. రాత్రి పగలు అన్నది తేడా లేకుండా వందలాది డ్రెడ్జింగ్ బోట్లుతో తవ్వకాలు నిర్వహిస్తున్నారు. దీనితో మూడు వేల మంది బోటు కార్మికులు రోడ్ల పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. గాయత్రి ర్యాంపు వద్ద బోట్ కార్మికులు డ్రెడ్జింగ్ బోట్లుతో తవ్వకాలు నిలుపు వేయాలని కోరుతూ ఆందోళన నిర్వహించారు. ఆనకట్టకు మూడు కిలోమీటర్లు దూరం వరకు ఇసుక తవ్వకాలు నిర్వహించకూడదని నిబంధనలు ఉన్నప్పటికీ నిబంధనలు తుంగలో తొక్కి ఇసుక తవ్వకాలు బ్యారేజీకి అతి సమీపంలో నిర్వహించడం వలన కాటన్ బ్యారేజీ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో వరదలు వస్తే బ్యారేజీ కొట్టుకుపోయే ప్రమాదం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి అధికారులు ఇసుక తవ్వకాలు నిలిపివేయాలని కోరుతున్నారు.

# పార్టీని వీడుతున్నా

>> బ్రాండ్‌ని తాము కాపాడుకుంటూ వస్తున్నామని, మాగుంట కుటుంబం కోరుకునేది కేవలం గౌరవం మాత్రమేనని, మాకు ఇగోలు లేవన్నారు. ఆత్మగౌరవమే ముఖ్యమన్నారు. అందుకోసమే వైఎస్సార్సీ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. మా కుమారుడు మాగుంట రాఘవరెడ్డిని పోటీలో ఉంచాలని తమ కుటుంబ సభ్యులు మొత్తం నిర్ణయించామన్నారు. ప్రస్తుత పరిణామాలు చాలా బాధాకరంగా ఉన్నాయన్నారు. ఇది ఆత్మగౌరవానికి సంబంధించిన విషయం అన్నారు. ప్రకాశం జిల్లా ప్రజలు మాగుంట కుటుంబాన్ని హక్కున చేర్చుకున్నారని, రాజకీయంగా సంపూర్ణ మద్దతు ఇస్తున్నారని, అది మాగుంట కుటుంబానికి ప్రజల్లో ఉన్న నమ్మకం, భరోసా అని మన మనోగతాన్ని వ్యక్తం చేశారు. మాగుంట కుటుంబం ఎంతో గానో రుణపడి ఉంటుందన్నారు. వ్యాపార, పారిశ్రామిక వేత్తల కుటుంబాలుగా ఉండి ఈ ప్రాంత ప్రజలకు తమ వంతు సేవలు అందించే ఆలోచనతో మాగుంట కుటుంబం క్రియాశీల రాజకీయాల్లోకి వచ్చిందని, అప్పటి నుంచి ప్రజలు తమ కుటుంబంగా భావించి మద్దతుగా నిలుస్తున్నారని, ప్రజల ఆశీర్వాదాలు మా కుటుంబానికి ఎల్లవేళలా శ్రీరామ రక్షగా ఉంటాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. రాజకీయంగానే కాదు, సాధారణంగా కూడా గౌరవప్రధానంగా ఆత్మగౌరవం కాపాడుకుంటూ రాజకీయ క్షేత్రంలో సేవలు అందిస్తున్నామని, అయితే అనివార్య పరిస్థితుల్లో మనోవేదనతో ఇంతకాలం తనకు సహాయ సహకారాలు అందించిన సిఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటి వరకు సహకరించిన ఎమ్మెల్యేలకు, వైఎస్సార్సీ నాయకులకు, కార్యకర్తలకు, పార్టీ నేతలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. త్వరలో తమ కుటుంబ సభ్యులు తమ సన్నిహితులు, అనుచరులతో కలిసి చర్చించి తమ కుటుంబ రాజకీయ భవిష్యత్తు గురించి నిర్ణయం తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఎంతో బాధతో పార్టీకి రాజీనామ చేస్తున్న, త్వరలో రాజకీయ భవితవ్యంపై నిర్ణయం, అన్ని విషయాలు త్వరలో వెల్లడిస్తానని మాగుంట పేర్కొన్నారు.

# రాకెట్ ప్రయోగం సక్సెస్

>> నంగా ఇస్రో శాస్త్రవేత్తలు అక్కడ ఆర్‌హెచ్ 200 రాకెట్‌ను ఎగురవేశారు. మధ్యాహ్నం సరిగ్గా 1.40 గంటలకు ఈ రాకెట్ నింగి వైపు దూసుకెళ్లింది. ఇదిలావుంటే ఇస్రో ఛైర్మన్‌గా కె.శివన్ ఉన్నప్పుడే భారత్‌లో కొత్త రాకెట్ ప్రయోగ కేంద్రం వైపు మొగ్గు చూపారు. తమిళనాడుకు చెందిన శివన్ ఆ రాష్ట్రంలోని సముద్ర తీరానికి దగ్గర ఉన్న కులశేఖరపట్టణాన్ని అనుకూలమైనదిగా భావించారు. అయితే అప్పట్లో భారీ ఎత్తున స్థలాన్ని ఇవ్వడానికి స్థానికులు అడ్డుచెప్పారు. ఆ తర్వాత ఎన్నో ప్రత్యామ్నాయాలు పరిశీలించినప్పటికీ కులశేఖర పట్టణం మాత్రమే రాకెట్ ప్రయోగ కేంద్రానికి అన్నివిధాలా శ్రేయస్కరమని కేంద్రప్రభుత్వం కూడా అనుమతినిచ్చింది. ఎట్టకేలకు అక్కడ ఏకంగా 2,292 ఎకరాలను సేకరించింది. సుమారు 985 కోట్లను కేటాయించింది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఏక్ భారత్, శ్రేష్ట భారత్ నినాదంతో ప్రజల్లోకి వెళుతున్న నేపథ్యాన ఈ భారీ ప్రాజెక్టును ప్రారంభించారు. ఇస్రో ఛైర్మన్‌గా ఎస్.సోమనాథ్ ఇప్పటికే అప్రతిహత విజయాలు సాధించారు. జాబిల్లి దక్షిణ ధ్రువంపై చంద్రయాన్‌ను పంపించి ప్రపంచ రికార్డు సాధించారు. ఆదిత్య ఎల్1, ఎల్‌విఎం3, ఎస్ఎస్ఎల్‌వి వంటి ప్రయోగాలను తొలిసారి చేపట్టి విజయవంతం చేశారు. శ్రీహరికోట నుంచి ఇప్పటికి రెండు స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్స్‌ను ఇస్రో ప్రయోగించింది. అటువంటి రాకెట్లే కొత్త రాకెట్ ప్రయోగ కేంద్రంనుంచి వచ్చే ఏడాది ఎగురవచ్చని శాస్త్రవేత్తలు అంటున్నారు. కులశేఖర పట్టణంలో 2025కు ఉపగ్రహాలను మోసుకెళ్లే సామర్థ్యం కలిగిన తొలి రాకెట్ ప్రయోగం జరగనుంది. ఆ తర్వాత అవసరాలను బట్టి, అక్కడ జరిగే అభివృద్ధిని బట్టి భారీ రాకెట్లు, పెద్దపెద్ద ఉపగ్రహాలను సైతం అంతరిక్షంలోకి మోసుకెళ్లే అవకాశం ఉంది. కులశేఖరపట్టణం నుంచి రాకెట్ ప్రయోగం జరిగితే కొన్ని ఉపయోగాలు ఉంటాయని సీనియర్ శాస్త్రవేత్తలు అంటున్నారు. ఈ కారణం చేతనే ఏడేళ్లకు ముందు శివన్ ఈ ప్రాంతాన్ని ఎంపిక చేసినట్లు చెబుతున్నారు. శ్రీహరికోట నుంచి రాకెట్‌ను ప్రయోగించినప్పుడు అది శ్రీలంక దేశం ఆకాశ మార్గంపై వెళ్లాల్సి ఉంది. ఈ కారణంగా శ్రీలంకను తప్పించి మన రాకెట్లు అంతరిక్షంలోకి వెళుతున్నాయి. కులశేఖరపట్టణం అయితే శ్రీలంక అడ్డంకి కాదని, నేరుగా నిర్ణీత కక్ష్యకు దూసుకెళ్లవచ్చని శాస్త్రవేత్తల నమ్మకం. ఈ కారణంగా రాకెట్లలో ఉపయోగించే ఇంధనం ఖర్చు తక్కువ అవుతుంది. దీనికి తోడు తమిళనాడులోని మహేంద్రగిరిలో ద్రవ ఇంధనం, క్రయోజనిక్ ఇంజన్ల అభివృద్ధి ఉన్న కారణంగా అవి రాకెట్ ప్రయోగ కేంద్రానికి తొందరగా చేరుకునే అవకాశం ఉంది.

**ఆరంభంలోనే రాజకీయాలు**

తూత్తుకుడి జిల్లా కులశేఖరపట్టణంలో బుధవారం ఉదయం ఒకవైపు నూతన రాకెట్ ప్రయోగ కేంద్రం ప్రారంభమైతే, అదేరోజు రాజకీయ వివాదం చోటుచేసుకుంది. తమిళనాడులోని ఒక రాష్ట్రమంత్రి, డిఎంకె పార్టీ నాయకుడు తాను ఇచ్చిన ప్రకటనలలో మన దేశీయ రాకెట్లు కాకుండా చైనా దేశం తయారు చేసే రాకెట్‌ను ముద్రించడం వివాదానికి దారితీసింది. డిఎంకె మంత్రి తిరుఅనితా రాధాకృష్ణన్ ఇచ్చిన ఈ ప్రకటన చైనా పట్ల డిఎంకె నిబద్ధత కలిగి ఉందని, భారతదేశ సార్వభౌమాధికారాన్ని విస్మరించిందని భారతీయ జనతా పార్టీ నాయకులు ధ్వజమెత్తారు. ముఖ్యంగా ఆ పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు అన్నామలై రాష్ట్రప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ సైతం ఒకేసారి వర్చువల్ విధానం ద్వారా 30కి పైగా ప్రాజెక్టులు ప్రారంభిస్తూ ప్రత్యేకించి ఈ విషయాన్ని ప్రస్తావించారు. ఇది క్షమించరాని నేరంగా, తమిళనాడుకు తాము ఎంతో చేస్తుంటే ఇక్కడి ప్రభుత్వం చైనా అడుగులకు మొక్కడం ఏమిటని బిజెపి నాయకులు ప్రశ్నించారు.

## వారం - వర్జ్యం

తేది : 29-02-2024, గురువారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, బహుళపక్షం
పంచమి ఉ.6.23, చిత్త ఉ.10.21
వ.సా.4.31-6.17, దు.ఉ.10.31-11.18
2) మ.3.13-4.00, శతభిష కార్తె
శుభసమయం ఉ.7.40-8.30
రాహుకాలం-ఉ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** వ్యాపారాభివృద్ధికై మీరు చేసే ప్రయత్నాలు సానుకూల ఫలితాలనిస్తాయి.

**వృషభం:** వాస్తవికత ప్రామాణికగా అడుగులు ముందుకు వేస్తారు. స్వల్ప ధనలాభ సూచన.

**మిథునం:** ఆహార ఆరోగ్య నియమాల పట్ల దృష్టిని సారించడం మంచిది.

**కర్కాటకం:** లాభనష్టాలను బేరీజు వేసుకుని నిర్ణయాలను తీసుకుంటారు. అధిక ధనవ్యయం.

**సింహం:** వత్తిడిని తగ్గించుకోవడానికి గాను బాధ్యతలను ఇతరులకు అప్పగిస్తారు. ఖర్చు అధికం.

**కన్య:** నిర్మాణాత్మక కార్యక్రమాలలో చురుకుదనాన్ని తీసుకువస్తారు. శుభకార్య చర్చలను సాగిస్తారు.

**తుల:** నూతన పంథాలో వినూత్న వ్యూహాలను అమలు పరుస్తారు. దైవదర్శనం చేసుకుంటారు.

**వృశ్చికం:** సంఘసేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. అగ్రిమెంట్స్ కలిసి వస్తాయి.

**ధనుస్సు:** సంగీ సాహిత్యాల పట్ల ఆసక్తిని కనబరుస్తారు. వస్తువుల కొనుగోలు అమ్మకాలు సాగిస్తారు.

**మకరం:** ఉన్నతాధికారుల మెప్పును అందుకోగలుగుతారు. ఋణాలు మంజూరు అవుతాయి.

**కుంభం:** దూరప్రాంతాల నుండి శుభవార్తలను అందుకుంటారు. నిశ్చింతగా వ్యవహరిస్తారు.

**మీనం:** లౌక్యంగా వ్యవహరించి కార్యక్రమాలను సానుకూల పరచుకుంటారు. వాహనయోగం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కో., హైదరాబాద్

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:28/02/24

DAY - SINGAM SERIES Dr No:228
1st Prize Rs.100000/- 937952
2nd Prize Rs.7000/- 90608
3rd Prize Rs.3500/-
01144 07091 13305 19717 22316
29762 42546 43276 69542 70513
4th Prize Rs.200/-
0587 0791 1722 2739 6386 6450 7793
8262 8482 9663
5th Prize Rs.100/-
1141 1541 1740 1776 2627 4011 5330
5538 6201 7453
6th Prize Rs.50/-
0070 1420 3084 4413 5715 7371 9004
0081 1439 3087 4461 5765 7498 9052
0193 1443 3128 4600 5881 7521 9085
0210 1446 3129 4767 5971 7608 9129
0238 1540 3192 4807 6046 7732 9259
0348 1627 3204 4948 6318 7869 9490
0377 1703 3296 4991 6544 8058 9744
0696 1978 3363 5040 6551 8186 9758
0725 2071 3545 5156 6618 8226 9761
0792 2139 3546 5248 6920 8227 9953
0840 2238 3704 5254 6955 8383
1350 2360 3985 5294 7070 8629
1357 2683 4070 5454 7082 8645
1371 2841 4138 5549 7148 8947
1392 3013 4289 5630 7189 8983

DAY - KUIL SERIES Dr No:228
1st Prize Rs.100000/- 786585
2nd Prize Rs.7000/- 52957
3rd Prize Rs.3500/-
10196 11226 23471 24325 33575
42326 80606 87348 88868 96896
4th Prize Rs.200/-
0776 2458 5029 5211 5764 7393 7737
8554 8592 8833
5th Prize Rs.100/-
0335 2564 2782 3114 5404 5569 6031
7534 8399 9403
6th Prize Rs.50/-
0315 1233 3020 5095 6581 7895 9192
0351 1236 3203 5137 6737 7907 9277
0477 1263 3532 5185 6765 8004 9294
0538 1459 3609 5270 6947 8041 9414
0564 1485 3631 5494 7016 8050 9416
0734 1508 3726 5659 7091 8097 9421
0758 1551 3863 5884 7292 8145 9610
0894 1643 4316 5917 7436 8238 9879
0913 1845 4323 5941 7482 8297 9920
0914 2265 4380 6229 7570 8324 9970
0937 2287 4865 6296 7573 8326
0944 2633 4970 6352 7610 8443
1014 2750 4993 6409 7698 8606
1086 2868 5059 6479 7742 8934
1120 2972 5086 6560 7767 9072

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:28/02/24

DAY - ROSA SERIES Dr No:228
1st Prize Rs.100000/- 336343
2nd Prize Rs.7000/- 79601
3rd Prize Rs.3500/-
00873 06318 12897 13495 49577
64031 86929 90509 97103 97443
4th Prize Rs.200/-
0588 0811 0812 1049 1168 1618 2107
5559 6523 7257
5th Prize Rs.100/-
1060 1542 1844 2475 6606 7004 7200
7838 8086 9995
6th Prize Rs.50/-
0008 0751 2318 3915 5824 7066 8742
0036 0754 2411 3969 5860 7268 8915
0091 0853 2414 4010 5895 7412 8950
0094 0878 2489 4075 6098 7512 9199
0100 0973 2535 4262 6180 7520 9280
0139 0985 2599 4438 6196 7601 9372
0149 1029 2759 4465 6358 7992 9504
0261 1184 3033 4627 6378 8149 9551
0274 1545 3337 4872 6460 8178 9740
0319 1616 3341 4959 6531 8202 9934
0383 1629 3402 5161 6647 8306
0459 1705 3727 5513 6675 8466
0607 1921 3752 5727 6733 8537
0656 1957 3777 5745 6795 8627
0666 1987 3901 5752 7064 8679

DAY - DEAR SERIES Dr No:228
1st Prize Rs.100000/- 146210
2nd Prize Rs.7000/- 33866
3rd Prize Rs.3500/-
19778 24114 24254 32353 47423
51332 66308 68088 91465 92083
4th Prize Rs.200/-
0006 1316 1714 2288 4054 5921 6264
7882 8305 9571
5th Prize Rs.100/-
0180 0774 0904 1754 3690 3911 5608
8078 8168 8969
6th Prize Rs.50/-
0236 1201 3052 4432 5831 7108 9051
0262 1433 3054 4537 5868 7618 9062
0312 1731 3078 4542 5914 7645 9113
0356 1764 3200 4581 5938 7848 9263
0364 1792 3511 4840 6039 7895 9392
0386 1942 3629 4923 6042 8089 9402
0640 1959 3684 4934 6120 8114 9649
0693 2099 3730 5003 6183 8300 9687
0706 2183 3937 5067 6265 8442 9840
0717 2218 4000 5075 6311 8501 9981
0737 2221 4104 5135 6351 8619
0788 2462 4167 5218 6837 8639
0971 2493 4332 5241 6876 8695
0978 2507 4341 5363 7050 8955
1117 2714 4358 5536 7061 9015

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:28/02/24

DAY - THANGAM SERIES Dr No:228
1st Prize Rs.100000/- 255306
2nd Prize Rs.7000/- 70932
3rd Prize Rs.3500/-
04831 07148 21069 25136 31697
36428 49811 67627 70368 70374
4th Prize Rs.200/-
1533 2178 3245 4017 4589 4699 6103
6544 7284 9448
5th Prize Rs.100/-
0893 0963 2711 3934 5182 5837 7172
8156 9702 9817
6th Prize Rs.50/-
0009 1600 2934 3765 4658 6038 8714
0138 1617 2943 3801 4686 6134 8863
0147 1927 3027 3869 4749 6151 8881
0154 1956 3087 4031 4932 6236 9330
0761 1987 3102 4081 5035 6452 9726
0889 2014 3121 4089 5158 6481 9735
1005 2069 3151 4160 5175 6663 9865
1062 2138 3215 4167 5317 6843 9913
1118 2164 3387 4186 5668 7137 9933
1156 2255 3402 4215 5733 7561 9963
1277 2470 3433 4224 5771 7574
1482 2624 3542 4237 5813 7835
1485 2789 3619 4345 5995 7867
1560 2826 3624 4496 6022 8316
1593 2855 3653 4503 6027 8319

DAY - VAIRAM SERIES Dr No:87
1st Prize Rs.50000/- 697652
2nd Prize Rs.7000/- 57422
3rd Prize Rs.3500/-
02752 05883 17899 26137 26450
35340 37255 59560 63242 80929
4th Prize Rs.200/-
0165 2298 2362 4029 5364 5528 5908
6196 7050 7535
5th Prize Rs.100/-
0678 0941 1940 2534 2724 4627 6854
7809 8820 9850
6th Prize Rs.50/-
0216 1908 3214 4292 5721 7184 8840
0251 2053 3230 4329 5790 7623 8843
0257 2111 3253 4396 6026 7681 8898
0408 2430 3328 4476 6052 7706 8965
0418 2507 3353 4515 6184 7725 9318
0569 2620 3382 4522 6342 7748 9447
0673 2623 3401 4808 6535 7757 9494
0860 2743 3437 5055 6538 7778 9598
1034 2798 3555 5109 6711 7780 9614
1431 2822 3644 5176 6736 8108 9671
1437 2856 3659 5237 6790 8153
1477 2933 3740 5291 6816 8446
1496 3068 3873 5471 6894 8486
1653 3136 3972 5613 6932 8565
1796 3174 4235 5692 6987 8685

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:28/02/24

DAY - NALLANERAM SERIES Dr No:228
1st Prize Rs.50000/- 518194
2nd Prize Rs.7000/- 83741
3rd Prize Rs.3500/-
03345 18793 32683 47109 52030
65812 66521 71021 72504 76033
4th Prize Rs.200/-
0745 2398 2795 3111 3328 3904 4060
5946 7300 7447
5th Prize Rs.100/-
2263 3019 4001 4113 4409 7372 8132
8535 8688 9830
6th Prize Rs.50/-
0109 1678 3155 4914 6099 8375 9309
0171 1744 3342 4925 6235 8408 9313
0172 1753 3467 5005 6266 8420 9326
0201 1796 3491 5023 6278 8474 9383
0506 1815 3620 5024 6720 8503 9400
0576 1825 3623 5135 7116 8704 9417
0684 1895 3634 5298 7223 8712 9444
0747 2302 3637 5313 7232 8801 9618
0883 2378 3783 5366 7401 8869 9712
1089 2396 3821 5429 7499 8990 9996
1200 2696 4096 5550 7679 9147
1481 2720 4251 5560 7699 9252
1538 3039 4264 5665 7815 9253
1546 3087 4487 5705 7945 9279
1593 3148 4660 6090 8337 9303

DAY - MANI SERIES Dr No:87
1st Prize Rs.50000/- 831221
2nd Prize Rs.7000/- 70032
3rd Prize Rs.3500/-
03953 43831 49229 50944 60087
72451 74683 76633 93057 95119
4th Prize Rs.200/-
1531 1645 2598 3814 3939 6317 6391
8668 9300 9303
5th Prize Rs.100/-
0989 3396 3603 4446 5419 6351 7184
8006 9390 9490
6th Prize Rs.50/-
0026 1727 3487 4426 6070 7031 8777
0222 1910 3491 4635 6236 7152 8809
0233 2098 3500 4652 6322 7201 9060
0377 2302 3557 5072 6345 7464 9089
0405 2651 3677 5117 6398 7558 9532
0430 2987 3687 5137 6446 7652 9559
0507 3071 3693 5170 6452 7763 9725
0596 3109 3715 5201 6528 7782 9868
0840 3228 3766 5301 6546 7858 9930
0843 3248 3858 5310 6662 7994 9961
1222 3276 3977 5506 6691 8105
1252 3322 4016 5527 6781 8257
1312 3349 4096 5578 6817 8578
1385 3403 4266 5829 6875 8643
1436 3441 4289 5924 6963 8688

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:28/02/24

DAY - KUMARAN SERIES Dr No:228
1st Prize Rs.50000/- 425111
2nd Prize Rs.7000/- 63340
3rd Prize Rs.3500/-
42045 46155 53923 70741 75331
83202 85519 95035 95482 98775
4th Prize Rs.200/-
0138 0280 0793 0890 1019 2511 5606
6164 6257 7346
5th Prize Rs.100/-
0000 0100 1486 2681 2864 2881 3468
4038 5772 7021
6th Prize Rs.50/-
0109 1842 2910 4082 5654 6765 8758
0367 1848 3347 4188 5756 6957 8964
0380 1949 3380 4344 5757 7094 9146
0510 1960 3381 4478 5792 7157 9265
0653 2013 3413 4529 5968 7336 9346
0802 2166 3415 4593 6017 7398 9393
0950 2183 3560 4638 6049 7580 9489
0963 2274 3692 4755 6102 7641 9630
0969 2320 3744 4986 6117 7768 9945
1230 2352 3784 5135 6212 8138 9961
1332 2427 3816 5166 6253 8143
1371 2433 3840 5252 6267 8180
1373 2470 3900 5343 6299 8228
1753 2571 3972 5527 6497 8338
1814 2742 4015 5533 6759 8691

DAY - VISHNU SERIES Dr No:228
1st Prize Rs.50000/- 554459
2nd Prize Rs.7000/- 46663
3rd Prize Rs.3500/-
23490 36620 37809 43135 51912
54265 63496 74558 83904 84770
4th Prize Rs.200/-
1873 2651 3136 5526 5777 6145 6975
7737 8372 9333
5th Prize Rs.100/-
0009 0031 1984 3031 3892 4988 5974
6440 8264 9521
6th Prize Rs.50/-
0003 1361 3161 4398 5880 7088 8809
0099 1502 3320 4519 5892 7134 8918
0456 2231 3587 4542 6086 7182 8947
0460 2239 3657 4555 6153 7244 9027
0501 2244 3680 4609 6215 7308 9290
0646 2271 3742 4700 6231 7352 9363
0679 2311 3758 4825 6338 7579 9504
0706 2377 3808 4859 6445 7654 9523
0810 2383 3816 4879 6480 7661 9698
0813 2393 3886 5024 6542 7796 9931
0881 2413 3895 5100 6768 7831
0952 2790 4095 5191 6851 8269
1074 2926 4111 5215 6853 8335
1301 3035 4121 5554 6887 8460
1343 3072 4139 5568 7031 8531

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:28/02/24

SWARNALAXMI SERIES Dr No:228
1st Prize Rs.50000/- 532800
2nd Prize Rs.7000/- 54442
3rd Prize Rs.3500/-
19606 21959 32449 43368 43784
65290 76246 76619 87258 98337
4th Prize Rs.200/-
0546 0851 3093 3260 3841 3850 4137
6377 6759 8633
5th Prize Rs.100/-
0234 0626 0951 2726 2902 4592 5325
6126 6728 9395
6th Prize Rs.50/-
0005 0868 1874 4349 5640 7027 8404
0063 0918 1929 4365 5730 7152 8418
0067 0969 2025 4395 5901 7169 8632
0099 1044 2456 4561 6143 7184 9009
0122 1057 2556 4641 6171 7218 9164
0205 1123 2572 4723 6346 7308 9166
0246 1178 2729 4820 6389 7344 9304
0335 1319 3069 4838 6517 7449 9552
0349 1323 3077 5032 6546 7618 9638
0355 1354 3102 5257 6612 7909 9763
0423 1454 3137 5356 6617 7925
0569 1470 3399 5404 6628 8112
0668 1600 3816 5430 6815 8135
0681 1690 4073 5486 6941 8170
0827 1756 4195 5524 6968 8192

DAY - LION SERIES Dr No:87
1st Prize Rs.50000/- 831109
2nd Prize Rs.7000/- 53142
3rd Prize Rs.3500/-
18307 29473 31345 42663 53564
64370 75501 86679 97310 97521
4th Prize Rs.200/-
4473 4703 5176 6695 6795 7565 7645
8642 9078 9797
5th Prize Rs.100/-
0018 0822 1828 2226 3046 3091 6022
6326 7449 8806
6th Prize Rs.50/-
0125 1525 2864 4748 6217 7599 9128
0154 1546 3039 4757 6317 7622 9177
0199 1733 3307 4797 6572 7770 9270
0235 1806 3632 4803 6595 7878 9301
0254 1905 3872 4806 6630 7949 9323
0281 2106 3924 4998 6689 8006 9571
0399 2152 3980 5130 6881 8073 9604
0427 2243 4177 5336 6983 8377 9729
0457 2277 4332 5506 7015 8440 9820
0640 2298 4401 5663 7035 8469 9948
0753 2321 4431 5848 7080 8519
0875 2442 4561 5913 7267 8631
0877 2605 4563 6139 7279 8977
1191 2632 4622 6166 7377 8985
1226 2782 4627 6188 7413 9044

## తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే బెలగావి ఎక్స్‌ప్రెస్ మార్చి వరకు పొడిగింపు

**- గుంతకల్లు-యాద్గిర్‌ల మధ్య వేళల్లో మార్పు**

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల మీదుగా బెలగావి-భద్రాచలం-బెలగావిల మధ్య తిరిగే ప్రత్యేక ఎక్స్ ప్రెస్ రైలు సర్వీసులను ప్రయాణికుల సౌకర్యార్థం మార్చి ఆఖరు వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బెలగావి నుంచి భద్రాచలం వెళ్లే రైలు నేటి నుంచి మార్చి 31 వరకు పొడిగించగా, తిరుగు ప్రయాణంలో భద్రాచలం నుంచి బెలగావి వ ఎళ్లే నెంబర్ 07336 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఏప్రిల్ 01 వరకు పొడిగించారు. బెలగావి నుంచి భద్రాచలం వ ఎళ్లే ఎక్స్‌ప్రెస్‌ రాయలసీమ లోని, గుంతకల్లు డివిజన్ పరిధిలోని గుంత కల్లు-యాద్గిర్‌ల మధ్య వేళలను మార్పు చేసారు. తాజా వేళలు, బెలగావి నుంచి భద్రా చలం వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలు గుంతకల్లు నుంచి ప్రతిరోజు రాత్రి ఆధోని మంత్రాలయం రోడ్, రాయచూరు కృష్ణ యాద్గిర్ అర్ధరాత్రి చేరుకుంటుంది.



అంజంజ వినాయక ఆలయం వద్ద సంకట హర చతుర్థశి పూజలు పాల్గొన్న చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు

## శివయ్య సన్నిధిలో సంకటహర చతుర్థశి హోమాలు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయానికి బుధవారం భక్తుల తాకిడి ఓ మోస్తరుగా ఉంది. ఈ నేపథ్యంలో తరువాత చతుర్థశి సందర్భంగా ఆలయంలోని అంజంజ వినాయక ఆలయం వద్ద విశేష పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని అంజంజ వినాయక ఆలయం మహిమాన్వితమైనది. ఈ ఆలయం మొక్కుకోవడానికి పక్కనే వెలసి ఉంది. ఇక్కడ పూజలు నిర్వహిస్తే తమ కోరికలు నెరవేరుతాయనే నమ్మకం ఉంది. శ్రీకాళహస్తీశ్వరాలయం ముక్కంటి దేవతలకు నిలయంగా ఉంది. ఈ నేపథ్యంలో అంజంజ వినాయక ఆలయం ఎంతో ప్రసిద్ధ మైనది. శనివారం 'సంకట హర చతుర్థశి సందర్భంగా' ప్రత్యేక హోమాలు, అభిషేకాలు ఏర్పాటు చేసారు. గతంలో ఇక్కడి ఆలయ మహిమ కొంత మందికే మాత్రమే తెలిసేది. అయితే ప్రస్తుత ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత 'అంజంజ వినాయక ఆలయం వద్ద సంకటహర చతుర్థశి' సందర్భంగా నిర్వహించేపూజలను 'సేవగా ' అమలుచేసారు. దాంతో ఎందరో భక్తులకు ఇక్కడ సంకటహర చతుర్థశి సందర్భంగా హోమాలు, అభిషేకాలు నిర్వహించుకునే అవకాశం లభించింది. ఈ నేపథ్యంలో బుధవారం సంకట హర చతుర్థశి సందర్భంగా చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ ఎస్ వి నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొనగా శాస్త్రోక్తంగా కలశ స్థాపన కార్యక్రమాలు ఆలయానికి చెందిన పూజారి ఎస్ ఎం కె శ్రీనివాసులు గురుకుల్ సారధ్యంలో శాస్త్రోక్తంగా కలశ స్థాపన గావించారు. తరువాత వందలాది లీటర్ల పాలతో వినాయక విగ్రహానికి పూజలు నిర్వహించారు. అలాగే హోమగుండం ఏర్పాటు చేసి వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా హోమాలు నిర్వహించారు. ఈ ఆర్జిత సేవలో పట్టణ వాసులు పాల్గొని తమ మొక్కులను తీర్చుకున్నారు. తరువాత పూర్ణాహుతి జరిపించారు. ఏర్పాట్లను డిప్యూటీ ఇఓ ఏకాంబరం, ఏసి మల్లికార్జున ప్రసాద్ పూజలను ప్రధాన ఠక్కులు కరుణాకర్ గురుకుల్, ఆలయ పాఠోహితులు అర్ధగిరిశర్మ, వరణ్ శర్మ, హేమంత్ శర్మ, రాఘేశర్మ, శ్రీనివాసులు గురుకుల్ నిర్వహించగా ఏర్పాట్లను సూపరిం టెండెంట్ నాగభూషణం, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్, సుదర్శన్, రెడ్డి రాజా, నాగరాజు, సుదర్శన నాయుడు, సుదర్శన్ రెడ్డి, వేదపండితులు హేమంత కుమార్, పరిచారకులు గోవిందస్వామి పర్యవేక్షించారు. ఆలయాధికారులు, భక్తులు పాల్గొని స్వామి కటాక్షాలను అందుకున్నారు.

## తిరుమల సమాచారం

### తెలంగాణ అభివృద్ధికి శ్రీకారం - ప్రజల సంక్షేమానికి కృషి



**ఎమ్మెల్సీ లక్ష్మణ్**

**తిరుమల,ఫిబ్రవరి 28ప్రభాత వార్తప్రతి నిధి:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అభీష్టం మేరకు చక్కటి పాలన అందిస్తుందని, తెలంగాణా అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరింతగా ముందుకెళుతున్నారని ఎంఎల్‌సి ఎ.లక్ష్మణ్ తెలిపారు. తెలంగాణరాష్ట్ర ప్రజల సంక్షేమానికి రేవంత్ కృషి చేస్తారన్నారు. రానున్న ఎంపి ఎన్నికల్లో కూడా ప్రజలు కాంగ్రెస్‌కు ఓట్లేసి సంపూర్ణ మద్దతు తెలియజేస్తారన్నారు. తెలంగాణా ప్రజలు సంతోషంగా ఉండాలని, అన్ని విధాలా మంచి జరగాలని శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. బుధవారం ఉదయం ఆయన శ్రీవారి దర్శనార్థం ఆలయం వద్దకు విచ్చేశారు. టిటిడి అధికారులు స్వాగతంపలికి దర్శనం చేయించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేసి,స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఏ నదిలో కలిపారు

**రైతులను నిలువునా దగా చేసిన జగన్, లెక్కలు తప్పని నిరూపించేందుకు నేను సిద్ధం**

**తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడుసోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి**

**నెల్లూరు ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** ప్రజలడబ్బుతో తప్పుడు ప్రకటనలు ఇస్తూ రైతులను జగన్‌మోహన్‌రెడ్డి, వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిలు దగా చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆరోపించాడు. బుధవారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో చంద్రమోహన్‌రెడ్డి విలేఖరుల సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు రైతుల ఖాతాల్లో రూ.2వేలు జమపేరుతో తప్పుడు లెక్కలతో అధికారిక ప్రకటనలు ఇస్తున్నారని మండిపడ్డాఉ. అన్నపూర్ణలాంటి ఏపీలో వ్యవసాయశాఖని ఈ ప్రభుత్వం మూసేసిందన్నాడు. 57నెలల్లో రైతులకు ఒక లక్షా 84వేల 567కోట్లు సాయం చేశామని ప్రకటించుకోవడం పచ్చిమోసతమన్నాడు. ధాన్యంతోపాటు ఇతర పంటలు కొనుగోళ్ల నిమిత్తం రూ.74వేలకోట్లు రైతులకోసం త్యాగం చేసినట్లు చెప్పుకోవడం సిగ్గుచేటన్నాడు. వడ్లుకొని డబ్బులు ఇవ్వడ సాయం అవుతుందాని ఆయన ప్రశ్నించాడు. రైతులవద్ద కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎఫ్‌సీఐకి అమ్ముకున్నారా లేక నదుల్లో పారబోశారాని ప్రశ్నించాడు. కనీస మద్దతు ధరతో పంటలు కొనుగోలు చేయాలని చట్టమే చెపుతోందని ఆయన తెలిపాడు. దానిని ఉచిత సాయమంటారాని చంద్రమోహన్‌రెడ్డి అన్నాడు. దొంగ పిహెచ్‌డి చేసిన కాకాణికి నకిలీ పత్రాలు, నకిలీ మద్యం లాంటివి అలవాటేనన్నాడు. ఇలాంటి దారుణమైన అబద్ధాలతో కూడిన ప్రకటనలు ఇస్తుంటే ఐఏఎస్ అధికారులు ఏమి చేస్తున్నారన్నాడు. విద్యుత్‌శాఖకు ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు ఉండగా, వ్యవసాయశాఖ లెక్కలో ఖర్చుచేసినట్లు చూపడం విచిత్రంగా ఉందని సోమిరెడ్డి అన్నాడు. ఎన్టీఆర్ హయాంలో రైతులు ఏడాదికి హార్స్‌పవర్‌కి రూ.50చొప్పున చెల్లిస్తే, ఏడాదంతా నిత్యం 18గంటలపాటు విద్యుత్ సరఫరా చేసేవారని ఆయన గుర్తుచేశాడు. అప్పటి నుంచే ఉచిత విద్యుత్ అమల్లోకి తేవడం జరిగిందన్నాడు. ప్రస్తుతం ఉచిత విద్యుత్ అని వేలకోట్లు ఖర్చు చూపుతున్న జగన్ 5హెచ్‌పీ మోటారుకి ఏడాదికి రూ.1800వసూలు చేస్తున్నాడని మండిపడ్డాడు. 3హెచ్‌పీ మోటారుకి ఏడాదికి రూ.1,050 కట్టించుకుంటున్నారన్నాడు. వ్యవసాయానికి పగటిపూట 9గంటలపాటు నాణ్యమైన విద్యుత్‌కి రూ.1700కోట్లు ఖర్చుపెట్టినట్లు ఆర్భాటం చేస్తున్నారని విమర్శించాడు. వాస్తవానికి రోజుకు కనీసం 7గంటలు కరంటు ఇవ్వడం లేదన్నాడు. ఆక్వారైతులను ముంచేసిన జగన్ వారికోసం రూ.3497కోట్లు ఖర్చుపెట్టానని చెప్పడం దారుణమన్నాడు. ఆక్వా విద్యుత్‌కి టీడీపీ హయాంలో యూనిట్‌కు రెండురూపాయలు చొప్పున వసూలుచేస్తే ఈ రోజు ఆరురూపాయలు చొప్పున గుంజుతున్నాడన్నాడు. ట్రాన్స్‌ఫార్మర్లు ఉచితంగా ఇస్తే నేడు ట్రాన్స్‌ఫార్మర్లును అమ్ముతు న్నారన్నాడు. వాస్తవంగా 5ఏళ్ళలో రైతులకోసం రాష్ట్ర ప్రభుత్వం నిధుల నుంచి చేసిన ఖర్చు రూ.28,758మాత్రమేనన్నాడు. అయితే రూ.1.35లక్షల కోట్లకు సంబంధించిన లెక్కలతో తప్పుడు ప్రకటనలు ఇచ్చాడు. కరువు, వరద, సాగునీటి సమస్యలు వచ్చినా వ్యవసాయశాఖా మంత్రి ఏ రోజూ అడుగు బయటపెట్టిన పాపానపోలేదన్నాడు. అటువంటి వ్యక్తిని వ్యవ సాయశాఖామంత్రిగా పెట్టిన జగన్ ఈ రాష్ట్రంలో సేద్యాన్ని సర్వనాశనం చేశాడన్నాడు.

## వైఎస్సార్సీపీలో చేరిన మాజీమంత్రి గొల్లపల్లి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , మామిడికుదురు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు బుధవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్మోహన్‌రెడ్డి గొల్లపల్లి సూర్యారావును పార్టీ కండువా వేసి సాదరంగా పార్టీలో ఆహ్వానించారు. 2019లో రాజోలు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా గొల్లపల్లి పోటీ చేసి ఓటమి చెందారు. అనంతరం టిడిపిలోనే కొనసాగుతూ పార్టీ నిర్ణయం మేరకు అన్ని కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని పార్టీ క్యాడర్‌కు అండగా నిలిచారు. టిడీపీ పార్టీ తరుపున రాజోలు నియోజకవర్గం ఎమ్మెల్యే టిక్కెట్టు ఆశించి ఉన్న తరుణంలో రాజోలు టిక్కెట్ జనసేన పార్టీకి కేటాయించడంతో నిరాశకు లోనయ్యారు. కష్టకాలంలో పార్టీని అంటిపెట్టుకుని ఉన్న తనకు టిక్కెట్టు ఇవ్వకుండా దూరం చేశారన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వైసీపీలో చేరారు. పార్టీని బలోపేతం చేసి రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు జగన్మోహనరెడ్డి ఆదేశానుసారం నడుచుకుంటా నన్నారు. గొల్లపల్లి రాకతో వైసీపీ పార్టీకి మరింత బలం చేకూరుతుందని నియోజకవర్గ వైసిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## తెలుగు భాషను బ్రతికించడంలో ముందు వరుసలో ఉండాలి

**ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ విశ్వవిద్యాలయం ఉపకులపతి కె.పద్మరాజు**



**ప్రభాతవార్త : పోడూరు (పెనుగొండ) :**అమ్మ భాష అయిన తెలుగు భాషను బ్రతికించడంలో ప్రతి ఒక్కరు ముందు వరుసలో ఉండాలని ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ విశ్వవిద్యాలయం ఉప కులపతి కె.పద్మరాజు అన్నారు. బుధవారం పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండ ఎస్.వి.కె.పి.డాక్టర్ కె.ఎస్.రాజు డిగ్రీ కళాశాలలో బుధవారం జరిగిన రెండవ అంతర్జాతీయ తెలుగు భాషా సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి.అప్పారావు అధ్యక్షత వహించారు. తెలుగు భాషా పదజాలం రోజురోజుకి మరుగునపడుతుందని పద్మరాజు అన్నారు. మూల భాషలో ఇతరులు భాషలు కలిసి గందరగోళంగా మారిందన్నారు. ప్రిన్సిపల్ అప్పారావు మాట్లాడుతూ భాషను కాపాడు కోవటానికి అందరు కలిసి కృషిచేయాలన్నారు. భారత ఉపగ్రహ సంస్థ ప్రతినిధి డాక్టర్ మూర్తి రేమెళ్ల మాట్లాడుతూ ప్రపంచ స్థాయి తెలుగు భాషా సదస్సులు జరుగుతూ వుండాలని ఆశా భావం వ్యక్తంచేసారు. ఎల్లలు దాటిన తెలుగు భాషా కీర్తి మరింతగా ఇనుమడించేలాగా కృషి జరగాలన్నారు. వక్తలు భాషాకోవిదులు పర్వత నేని సుబ్బారావు, వరప్రసాద్, సినీగేయ రచయిత రసరాజు తదితర వక్తలు మాట్లాడుతూ తెలుగు భాషకున్న గొప్పదనాన్ని, మాధుర్యాన్ని, అందమైన పదజాలాన్ని భాషకు ఉన్న లెస్స దానాన్ని వివరించారు. కళాశాల అధ్యక్షుడు పితాని సూర్యనారాయణ, కరస్పాండెంట్ కలిదిండి రామచంద్రరాజు, కోశాధికారి ఉదయగిరి లవకుమార్, తాడి నాగిరెడ్డి, యూనివర్సిటి ఆచార్యులు కె.వి.ఎన్.డి ప్రసాద్, వార్త అసోసియేట్ ఎడిటర్ ఎ.వి.వి.ప్రసాద్, నడుపల్లి శ్రీరామరాజు,గారపాటి ఉమా మహేశ్వరరావు, డేనియల్ నేజర్స్, రసరాజు, రంకిరెడ్డి రామ మోహన్‌రావు, సురేష్‌బాబు తదితరులు మాట్లాడారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసారు. కళాశాల విద్యార్థులు ప్రాంగణాన్ని తెలుగు తోరణాలతో, రంగవల్లులతో అలంకరించారు. తెలుగు భాషాభిమానులను, పండితులను సాదరంగా స్వాగతించారు.

## సిఐఐ తిరుపతి జోన్ నూతన కార్యవర్గం




**తిరుపతి,ఫిబ్రవరి 28ప్రభాతవార్తప్రతినిధి:** స్మార్ట్‌సిటీగా...పారిశ్రామికవాడగా మరింత రూపుదిద్దుకుంటున్న తిరుపతిజిల్లాలో సిఐఐ జోన్ నూతన శాఖ ఎంపికైంది. బుధవారం ఉదయం తిరుపతిలోని ఓ హోటల్‌లో సిఐఐ ప్రతినిధుల సమావేశం జరిగింది. సిఐఐ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డాక్టర్ ఎం.లక్ష్మీప్రసాద్ నేతృత్వంలో ఏర్పాటైన ఈ సదస్సులో తిరుపతి జోన్ అధ్యక్షుడుగా పుష్పిత్‌స్టీల్స్ ప్రైవేట్‌లిమిటెడ్ డైరెక్టర్ పుష్పిత్‌గార్గ్, ఉపాధ్యక్షుడుగా ఓ.జగన్నాథ్‌ను ఎన్నుకున్నారు. రానున్న రోజుల్లో తిరుపతి జిల్లాలో మరిన్ని పరిశ్రమలు స్థాపన, వ్యాపార అభివృద్ధి, ఉద్యోగాల కల్పన అంశాలపై ప్రతినిధులు చర్చించారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ బసన్న పాలగుండి, పి.ప్రియాంక, ఎన్.గోపాలకృష్ణన్, ప్రశాంత తివారీ, ఎస్ఎన్ గోస్వామి, విక్రమ్ కైతాన్, నగర మేయర్ డాకర్ ఆర్.శిరీష ,ప్రియా మంజారితోడి, పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

## అరకు కాఫీ ఎలా ఉంది భువనేశ్వరీ..!: చంద్రబాబు ట్వీట్



**అమరావతి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త ప్రతినిధి:** అరకు పర్యటనలో తన సతీమణి నారా భువనేశ్వరి అరకు కాఫీ తాగుతునన ఫొటో పెట్టి టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు.. 'మన గిరిజన సోదరులు పండించే అరకు కాఫీ రుచి ఎలా ఉందో చెప్పు..అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.. బాబు చేసిన ట్వీట్ ఇపుడు వైరల్ అవుతోంది.

## సీమలో తిరిగే తిరుపతి-కదిరిదేవరపల్లి పాసింజర్ రైళ్లు మార్చి వరకు గుంతకల్లు వరకు పాక్షిక రద్దు

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త** రాయలసీమ జిల్లాల మీదుగా రైల్వే శాఖ నడుపుతున్న తిరుపతి-కదిరిదేవరపల్లి-తిరుపతి ప్రత్యేక పాసింజర్ రైలు సీర్వసులను, మార్చి ఆఖరు వరకు గుంతకల్లు-కదిరిదేవరపల్లి-గుంతకల్లు మధ్య పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నైరుతీ రైల్వే హుబ్లీ డివిజన్, బళ్లారి-చిత్రదుర్గ సెక్షన్‌లోని సిద్దాపూర్, కారఠగీ, కదిరిదేవరపల్లి స్టేషన్లలో జరుగుతున్న రైల్వే యార్డు విస్తరణ, మ రో రెండు అదనపు రైల్వే లైన్ల నిర్మాణపు పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నందున కదిరి దేవరపల్లి- తిరుపతి-కదిరిదేవరపల్లిల మధ్య తిరిగే ర్పత్యేక పాసింజర్ రైలు సర్వీసులను గుంతకల్లు- కదిరి దేవరపల్లి-గుంతకల్లు మధ్య మార్చి ఆఖరు వరకు పాక్షికంగా రద్దు చేశారు. కాగా ప్రయాణికుల సౌకర్యార్థం మార్చి 01 నుంచి 31 వరకు తిరుపతి నుంచి గుంతకల్లు మధ్య నెంబర్ 07589 ప్రత్యేక పాసింజర్‌ను, గుంతకల్లు నుంచి తిరుపతి వె ళ్లే నెంబర్ 07590 ప్రత్యేక పాసింజర్‌ను మార్చి 02 నుంచి ఏప్రిల్ 01 వరకు తిరుపతి-గుంతకల్లు-తిరుపతి మధ్య మాత్రమే నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. దీంతో తిరుపతి-కదిరిదేవరపల్లి-తిరుపతి మధ్య తిరిగే ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులు, మార్చి ఆఖరు వరకు తిరుపతి-గుంతకల్లు- తిరుపతి మధ్య మ ఆత్రమే నడుపుతున్నామన్నారు.

## అటవీ ఫలసాయం రూ.173 లక్షలు కొనుగోలు : జిసిసి డియం పార్వతీశం



జెడ్డంగిలో గోడౌన్‌ను తనిఖీ చేస్తున్న డియం పార్వతీశం

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త** అల్లూరి జిల్లా రంపచోడవరం జిసిసి డివిజనల్ కార్యాలయం పరిధిలో గల ఐదు సొసైటీలు ద్వారా ఈఏడాది 283 లక్షలు అటవీఫలసాయం కొనుగోలులక్ష్యం కాగా డిసెంబరు నాటికి రూ.173 లక్షలు అటవీ ఫలసాయం కొనుగోలు చేయడం జరిగిందని రంపచోడవరం జిసిసి డివిజనల్ మేనేజర్‌పార్వతీశం తెలిపారు. బుధవారం రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామంలో ఉన్న మండల స్థాయి సివిల్ సప్లయిస్ గోడౌన:ను ఆయన తనిఖీ చేసారు. రికార్డులను పరిశీలించారు. అనంతరం ప్రభాతవార్తతో మాట్లాడుతూ అటవీ ఫలసాయం కొనుగోలు లక్ష్యం మార్చి నాటికి పూర్తి చేయడం జరుగు తుందని అన్నారు. కాకినాడ జిల్లా ఏలేశ్వరం జిసిసి గోడౌన్లలో 2టన్నులు శీకాయి ఉందని అన్నారు. ఈగోడౌను వద్ద జిసిసి సూపర్‌బజార్ పెట్టడానికి ఏర్పాటు చేస్తున్నామన్నారు. జెడ్డంగి గ్రామ 516 ఈ జాతీయ రహదారి ప్రక్కన జిసిసి పెట్రోల్ బంకు ఏర్పాటుకు ఐఒసి వారు టెండరుప్రకటన మాత్రమే చేయాల్సి ఉందన్నారు. సుమారు రూ.2.50కోట్లు వ్యయంతో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయవచ్చునని అన్నారు. బంక్ ఏర్పాటుకు అగ్రిమెంట్, హైవే వారు అనుమతులు కూడా పూర్తి అయినట్లు డియం వెల్లడించారు. అటవీ ఫలసాయంలో ముసిడిపిక్కలు ధర కిలో రూ.90లకు ధరపెరిగిందన్నారు. రాజవొమ్మంగి సూపర్‌బజార్‌ను పరిశీలించారు. రాజవొమ్మంగి బ్రాంచ్ కార్యాలయానికి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో జిసిసి డియం పార్వతీశం, మేనేజర్ విజయలక్ష్మి, గోడౌన్ సూపరిండెంట్ రౌతు శ్రీనివాసరావు, అక్కౌండెంట్ గౌరమ్మ, జూనియర్ అసిస్టెంట్ దళే మాతయ్యమ్మ, వీరభద్రరావు పాల్గొన్నారు.

## తల్లిలాంటి పార్టీని విడిచి వెళ్లడం బాధగా ఉంది

**- డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్**

**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం కష్టపడిన నేను తల్లి లాంటి పార్టీని విడిచి వెళ్లడం చాలా బాధగా ఉందని డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ తెలిపారు. నెల్లూరు నగరంలోని జగనన్న భవన్‌లో విలేకర్ల సమావేశంలో రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ నేను ఎందుకు పార్టీ విడిచి వెళ్తున్నాను త్వరలోనే చెబుతానని ఆయన అన్నారు. వైసీపీలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తనకు ఎంతో ప్రోత్సాహం ఇచ్చాడని, ఆయన ప్రోత్సాహంతో పార్టీలో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల ఇన్‌ఛార్జ్‌గా వెళ్లి వైసీపీ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి పనిచేశానన్నారు. అందరి లాగా పేపర్లో ఫొటోల కోసం ఫోజుల ఇచ్చే నాయకుడు నేను కాదని ఆయన వ్యాఖ్యా నించారు. ఇంత కష్టపడిన ఈ రోజు పార్టీకి రాజీనామా చేస్తున్నానని డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ తెలిపారు. చాలా మంది నెల్లూరు నగర వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా ఖలీల్ అహ్మద్ ప్రకటించడానికి నేను వ్యతిరేకిస్తున్నట్లు వస్తున్న వార్తలు పుకార్లు మాత్రమేనని అన్నారు. ఖలీల్ అహ్మద్ కార్పొరేటర్ అయ్యేందుకు కార్పొరేషన్ ఎలక్షన్‌లో ఆయన గెలిచేందుకు, నేను ఎంత కృషి చేశానో.. అది ఒకరికి చెప్పాల్సిన అవసరం లేదన్నారు. ఖలీల్ అహ్మద్‌కి నాకు ఉన్న బంధం ఏంటో ఖలీల్ అహ్మద్‌కు మాత్రమే తెలుసునన్నారు. ఇన్ని రోజులు వైఎస్సార్‌సీపీలో మాకు సహకరించిన నాయకులందరికి కృతజ్ఞతలు తెలిపారు. నా వల్ల ఎవరికైనా ఇబ్బంది కలిగి ఉంటే క్షమించాలని ఆయన కోరారు. త్వరలోనే తన కార్యచరణ ఏంటో చెబుతానన్నారు. కార్యక్రమంలో నాగమణి, తహసీన్ ఇంతియాజ్,ఎస్‌కే అస్మా మైనుద్దీన్, దేవరకొండ సుజాత అశోక్,

దార్ల వెంకటేశ్వర్లు, కలికి శ్రీధర్‌రెడ్డి, నిశ్చల్ కుమార్‌రెడ్డి, చైర్మన్ లోకిరెడ్డి వెంకటేశ్వర్లు రెడ్డి, గోగుల నాగరాజు, మైనార్టీ నాయకులు ఎస్‌డీ మున్వర్, ఎస్‌కే హాజీ, ఎస్ఆర్ ఇలియాజ్, ఫజల్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఏఎస్ అధికారి ఇంతియాజ్ అహ్మద్ స్వచ్ఛంద పదవీ విరమణ, రాజకీయాల్లోకి ప్రవేశం!



**విజయవాడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** వివిధ ప్రభుత్వ హోదాల్లో పనిచేసి ప్రజల మన్నన పొందిన ఐఏఎస్ అధికారి ఇంతియాజ్ అహ్మద్ స్వచ్ఛంద పదవీ విరమణ చేసారు.అందుకు ఆయన చేసిన అభ్యర్ధనను ఏపీ ప్రభుత్వం అంగీకరించింది.ఇంతియాజ్ అహ్మద్ వీఆర్‌ఎస్‌ను ఆమోదిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.వీఆర్‌ఎస్ తీసుకునే నాటికి ఆయన సెర్ప్ సీఈవోగా ఉన్నారు.సీఎం జగన్ అత్యంత విదేయంగా ఉండే ఇంతియాజ్ ఆకస్మికంగా వీఆర్‌ఎస్‌ను తీసుకోవడం సంచలనం కలిగించింది.ఆయన ఇక రాజకీయాల్లో క్రియాశీలకం కానున్నారు.ఆయన కర్నూలు జిల్లా నుంచి అసెంబ్లీకి అధికార వైకాంగ్రెస్‌పార్టీల అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం ఉంది.కృష్ణాజిల్లా కలెక్టర్‌గా ఆయన మంచి గుర్తింపు పొందారు.అనంతరం రాష్ట్ర సచివాలయ వ్యవస్థలో కీలకంగా వ్యవహరించారు.సంక్షేమ పథకాలు అమలులో ఆయన వివక్ష పాటించకుండా అందరికి ఆయన అందుబాటులో ఉండేవారు.సాహిత్యం,సామాజిక సేవా రంగాల్లో అత్యంత అంకితభావంతో ఆయన పనిచేసారు.రాజకీయాల్లో ఆయన ఎలా రాణిస్తారో చూడాలి.

## నిజాయితీ గల మీడియా, నిబద్ధులైన ప్రజలే మా ప్రచారకర్తలు

**జైభారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు వి.వి.లక్ష్మీనారాయణ**



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త** నిజాయితీ గల మీడియా, నిబద్ధులైన ప్రజలే మా ప్రచారకర్తలని జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షులు వి.వి.లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం ఆయన శ్రీకాకుళంలో పార్టీ సభ్యులతో కలిసి మేనిఫెస్టో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జైభారత్ నేషనల్ పార్టీ ప్రజలందరి అభిప్రాయాలు తీసుకుని మేనిఫెస్టో రూపొందించామని ఉచితాలు, అనుచిత వారాలను మా పార్టీ వ్యతిరేకమన్నారు. అప్పులు, అవినీతి, డ్రగ్స్, రౌడీయిజం, పర్యావరణ హితమైన ఆంధ్రప్రదేశ్ సాధించే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించేందుకు జై భారత్ నేషనల్ పార్టీ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. అన్ని పార్టీల నాయకులతో కలిసి ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్లి ప్రత్యేక హోదా కోసం పోరాడాలని కోరారు. ప్రత్యేక హోదా ముగిసిన అధ్యాయం అని కొన్ని పార్టీల నేతలు చెప్పడం బాధ్యతారాహిత్యం అన్నారు. రైతులకు ప్రత్యేక ఆర్థిక సహాయం, ప్రతి సంవత్సరం ఉద్యోగ నియమకాల కేలండర్ విడుదల చేసి ఆ ప్రకారమే నోటిఫికేషన్స్ విడుదల చేస్తామన్నారు. మొబైల్ పోలీస్‌స్టేషన్స్ నెలకొల్పి పోలీసులు ఇంటి వద్దకే వచ్చి ఎఫ్ఐఆర్ రాసుకుని కేసు నమోదు చేసే విధంగా మార్పులు చేస్తామన్నారు. అన్ని స్థాయిల్లో కమిటీలు వేసి నిరంతరం అటు అధికారులు, ఇటు ప్రజాప్రతినిదుల పనితీరును నిరంతరం పరిశీలించి సమీక్ష చేసే వ్యవస్థను తయారు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉత్తరాంధ్ర కన్వీనర్, జైదేవ్ ఇంజరాపు లీగల్ సెల్ కన్వీనర్ మరియు అధికార ప్రతినిధి చౌదరి లక్ష్మణరావు, శ్రీకాకుళం పార్లమెంటరీ ఇన్‌చార్జ్ ఇప్పిలి సీతరాజు, సమన్వయకర్త రాగోలు నాగశివ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలకృష్ణ పట్నాయక్, బమ్మిడి ఉదయ్‌కుమార్, చీపురు రవికుమార్‌లను వి.వి.లక్ష్మీనారాయణ పార్టీలో ఆహ్వానించారు.

## రాష్ట్ర సిఆర్డీఏ పరిధిలో నివసించే పేదలకు డబుల్ పెన్షన్

**మార్చి 1వ తేదీ నుండి అమలు**

**విజయవాడ,ఫి బ్రవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని ఏపీ సీఆర్డీఏ పరిధిలో నివసించే నిరుపేదలకు ఏపీ ప్రభుత్వం మంచి కబురు చెప్పింది. అక్కడి భూమి లేని నిరుపేదలకు పెన్షన్ రెట్టింపు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పెంచిన పెన్షన్‌ను మార్చి 1వ తేద నుంచే అందించనున్నట్లు తెలిపింది. ఇటీవల గుంటూరు జిల్లా పర్యటనలో సీఎం జగన్‌ను సభా పూర్వకంగా సీఆర్‌డీఏ పరిధిలో భూమిలేని నిరుపేదలకు ప్రస్తుతం రూ.2500ల ఫింఛను అందిస్తోంది. ఇప్పుడు దానిని రూ.5000లు పెంచుతామని మాజీ మంత్రి మేకతోటి సుచరిత అభ్యర్ధన మేరకు అంగీకరించారు.

ఈ మేరకు ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఒక గెజిట్‌ను విడుదల చేసారు.

ఈ పెంపుతో సీర్డీఏ పరిధిలో గ్రామాల్లో 17,215 మంది లబ్దిదారులకు మరింత మేలు జరగనుంది.

అసంభవమైన గొప్ప వాగ్దానం కంటే చిన్న చిన్న మంచి పనులు మెరుగైనవి.

-మెకాలే

# మాటల్లో కాదు చేతల్లో చూపాలి

ఆటపాటల్లో సాంకేతిక వైద్యవిద్యతోపాటు అన్నిరంగాల్లోనూ భారత్ యువత ఎంతో కీర్తిప్రతిష్టలు సంపాదించి ప్రపంచంలోనే తమ కంటూ ఒక స్థానాన్ని ఏర్పర్చుకుంటుందని ఒకపక్క సంతోషిస్తుంటే మరొకపక్క అనైతిక కార్యక్రమాలకు దేశాన్ని అడ్డాగా మారుస్తుందనే ఆవేదన వ్యక్తం అవుతుంది. ముఖ్యంగా ఇటీవల దేశవ్యాప్తంగా బయటపడుతున్న మాదకద్రవ్యాలు విస్తుపోయేలా చేస్తున్నాయి. వేలాది కోట్ల రూపాయల విలువైన మత్తుపదార్థాలు నిత్యం పట్టుబడుతూనేఉన్నాయి. బుధవారం అరేబియా సముద్రంలో గుజరాత్‌లో పోరుబందర్ తీరంవద్ద మూడువేల మూడువందల కిలోల మాదకద్రవ్యాలు పట్టుబడ్డాయి. అక్కడే కాదు రోజూ ఎక్కడో ఒకదగ్గర ఈ మాదకద్రవ్యాలు పెద్దఎత్తున పట్టుబడుతూనేఉన్నాయి. ఈ మాదకద్రవ్యాల మత్తులో జరుగుతున్న అనర్థాలు మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలు దేశప్రతిష్టను మంటగలుపుతున్నాయి. ముఖ్యంగా గోవా, హైదరాబాద్, ఢిల్లీ, ముంబయితోసహా పంజాబ్ రాష్ట్రాల్లోనూ అనేక ప్రాంతాల్లో మాదకద్రవ్యాల వ్యాపారం అంతకంతకు విస్తరిస్తుండడం ఆందోళన కలిగించే అంశం. ఈవ్యాపారం వెనుక ముఖ్యంగా విదేశీయులే కీలకపాత్ర వహిస్తున్నట్లు పట్టుబడుతున్న సంఘటనలు స్పష్టం చేస్తున్నాయి. ఉపాధి, పర్యాటకం, వ్యాపారం, విద్యాభ్యాసం కోసం వీసాతీసుకొని భారత్‌కు వస్తున్న నైజీరియావంటి ఆఫ్రికా దేశాల యువతే ఈమత్తు పదార్థాల విక్రయంలో కీలకపాత్ర వహిస్తున్నారు. హైదరాబాద్‌లో పుడింగ్ మింక్, పబ్‌డ్రగ్స్ వ్యవహారంలో కీలకసూత్రధారి. నైజీరియా నుంచి వచ్చి భారత్‌లో తిష్టవేసిన పేరుమోసిన అంతర్జాతీయ స్మగ్లర్ టోనీ గ్యాంగ్‌తో సంబంధాలున్నాయని పోలీసులు అప్పట్లోనే గుర్తించారు. గోవాలో లక్షలాది రూపాయల విలువైన ఎండిఎంఎ మత్తుపదార్థాలతో ఒక నైజీరియన్ పట్టుబడ్డాడు. విదేశీయుల వీసాగడువు ముగిసిన తర్వాత భారత్‌లోనే తిష్టవేసిన వారి వివరాలు సేకరించి చర్యలుతీసుకోవడంలో అధికార వర్గాలు విఫలమవుతున్నాయి. టోనీ విషయంలో కూడా అప్పట్లో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. కేవలం మూడునెలల వీసాతో భారత్‌కువచ్చిన టోనీ తొమ్మిదేళ్లుగా దేశంలో ఉంటున్నా పట్టించుకునేవారు లేకుండాపోయారు. ఇలా ఎందరో భారత్‌లో గోవా, హైదరాబాద్, చండీగఢ్, ఢిల్లీ లాంటి నగరాల్లో యేళ్ల తరబడి వీసా ముగిసిన తర్వాత కూడా కొనసాగుతూ ఈ వ్యాపారాలు చేస్తున్నారు. పోలీసుల దాడుల్లో అప్పుడప్పుడు పట్టుబడుతున్న మాదకద్రవ్యాలు సరఫరా అవుతున్న దాంట్లో పదోవంతు కూడా ఉండకపోవచ్చునని అధికారులు వివరిస్తున్నారు. మొత్తంమీద దేశంలో మాదక ద్రవ్యాల వ్యాపారం రానురాను విస్తరించిపోతున్నది. గతంలో కొకైన్, బ్రౌన్‌షుగర్, చరస్‌వంటి మాదకద్రవ్యాలు పరిమితంగా ఉండేవి. ఎక్కడో మూలనో, సందుగొందుల్లో ఎంతో రహస్యంగా ఈ వ్యాపారం జరిగేది. మాదకద్రవ్యాలు విక్రయించేవారు కానీ, వాడకం దార్లు కానీ పోలీసులు అంటే హడలెత్తిపోయేవారు. పట్టుబడితే అటు జైళ్లల్లోనే జీవితం ముగిసిపోతుందన్నట్లుగా భయపడేవారు. రానురాను ఆ భయభక్తులు సన్నగిల్లడం, చట్టంలో ఉన్న లొసుగులతో తప్పించుకోవచ్చుననే ధీమా పెరగడంతో క్రమేణ ఒక వ్యూహం ప్రకారం వాడకందార్లను పెంచుకుంటున్నారు. వాస్తవంగా తెలంగాణరాష్ట్రం వరకుపరిశీలించినా నూతన ముఖ్యమంత్రి మాదకద్రవ్యాలను ఉక్కుపాదంతో అణచివేస్తామని, రాష్ట్రంలో ఎక్కడా మత్తుపదార్థాల వ్యాపారం కానీ, వినియోగం కానీ జరగకూడదని తీవ్రంగానే హెచ్చరించారు. అందుకు తగినట్టుగా యంత్రాంగాన్ని సమాయత్తం చేస్తున్నారు. దాడులు జరుగుతున్నాయి. పట్టుకుంటున్నారు. అయినా ఇవి ఆగడంలేదు. నిన్న హైదరాబాద్‌లో ప్రముఖ హోటల్‌లో జరిగిన డ్రగ్‌పార్టీ వ్యవహారంలో సరఫరాదారున్ని సైబరాబాద్ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. హోటల్ నిర్వాహకులపై కేసు నమోదు చేశారు. కొందరిని అరెస్టు చేశారు. మరోప్రముఖ సినీ డైరెక్టర్‌ను విచారణకు పిలిపిస్తున్నారు. అక్కడ ఎంతో కాలంగా డ్రగ్‌పార్టీలు జరుగుతున్నట్లు దర్యాప్తులో వెలుగు చూసింది. ఈ మాదకద్రవ్యాల విషవలయంలో ప్రధానంగా బలైపోతున్నది యువతీయువకులే. ఇటీవలకాలంలో ఏడు, ఎనిమిదితరగతులు చదువుతున్న అన్నెంపున్నెం ఎరుగని విద్యార్థులను కూడా ఒక పథకం ప్రకారం ఈ విషవలయంలోకి దించుతున్నారు. సమాజంపై ఇంతటి ప్రభావం చూపుతున్నా పటిష్టమైన చర్యలు తీసుకోవడంలేదు. పాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. ముఖ్యంగా మాదకద్రవ్యాలతోసహా పట్టుబడుతున్నకేసుల్లో తిరుగులేని సాక్ష్యాలు సేకరించి రుజువులతో న్యాయస్థానాల ముందు నిందితులను ఉంచినేరాలు నిరూపించడంలో దర్యాప్తు అధికారులు విఫలమవుతున్నారు. అధికశాతం కేసులు న్యాయస్థానాల్లో వీగిపోతున్నాయి. దీంతో మళ్లీ,మళ్లీ నేరాలు చేసేందుకు నిందితులు వెనుకాడడం లేదు. అంతే కాదు పటిష్టంగా వ్యవహరించకపోవడం వల్లనోలేక చట్టంలో ఉన్నలొసుగులతో ఏమోకానీ చిన్నపాటి శిక్షలతోజైలుకు వెళ్లినా తిరిగి వచ్చి అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. ఈ మహమ్మారిని పారద్రోలేందుకు నార్కోటిక్ విభాగమేకాదు స్థానికపోలీసుల సహకారం కూడా ఎంతోఅవసరం. స్థానిక పోలీసులను ఇందులో భాగస్వాములను చేయాలి. ఏదిఏమైనా మానవజీవనంతో ఆటలాడుకుంటున్న ఈ మాదకద్రవ్యాలను నిరోధించే విషయంలో మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో చూపాల్సిన తరుణమిది. అంతేకాదు వీటిని నిరోధించే విషయంలో బాధ్యతఅంతా పాలకులపై వదిలిపెట్టకుండా స్వచ్ఛందసంస్థలు, ప్రజాస్వామ్యవాదులు అందరూ కలిసికట్టుగా పోరాడాల్సిన తరుణమిది.

ఔన్నత్యం గల వ్యక్తి ఎన్ని సంవత్సరాలు జీవించవచ్చుననే దాని కంటే ఎంతటి ఉన్నత విలువలు పాటిస్తున్నామనే విషయానికే ప్రాధాన్యతిస్తాడు.



సెనెకా

కోపం ఒక ఘనత అనుకొని, లాభం అనుకొని దానికి లొంగిపోయిన వారికి, అందువల్ల కలిగే కీడు అనుభవించక తప్పదు.



తిరువళ్లువర్

# మితిమీరుతున్న కార్చిచ్చు ప్రమాదాలు

***ఉష్ణమండల వర్షారణ్యాల్లో లేదాఆకురాల్చే అడవుల్లోని ఉష్ణోగ్రత జోన్‌ల్లో అరుదుగా కార్చిచ్చులు సంభవిస్తుంటాయి. అయితే ఎక్కువ వర్షపాతం, పటిష్టమైన శీతోష్ణస్థితి కలిగిన అతి శీతల ప్రాంతాల్లో పెరిగే కోనిఫెరస్ అడవుల్లో నిత్యం హరితవనాలతో ఉండేప్రాంతాల్లో అంతగా మంటలు వ్యాపించకపోయినా, వేడి,పొడారే ప్రదేశాల్లో చెట్ల చిటారుకొమ్మలు మంటలకు బలైపోతున్నాయి. గాలి, ఇంధనం ఈ రెండూ పొడిగా ఉంటేనే మంటలు వ్యాపిస్తాయి. యూకలిప్టస్, ఒకు వంటి నిత్యహరిత వృక్షాల పచ్చని ఆకులు మండేతత్వం కలిగిన మైనపు పూతలతో ఉంటాయి. పచ్చదనం ఉన్నప్పటికీ భయంకరంగా జ్వాలలు రేపుతుంటాయి. ఒకసారి మంటపుడితే గంటకు 15కిమీ వేగంతో గాలివాటుబట్టి మంటలువ్యాపిస్తాయి. వాతావరణం మారే వరకు ఇంధనం అయిపోయేవరకు మంటలు వ్యాపిస్తూనేఉంటాయి.***



కనుకుల యాదగిరి రెడ్డి

ప్రపంచానికి అవసరమైన ఆక్సిజన్‌లో 20 శాతం ప్రాణవాయువును అమెజాన్ అడవులు అందిస్తుంటాయి. అందుకే ఈ అడవులను ప్రపంచానికి ఊపిరితిత్తులుగా అభివర్ణిస్తుంటారు. దక్షిణ అమెరికాలోని బ్రెజిల్, పెరూ, కొలంబియాల్లో విస్తరించిన ఈ అడవులు జీవ వైవిధ్యానికి పెట్టింది పేరు. బ్రెజిల్ వాయువ్య ప్రాంతం నుంచి పెరూ, కొలంబియా, వెనిజులా, ఈక్వెడార్, బొలీవియా, గయానా, ఫ్రాన్స్ వరకు లక్షలాది కిలోమీటర్ల విస్తీర్ణంలో ఇవి వ్యాపించి ఉన్నాయి. అయితే బ్రెజిల్ పరిధిలోని ఈ అడవుల్లోనే తరచుగా అగ్ని ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ప్రపంచంలోని జీవ వైవిధ్యంలో 10శాతం ఈ అడవుల్లోనే ఉంది. ఇలాంటి అడవులు తరచుగా దావాగ్నికి గురికావడం అత్యంత విషాదకరం. సహజంగా నిప్పంటుకునే లక్షణం ఈ అడవులకు లేకపోయినా, తరచుగా ఎందుకు దహించుకుపోతున్నాయన్నది ప్రశ్నగా మిగిలింది. చాలావరకు మానవ కల్పిత చర్యలే ఈ అడవులు దగ్ధం కావడానికి దారి తీస్తున్నాయని అనేక సంఘటనలను బట్టి తెలుస్తోంది. ఇటీవల చిలీ ద్వీపకల్పంలో అడవులు కార్చిచ్చుకు బలికావడం, దాదాపు 200 మంది వరకు ప్రాణాలు కోల్పోవడం తెలిసిందే. మనదేశంలోనూ అడవులను కార్చిచ్చు ప్రమాదాలు 52 శాతంవరకు పెరిగాయని కౌన్సిల్ ఆన్ఎనర్జీ, ఎన్విరానమెంట్ అండ్ వాటర్ విశ్లేషణ వెల్లడించింది. గత యేడాది 2023లో కూడా అగ్నిప్రమాదం అంటే ఎరుగని గోవాలోని తేమ అడవుల్లో, కర్ణాటక,ఒడిశా, ఉత్తరాఖండ్ అడవుల్లోనూ కార్చిచ్చు సంఘటనలు సంభవించాయి. ఎల్‌నినో వాతావరణ పోకడవల్ల కూడా పొడివాతావరణం ఏర్పడి అడవుల్లో కార్చిచ్చు చెలరేగడానికి దోహదం చేస్తుందని ప్రపంచ వాతావరణ సంస్థ చెబుతోంది. మధ్య,తూర్పు ఉష్ణమండల పసిఫిక్ మహాసముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు వేడెక్కడానికి ఎల్‌నినో వాతావరణానికి సంబంధం ఉంటుంది. అయితే భారత దేశంలో అడవులు తగులబడే సంఘటనల్లో చాలావరకు మానవ కల్పితమైనవిగానే ఉంటున్నాయి. అకాల అధిక ఉష్ణోగ్రతలు, లోటువర్షపాతం, ఇవన్నీ వృక్షసంపద తీవ్రమైన పొడిబారడానికి దారితీస్తాయి. ఫలితంగా అగ్నిప్రమాదాలు వేగంగా వ్యాపించడానికి కారణమవుతుంది. వచ్చే ఐదేళ్లలో ప్రపంచం 1.5 డిగ్రీల ఉష్ణోగ్రత స్థాయి పరిధిని అధిగమిస్తుందని ప్రపంచ వాతావరణ సంస్థ గత యేడాది మేలో తన నివేదికలో పేర్కొంది. అంటే రానున్న ఐదేళ్లలో ఉష్ణోగ్రత అసాధారణంగా పెరగడంతోపాటు అస్థిర వర్షపాత పోకడలు నెలకొని దుర్భిక్షానికి, వరదలకు దారి తీస్తుందని ఆ నివేదిక హెచ్చరించింది. అడవులు పొడిబారడం వల్లనే కాదు, మానవ చర్యల వల్ల ముఖ్యంగా స్థానికులు కొందరు తమ ప్రయోజనాల కోసం అడవులను తగులబెట్టడం జరుగుతోంది. అడవుల్లో ఎండిన ఆకులపై కాలిన సిగరెట్లు, బీడీల వల్ల కూడా పెద్ద ప్రమాదాలకు దారి తీసే సంఘటనలు ఎదురవుతుంటాయి. ఈ కార్చిచ్చు ప్రమాదాలన్నీ సహజమైనవి కావని, రైతులు తమ పొలాలను ఖాళీ చేయడానికి పంటలకోతల తరువాత మిగిలిన గడ్డిని, పొట్టను తగులబెడుతున్నారని ఉపగ్రహాల ద్వారా తెలిసిందని గత యేడాది మార్చిలో అప్పటి ఒడిశా అటవీ, పర్యావరణ శాఖమంత్రి పికె అమిత్ వెల్లడించడం ఈ సందర్భంగా ప్రస్తావించవలసి ఉంది. అలాగే గత యేడాది మార్చిలోనే తమిళనాడులోని కొడైకెనాల్ కొండల సమీపంలో భారీఎత్తున అడవులు దగ్ధమయ్యాయి. గోవా, అసోం, మణిపూర్ అడవుల్లో మంటలు చెలరేగాయి. మణిపూర్ పోలీసులు గతయేడాది మార్చిలో అడవిలో ఎండుగడ్డిని తగులబెట్టిన ముగ్గురు తేనె వేటగాళ్లను అరెస్ట్‌చేశారు. ఈ వేటగాళ్ల దుందుడుకు చర్యవల్ల మణిపూర్‌లోని ఆగ్నేయ భాగం తెంతకాంగ్లా చింగ్టోల్ అడవుల్లో మంటలు చెలరేగాయి. సాధారణంగా మార్చి నుంచి వేసవి



ప్రారంభమై అడవుల్లో కార్చిచ్చు ఏర్పడే పరిస్థితులు కనిపిస్తుంటాయి. గత యేడాది మార్చి 14నాటికే దేశంలో 337 కార్చిచ్చు సంఘటనలు సంభవించాయని ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ ప్రకారం తెలుస్తోంది. అరుణాచల్‌ప్రదేశ్‌లో 38, జార్ఖండ్‌లో 18, మణిపూర్‌లో 16, మేఘాలయలో 15, మిజోరంలో 44, ఒడిశాలో 147 కార్చిచ్చు ప్రమాదాలు జరిగాయి. ఏదేమైనా మనదేశంలో వేసవి కాలంలో అడవుల కార్చిచ్చు సంఘటనలు జరగడం పరిపాటిఅయింది. 2020 నవంబర్ నుంచి 2021 జూన్ వరకు కార్చిచ్చు సీజన్‌లో మోడెరేట్ రీసల్యూషన్ ఇమేజింగ్ స్పెక్ట్రో రేడియోమీటర్ (ఎమ్ఒడిఐఎస్) ఉపయోగించి 52,785 కార్చిచ్చు సంఘటనలను గుర్తించగా, ఎస్ఎన్‌పిపి-విఐఐఆర్ఎస్ (సుయోమీ-నేషనల్ పోలార్ ఆర్బిటింగ్ పార్టనర్‌షిప్-విజిబుల్ ఇన్‌ఫ్రారెడ్ ఇమేజింగ్ రేడియోమీటర్ సుయెట్) ఉపయోగించి 3,45,989 కార్చిచ్చు సంఘటనలను గుర్తించారు. పొడిబారి ఎండి, ఆకురాల్చే అడవుల్లో తీవ్రమైన కార్చిచ్చు సంఘటనలు సంభవిస్తుంటాయి. నిత్యం పచ్చగా ఉండే అడవుల్లో, పర్వత ప్రాంతాల సమశీతోష్ణ అడవుల్లో కార్చిచ్చు ప్రమాదాలు చాలా తక్కువగా ఉంటాయి. దేశంలోని అడవుల్లో 36 శాతం తరచుగా కార్చిచ్చు ప్రమాదాలకు దారితీసేవిగా ఉంటోంది. దాదాపు నాలుగుశాతం అడవులు తీవ్రమైన కార్చిచ్చు జోన్‌గా ఉండగా, ఆరుశాతం అడవులు చాలా భారీకార్చిచ్చు ప్రమాదాల జోన్‌గా ఉంటున్నాయి. ఫారెస్ట్ ఇన్వెంటరీ రికార్డులప్రకారం భారతదేశంలో 54.40శాతంఅడవులు, అప్పుడప్పుడు కార్చిచ్చులకు బలవుతుండగా, 7.49శాతం అడవులు మధ్యస్తంగా తరచుగా అగ్నిప్రమాదాలకు నెలవుగా ఉంటున్నాయి. 2.40 శాతం అడవులు అధికంగా కార్చిచ్చు సంభవించే స్థాయిల్లో ఉన్నాయి. కార్చిచ్చు కారణంగా చెట్టు, జీవ కణజాలం ప్రాణాంతక ఉష్ణోగ్రతకు బలైపోతుంది. చెట్టు బెరడు కిందనున్న ఫ్లోయెం, కాంబియం అనే జీవ కణజాలం నాశనమవుతుంది. 49డిగ్రీల సెంటిగ్రేడ్ (120 డిగ్రీలఫారన్‌హీట్)తో ప్రారంభమై ఒక గంటసేపు ఈ వేడి కొనసాగితే చెట్టు జీవకణజాలం మాడిమసైపోతుంది. చెట్లకలప పదార్థం జ్వలించే ఉష్ణోగ్రత సుమారు 343డిగ్రీల సెంటిగ్రేడ్ (650 డిగ్రీల ఫారన్‌హీట్) వరకు ఉంటుంది. అలాగే జ్వాల నుంచి వెలువడే ఉష్ణోగ్రత 870 నుంచి 980 డిగ్రీల సెంటిగ్రేడ్ (1600 నుంచి 1800డిగ్రీల ఫారన్‌హీట్)వరకు ఉంటుంది. ఉష్ణమండల వర్షారణ్యాల్లో లేదాఆకురాల్చే అడవుల్లోని ఉష్ణోగ్రత జోన్‌ల్లో అరుదుగా కార్చిచ్చులు సంభవిస్తుంటాయి. అయితే ఎక్కువ వర్షపాతం, పటిష్టమైన శీతోష్ణస్థితి కలిగిన అతిశీతల ప్రాంతాల్లో పెరిగే కోనిఫెరస్ అడవుల్లో నిత్యం హరితవనాలతో ఉండేప్రాంతాల్లో అంతగా మంటలు వ్యాపించకపోయినా, వేడి, పొడారే ప్రదేశాల్లో చెట్ల చిటారు కొమ్మలు మంటలకు బలైపోతున్నాయి. గాలి, ఇంధనం ఈ రెండూ పొడిగా ఉంటేనే మంటలు వ్యాపిస్తాయి. యూకలిప్టస్, ఒకు వంటి నిత్యహరిత వృక్షాల పచ్చని ఆకులు మండేతత్వం కలిగిన మైనపు పూతలతో ఉంటాయి. పచ్చదనం ఉన్నప్పటికీ భయం కరంగా జ్వాలలు రేపుతుంటాయి. ఒకసారి మంట పుడితే గంటకు 15కిమీ వేగంతో గాలివాటుబట్టి మంటలు వ్యాపిస్తాయి. వాతావరణం మారేవరకు ఇంధనం అయిపోయే వరకు మంటలు వ్యాపిస్తూనేఉంటాయి. ఈకార్చిచ్చు సంఘటనలను నివారించడంలో శాటిలైట్‌ఆధారిత రిమోట్ సెన్సింగ్ టెక్నాలజీ, జిఐఎస్ పరికరాలు సమర్థంగా పనిచేస్తున్నాయి. కెనడా ఫారెస్ట్ ఫైర్‌డేంజర్ రేటింగ్ సిస్టమ్ (సిఎఫ్ఎఫ్‌డిఆర్ఎస్)రూపొందించిన ఫైర్‌వెదర్ ఇండెక్స్ (ఎఫ్‌డబ్ల్యుఐ) ఆధారంగా ఇవి పనిచేస్తున్నాయి. కార్చిచ్చు ప్రమాదాలుఎప్పుడు ఏసమయంలో సంభవిస్తాయో ముందుగా ఈవ్యవస్థలు అంచనా వేయగలుగుతున్నాయి. కార్చిచ్చులను నివారించడానికి మూడు దశలవారీగా సమర్థవంతమైన చర్యలుచేపట్టడం అవసరం. మొదట ఇంటర్నెట్, భౌగోళిక క్షేత్రస్థాయి సాంకేతికతలను అందిపుచ్చుకోవడం తప్పనిసరి. అగ్నిప్రమాదాలకు ముందు ఎక్కడైతే ప్రమాదాలు ఏర్పడే పరిస్థితులు ఉంటాయో అక్కడ సమగ్రమైన సమీక్షచేయాలి. ఈ సమాచారాన్ని కార్చిచ్చు నివారణ ప్రణాళికల్లో ఉపయోగించుకోవాలి. అగ్నిప్రమాద ఆధారిత హాట్‌స్పాట్ డేటాతోపాటు ఇతర ప్రాంతాలను పరిగణనలోకి తీసుకోవాలి. అడవుల్లో అభివృద్ధి పేరిట మౌలిక సదుపాయాలు కల్పించడం, అడవుల ఆధారంగా నెలకొన్న ఆర్థిక, సామాజిక అంశాలను సమగ్రంగా అధ్యయనం చేయడం అవసరం. రెండో అంశం అడవుల్లో మంటలను నివారించడానికి అటవీ శాఖ సిబ్బంది మాత్రమే సరిపోదు. అడవులకు ఆనుకునిఉన్న స్థానికప్రజల సహాయం ఎంతోముఖ్యం. తమ జీవనాధారం కోసం అడవులపై ఆధారపడే సమాజాలను అలాగే తరచుగా కార్చిచ్చులకు బలైనష్టపోతున్న బాధితులను కూడా ఈ ప్రమాదాల నివారణలో బాధ్యతలు అప్పగించడం సమంజసమవుతుంది. దేశంలో చాలా చోట్ల స్థానిక ప్రజా సమాజాల సహకారంతోనే కార్చిచ్చు ప్రమాదాలు నివారించగలుగుతున్నారు. ●

# జల వివాదాలకు ముగింపులేదా?

డాక్టర్ కోలాహలంరామ్ కిశోర్

తెలంగాణకు కృష్ణాజల్లాలో న్యాయమైన వాటాను సాధించే అంశంపై రేవంత్ రెడ్డి నూతన ప్రభుత్వం వెంటనే శ్రద్ధ చూపించాలి. తెలంగాణలో గత ప్రభుత్వంలో లోపాలు వెతకడానికి, చర్చించడానికి చాలా సమయంఉంది. ముందుగా తక్షణావసరాలపై నూతన ప్రభుత్వం చొరవచూపాలి. శ్వేతపత్రాలను విడుదల చేస్తూ ప్రాజెక్టుల చుట్టూ విమర్శలు, ప్రతి విమర్శలతో కాలక్షేపం చేయడంసరికాదు. కీలకమైన ట్రిబ్యు నల్‌కు సంబంధించిన అంశాలపై దృష్టిని సారించాల్సిన అవసరం ఉంది. వచ్చేనెల నుండే వాదనలు ప్రారంభం కావాల్సి ఉండగా అందుకు సంబంధించిన స్టేట్మెంట్ ఆఫ్ కేసుని ఇంతవరకు మన ప్రభుత్వం తరపున దాఖలు చేయలేదు. నూతన ప్రభుత్వం నుండి ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరపకపోవడంతో ఇంటర్ స్టేట్ విభాగం అధికారులు ఏం చేయాలో తెలియని సంధిగ్ధ స్థితిలోఉన్నారు. కరవు వర్షపాతం లాంటి పరిస్థితులతోపాటు సాగుకు యోగ్యమైన భూములు క్యాచ్మెంట్ ఏరియా విస్తీర్ణం తదితర అంశాల వారీగా ట్రిబ్యునళ్లు నదీ జలాల్లో వాటాలను కేటాయిస్తాయి. అందుకు విరుద్ధంగా కేవలం అప్పటికే వినియోగంలో ఉన్నకృష్ణా జలాలను మాత్రమే ఎపి పునర్విభజన చట్టం2014లోని సెక్షన్ 89ప్రకారంప్రాజెక్టులవారీగా ఎపి, తెలంగాణకు జలాలను కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం గతంలో బ్రిజేష్ కుమార్‌కు మార్గదర్శకాలను జారీ చేసింది. కానీ ఆ మార్గదర్శకాలతో తెలంగాణకు ఒరిగింది ఏమీ లేదు. అంతరాష్ట్ర జలవివాదాలు చట్టం 1956లోని సెక్షన్ మూడు ప్రకారం ట్రిబ్యునల్ విచారణ చేసే అధికారం కల్పించాలని సుదీర్ఘ పోరాటం చేసింది. దీంతో దిగివచ్చిన కేంద్రం సెక్షన్ మూడు ప్రకారం కృష్ణాజలాలను పంపిణీ చేయాలని కృష్ణాజల వివాద ట్రిబ్యునల్-2కు గత యేడాది అక్టోబర్ నెలలో నూతన మార్గదర్శకాలను జారీ చేసింది. ఉమ్మడి



ఎపికి కేటాయించిన జలాలను ఇరురాష్ట్రాల మధ్య పునఃపంపిణీ చేయాలని, గోదావరి డైవర్షన్ ద్వారా వచ్చే 45 టిఎంసిల నీటి విషయాన్నికూడా తేల్చాలని ట్రిబ్యునల్ సిఫారసుచేసింది. దీనితో నూతన మార్గదర్శకాల ప్రకారం విచారణ చేపట్టేందుకు బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్-2సిద్ధమైంది. తెలంగాణకుఅత్యంత కీలకమైన కృష్ణాజలాల్లో న్యాయమైన వాటా సాధన కోసం ట్రిబ్యునల్ ఎదుట వాదనలను వినిపించాలి అంటే మన రాష్ట్ర ప్రభుత్వం అంతర్ రాష్ట్ర అంశాల్లో అనుభవజ్ఞులైన సమర్థులైన అధికారులు, సహాయకులను ఇంటర్ స్టేట్ విభాగంలో నియమించాలి. వారికి ఈ ఎన్సీ జనరల్ ఎప్పటికప్పుడు దిశానిర్దేశనం చేస్తూ ఉండాలి. కానీ ప్రస్తుతం ఆ పరిస్థితి లేకుండాపోయింది. శ్వేత పత్రం తయారీ, మేడిగడ్డ పర్యటనపై దృష్టిసారించి సమావేశాన్ని నిర్వహించి, వారికి దిశనిర్దేశం చేసినందుకు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవటం అవగాహన లోపమా? నిర్లక్ష్యమా అర్థంకావటంలేదు. మరొకవైపు ఇంటర్ స్టేట్‌విభాగం చీఫ్ ఇంజనీర్ మోహన్‌కుమార్ ఇటీవలే నెలరోజులు సెలవుపై వెళ్లడంతో ప్రభుత్వ బాధ్యతలను ఈఎంసి జనరల్ వద్దవిధులు నిర్వహిస్తున్న చీఫ్ ఇంజినీర్‌కు అప్పగించింది. తెలంగాణ తరపున ట్రిబ్యునల్ ఎదుటబలమైన వాదనలు వినిపించేందుకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం సీనియర్ న్యాయవాదులను నియమించింది. కాని ప్రస్తుతం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తమను కొనసాగిస్తుందా?లేదా?అనే సందిగ్ధంలో న్యాయవాదులు పడిపోయారు. ఆ న్యాయవాదులు విచారణకు సంబంధించిన అంశాలను పొందుపరచడానికి సందేహాన్ని వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తుంది. నూతన ప్రభుత్వాన్ని నుంచి స్పష్టమైన హామీ ఇస్తేతప్ప ట్రిబ్యునల్‌కుసంబంధించిన అంశాలను ముట్టుకోకూడదనే భావనలో వారుఉన్నట్టు తెలుస్తుంది. అయినప్పటికీ అంతరాష్ట్ర జలవిభాగం అధికారులతోకానీ, న్యాయవాదులతోకానీ, రాష్ట్రప్రభుత్వం ఇప్పటివరకు సమావేశాన్ని నిర్వహించలేదు. దీంతో ఏంచేయాలో తెలీక అంతరాష్ట్ర జల విభాగం అధికారులు దిక్కుతోచనిస్థితిలో ఉన్నారు. కొత్త ప్రభుత్వం ఎంతత్వరగా నిర్ణయాలను తీసుకుంటే అంత మంచిది. ●

# ప్రజావాక్కు



## ఉద్యోగుల ఆవేదన పట్టేదెవరికి?

రాష్ట్రవ్యాప్తంగా విద్యాశాఖలో వివిధ విభాగాలలో గత 15ఏళ్లుగాసుమారు 22వేలమంది వివిధహోదాలలో పని చేస్తున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నారు. కుటుంబాన్ని కూడా పోషించుకోలేక పస్తులుంటున్నారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని గతంలో ప్రభుత్వానికి ఎన్నో వినతిపత్రాలు ఇచ్చినా స్పందన శూన్యం అని వాపోతున్నారు. 2023 ఆగస్టు 17 నుంచి 45 రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో, ప్రదేశాల్లో సామూహిక, రిలే నిరాహార దీక్షలుచేశారు. అధికారులకు ఎన్నోసార్లు వినతి పత్రాలను సమర్పించారు. దీక్షలు విరమించి విధుల్లో చేరితేనే చర్చలు జరుపుతామని గత ప్రభుత్వం ప్రకటించడంతో విధులలో చేరారు. ఉద్యోగ భద్రత కల్పించి సమాన పనికి సమానవేతనం చెల్లించేలా ఏర్పాటుచేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## నిజం నిలకడ మీద తెలుస్తుంది

ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని కోల్పోయి పది సంవత్సరాలు అవుతోంది. పదిసంవత్సరాలలో ఎపిలో జరిగిన ఏ ఎన్నికల్లోను కాంగ్రెస్ గెలవలేకపోయింది. కనీసం ఖాతా తెరవలేకపోయింది. ధరావత్తును దక్కించుకోలేకపోయింది. ఎపిలో కాంగ్రెస్ పార్టీకి ఇలాంటి దయనీయమైన పరిస్థితిఎప్పుడూ ఎదురుకాలేదు. రాష్ట్రాన్ని అడ్డగోలుగా విడగొట్టి రెండు ముక్కలు చేయడమే కాంగ్రెస్ పార్టీ ఈ స్థితికి కారణం. కాంగ్రెస్ ఈ విషయంలో తప్పు చేసింది. అయితే కాంగ్రెస్‌తోపాటు బిజెపి, టిడిపిలు కూడా తప్పు చేశాయి. అయితే ఆ పార్టీలకి ఎటువంటి నష్టం జరగలేదు.

-ఎం.ఎస్.శర్మ, హైదరాబాద్

## ఉచితంగా ట్రైనింగ్ ఇవ్వాలి

నిరుద్యోగ సమస్యకి కొత్త పరిష్కారం లభించాలంటే వేరే రంగాలపై దృష్టిపెట్టాలి. స్వయం ఉపాధి, వ్యవసాయం, విదేశీయానం లాంటి వాటిపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి. ఉద్యోగం లేకపోతే అన్నీ ఆగిపోతాయి. ఆదాయం చాలా అవసరం. వివాహం, సంతానం వగైరా ఉద్యోగం ఉంటేనే వీలుపడుతుంది. స్వయం ఉపాధి విద్యతో సంబంధం లేకుండా ప్రతీ వ్యక్తి తనకు నచ్చిన, వచ్చిన రంగాలలో ప్రభుత్వం ఉచితంగా ఆరు నెలల ట్రైనింగ్ ఇవ్వాలి.

-శశిధర్, విశాఖపట్నం

## స్వార్థ ప్రయోజనం వీడాలి

జగన్ ప్రభుత్వం అధికారం చేపట్టిన పిదప ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లపై ఉక్కుపాదంమోపి వారి కోర్కెలపై ఆందోళన చేసేందుకు అవకాశం ఇవ్వకుండా అణచివేస్తోంది. ఈ విషయంలో ఉద్యోగసంఘాల కార్యాచరణ నానాటికీ తీసికట్టుగాఉన్నాయి. చలో విజయవాడకార్యక్రమానికి ఉవ్వెత్తున 'సిద్ధం' కాగా తాత్కాలికంగా వాయిదా వేయడం నాయకులు చేతకానితనానికి నిదర్శనంగా కనిపిస్తోంది. పదమూడు లక్షల మంది సంక్షేమం కంటే ప్రభుత్వ పెద్దల అడుగులకు మడుగులొత్తడమే నాయకుల ఎజెండాగా మారింది. కనీసం కరవుభత్యం బకాయిలనూ సాధించుకోలేని దౌర్భాగ్యస్థితిలో రాష్ట్ర జేఎసి ఉండడం నేతల చేతగాని తనానికి నిదర్శనం. నాయకత్వం వహించేవారుస్వార్థప్రయోజనాలకుస్వస్తిపలకకపోయినట్లయితే సభ్యులకు రక్షణ కల్పించవలసిన సంఘాలు కాలగర్భంలో కలిసిపోవడమే కాకుండా, నాయకులు చరిత్ర హీనులుగా నిలవగలరు.

-యర్రమోతుధర్మరాజు, ధవళేశ్వరం

## ప్రజలు గుణపాఠం చెప్పేనా?

అధికారంలోఉన్నన్నాళ్లు పేదవారికోసం ఏమిచేయలేదు. తమ పార్టీ వారి కోసం డబ్బులున్న వారికోసమే అన్ని చేశారు. బిఆర్ఎస్ పథకాల ఫలాలను వారే అందుకున్నారు. అందుకే బిఆర్ఎస్ ఓడి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. వచ్చీ రాగానే పేద ప్రజలకు సేవచేయడంలో వేగాన్ని కనబరుస్తూ రెండు గ్యారెంటీలను అమలు చేసింది. మిగిలిన నాలుగు గ్యారెంటీల అమలు కోసం ప్రజాపాలన ప్రారంభించింది. అర్హులైన వారి నుంచి దరఖాస్తులను స్వీకరించింది. వారం రోజుల్లో లక్షలాది మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరందరికి ప్రభుత్వం న్యాయం చేయాలి. సంక్షేమ ఫలాలు అందించడానికి కృషి చేయాలి. ప్రతి పక్షాల వారు చాలా తొందర పడుతున్నారు. తాము చేయలేని పనులను చేస్తున్నందుకు కాంగ్రెస్‌పార్టీని విమర్శిస్తున్నారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## పరిశోధనలు జరగాలి

తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖలలో విద్యవైద్యం వ్యవసాయం పంచాయతీరాజ్ అన్ని రకాల సంస్థలలో ఆయా శాఖలలో వివిధస్థాయిలలో ఉద్యోగాలుచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులను ఆయా శాఖలో నూతన సంస్కరణలు చేపట్టాలి. సంస్థల అభివృద్ధికి అవసరమైన సలహాలను సూచనలను ఇవ్వడానికి పరిశోధనలను ప్రభుత్వ సంస్థలు నిర్వహించాలి.


-రాపాక రవీందర్, జనగామ

# నాయకుల మాట తీరులో మార్పు రావాలి



డాక్టర్ సంగని మల్లేశ్వర్

భారత రాజకీయాలు నిరాశావాదంలో కూరుకుపోయాయి. ఆశావాదం మచ్చుకు కూడా కనిపించడం లేదు. నిరాశావాదం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేవ్యవస్థల మూలుగలను పీల్చేస్తుంది. మేలైన ప్రజాస్వామ్యం దాపరికంలేని తత్వం, ప్రజాస్వామ్య ఆవరణలో నిజాయితీగా చర్చించడం ఇలాంటి రాజకీయాలకు వెన్నెముక. ఈ సందర్భంలో రాజకీయ పార్టీలు నిర్దేశిత ప్రమాణాలను పాటించాలి. ఉత్తమ రాజకీయాలకు కట్టుబడి ఉండవలసిన రాజకీయ పార్టీలు దిగజారుడు ధోరణి ప్రదర్శిస్తున్నాయి. వ్యక్తిగతంగా నాయకులు, రాజకీయ పార్టీలు దాపరికం లేకుండా మర్యాదకరంగా వ్యవహరించాలని సమాజం కోరుకుంటుంది. తద్వారా రాజకీయ నాయకులు, పార్టీలు తమను, తాము కాపాడుకోవడంతో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం సాధ్యం అవుతుందని భావిస్తారు. బిఆర్ఎస్‌పై కాంగ్రెస్, కాంగ్రెస్‌పై బిజెపి, బిజెపిపై కాంగ్రెస్, కాంగ్రెస్ బిఆర్ఎస్ మాట్లాడుతుంటే అమ్మో బయట నిలబడి ఈ కారుకూతలు వింటుంటేనే కంగారుపుడుతోంది. ప్రజాస్వామ్య వ్యవస్థ మెరుగైంది అనడం అది అందరి ఆశయం అయినందువల్ల కాదు. అది ఉత్తమ రాజకీయ ఆచరణ మీద ఆధారపడింది. ప్రభుత్వం ఏర్పాటు చేసి 80 రోజులన్న సంగతి మర్చిపోయి పరుష పదజాలంతో ఇరుకున పెట్టే ప్రయత్నం చేయడాన్ని ప్రజలు అసహించుకుంటున్నారు. పైగా ముఖ్యమంత్రిని చిన్న, పెద్ద తేడా లేకుండా చౌకబారుగా మాట్లాడడం, ఒర్వలేమి పిశాచి దేశం మూల్గులను పీల్చేసెనోయ్ అని మహాకవి గురజాడ అన్నారు. దశాబ్దంగా అధికారం చెలాయించిన పార్టీకి ఆరు గ్యారెంటీల పేరుతో జనహిత కార్యక్రమాలు విపక్షాలకు కాకా పుట్టిస్తున్నాయనే విమర్శ ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత శ్వేతపత్రం పేరుతో, స్వేద పత్రం పేరుతో ఒంటి కాలిపై లేస్తూ దిగజారిపోయి మాట్లాడుతున్నారు. అసెంబ్లీలో ఒకరిమీద ఒకరు వ్యంగ అస్త్రాలు విసురుకుంటున్నారు. స్వార్థంతో వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారు. గతప్రభుత్వం తొమ్మి



దేళ్లలో మమ్ములను కఠిన హీనంగా చూశారని, మాట్లాడనిచ్చే వారు కాదని చెప్పుకుంటూనే అదే పంథాలో మేమేం తక్కువేమీ కాదన్నట్టుగా కాలుదువ్వుతున్నారు. ప్రశ్నోత్తరాల సమయంలో ప్రతిపక్షం ప్రజల పక్షాన లేవనెత్తడం సహజం. అయితే సభలో ప్రతిపక్షం వ్యవహరిస్తున్నతీరు ప్రతీకార్చేతో వ్యవహరిస్తున్న మాదిరిగా బయటి ప్రపంచానికి కన్పించింది. ప్రతిపక్ష పార్టీకి అడిగే హక్కు ఉన్నప్పటికీ, అసెంబ్లీ వేదికగా సభ నడిచిన రోజుల్లో చెప్పుల ఉచ్చారణ, మాట్లాడే భాషపై ప్రజలు ఈసడించుకుంటున్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి గత ముఖ్యమంత్రిని అవహేళన చేశాడని అన్నారు. అన్యభాషలు హక్కుగా మాట్లాడిన అధికార, విపక్ష నేతలకు తెలంగాణలోని చైతన్యవంతమైన ప్రజలు ప్రజాకోర్టులో బాసింగాలు కట్టడం ఖాయం. అధికారం ఉంది కదా అని విర్రవీగితే తెలంగాణ సమాజం పాతాళంలోకి తొక్కుతుంది. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న వక్రభాషలు, మాతృభాషకు గ్రహణమై పట్టిపీడిస్తున్న అజ్ఞాన గ్రహణ చీకట్లను తొలగించాల్సిన అవసరం ఉంది. మాతృభాష, సాహసం వదిలి, బూతు సాహిత్యానికి పట్టం కడుతున్నారు. నిత్యం మనం నాలుక మీద ఉండే వేమన పద్యాలకు బదులు బూతు పద్యాలు చదువుతున్నారు. వెక్కిరింతలతో ఒకరిపై మరొకరు నోరుపారేసుకోవడం చూసి జనాలు ముక్కున వేలేసుకుంటున్నా నేతల తీరులో పెద్దగా మార్పు కన్పించడం లేదు. మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత ముఖ్యమంత్రి తిట్టుకోవడం చూస్తే ప్రజాస్వామ్యం సిగ్గుపడుతుంది. ఏ భాష ఏది ఏమి వేషమురా, ఈ భాష ఈ వేశమెవరి మెప్పుకోసమురా అన్న 'కాళోజి' మాటలను గుర్తు చేసుకోవాల్సి వస్తుంది. అయితే నేతలు బూతుపురాణంలో పిహెచ్‌డి చేశారనే చర్చ మొదలైంది. అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్యన చౌకబారు విమర్శలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. పదవులకు గౌరవం ఇవ్వకుండా అహంకారం నెత్తికెక్కి ఎదురు దాడి చేస్తే ప్రజలు క్షమించరు. రాజకీయాలలో భాష సభ్యతతో ఉండాలనేది మర్చిపోయి, సహనానికి కూడా హద్దులుంటుందనేది గ్రహించక, ఇంగితజ్ఞానం లోపించి సంబోధించడం ప్రజలు జీర్ణించుకోవడం లేదు. ప్రస్తుత ముఖ్యమంత్రి ఇప్పుడు బాధ్యతగల సిఎం కనుక తొక్కుడుబండకు ఉన్నంత ఓపిక తెచ్చుకుంటే కానీ ప్రజల మన్ననలు పొందలేరు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పార్టీల గెలుపు కోసం ఇంకా వికృతభాష వినాల్సి వస్తుందో, ఎన్ని సినిమాలు చూడాల్సి వస్తుందోనని ఆందోళన చెందుతున్నారంటే అతిశయోక్తికాదు. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# సొంతపార్టీలకు షాకిచ్చిన ఎమ్మెల్యేలు




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:** రాజ్యసభలో ఖాళీకానున్న 56 స్థానాలకు నోటిఫికేషన్ విడుదల కాగా అందులో 41 స్థానాలు ఇప్పటికే ఏకగ్రీవం అయ్యాయి. ఈ నేపథ్యంలోనే మిగిలిన 15 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఈ 15 స్థానాలకు కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తర ప్రదేశ్‌లలో ఎన్నికలు నిర్వహించారు. ఈ క్రమం లోనే రాజ్యసభ ఎన్నికల పోలింగ్‌లో క్రాస్ ఓటింగ్ జరిగినట్లు వార్తలు వెలువడుతున్నాయి. ఈ సందర్భంగానే పలు పార్టీలకు క్రాస్ ఓటింగ్ ప్రభావం చూపిందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఇందులో భాగంగానే హిమాచల్ ప్రదేశ్‌లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి షాక్ ఇచ్చినట్లు సమాచారం. ఉత్తరప్రదేశ్‌లో బిజెపికి అనుకూలంగా ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఓటు వేయగా కర్ణాటకలో మాత్రం బిజెపికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఉత్తరప్రదేశ్‌లో 10 రాజ్యసభ స్థానాలకు ఓటింగ్ జరిగింది. ఈ పది స్థానాలకు బిజెపి 8 మంది అభ్యర్థులను పోటీలో నిలిపింది. సమాజ్‌వాది పార్టీ ముగ్గురిని బరిలో ఉంచింది. అయితే యూపిలో ఏడుగురు సమాజ్‌వాది పార్టీ ఎమ్మెల్యేలు బిజెపికి అను కూలంగానే క్రాస్ ఓటింగ్ చేసినట్లు తెలుస్తోంది. ఇక హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పటికీ అక్కడ బిజెపికి అనుకూలంగా క్రాస్ ఓటింగ్ జరగడం పెను సంచలనంగా మారింది. హిమాచల్‌ప్రదేశ్‌లో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలతో పాటు మరో ముగ్గురు ఇండిపెండెంట్లుకూడా బిజెపికి మద్ద తుగా ఓటు వేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ పార్టీ తరఫున రాజ్యసభ అభ్యర్థిగా పోటీలోఉన్న అభిషేక్ సింఘ్వీకి నిరాశ తప్పలేదు. ఇక కర్ణాటకలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఓటు వేయడం సంచలనంగా మారింది. రాజ్య సభ ఎన్నికల్లో బిజెపి, జెడిఎస్ కూటమికి గట్టి షాక్ తగిలింది. బిజెపికి చెందిన ఎమ్మెల్యే ఎస్‌టి సోమశేఖర్ కాంగ్రెస్ అభ్యర్థి అజయ్‌మాకెన్‌కు ఓటేసినట్లు తెలుస్తోంది. మరో ఎమ్మెల్యే శివరాం హెబ్బర్ ఓటింగ్‌కు దూరంగా ఉండిపోవడం కూడా బిజెపికి ఎదురుదెబ్బగా మారింది. దీంతో కాంగ్రెస్ 3 స్థానాల్లో విజయం ఖాయం కాగా బిజెపికి ఒకచోట గెలిచే అవకాశం ఉంది. కర్ణాటక బిజెపిపై గత కొన్ని రోజులుగా అసంతృప్తితో ఉన్న ఈ ఇద్దరు రెబల్ ఎమ్మెల్యేలు ఎస్‌టి సోమశేఖర్, శివరాం హెబ్బర్ గత కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీతో సన్నిహితంగా ఉన్నట్లు తెలుస్తోంది. రాజ్యసభ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ నేపథ్యంలో ఎస్‌టి సోమశేఖర్‌పై చట్టప్రకారం చర్యలు తీసుకునే అంశంపై స్పీకర్‌తో మాట్లాడ తామని విపక్షనేత, కర్ణాటక మాజీ ఉపముఖ్య మంత్రి ఆర్ అశోకా తెలిపారు. ఓటింగ్ అనం తరం విలేకరులతో మాట్లాడిన ఎస్‌టి సోమశేఖర్ ఈ రాజ్యసభ ఎన్నికల్లో తన మనస్సాక్షికి అనుగుణంగానే ఓటు వేశానని చెప్పడం మరిన్ని ఊహాగానాలకు దారి తీస్తోంది.

# గగన్‌యాన్ వ్యోమిగామి నాభర్తే

## వెల్లడించిన ప్రముఖ నటి



**తిరువనంతపురం, ఫిబ్రవరి 28:** గగన్‌యాన్ యాత్రకోసం ఎంపికైన వ్యోమగామి ప్రశాంత్ నాయర్ తన భర్తేనని ప్రముఖనటి లీనా వెల్లడిం చారు. ఈ మేరకు ఆమె ఇన్‌స్టాలో పోస్టు పెట్టారు. భారత్ ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన తొలి మానవసహిత అంతరిక్ష యాత్ర 'గగన్ యాన్'కోసం ఎంపికైన నలుగురు వ్యోమ గాముల పేర్లను నిన్న ప్రధాన నరేంద్ర మోడీ ప్రకటించారు.ఇందులో ఒకరైన గ్రూప్ కెప్టెన్ ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్ తాను ఇటీవల వివాహం చేసుకున్నట్లు ప్రముఖ మలయాళ నటి లీనా వెల్లడించారు. గగన్‌యాన్ బృందాన్ని ప్రధాని ప్రకటించిన కొద్ది గంటల తర్వాత లీనా ఈ విషయాన్ని ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పంచు కున్నారు. 'ఫిబ్రవరి 27న మన ప్రధాని మోడీ తొలి 'అస్ట్రోనాట్ వింగ్స్'ను ఎయిర్‌ఫోర్స్ ఫైటర్ పైలట్, గ్రూప్ కెప్టెన్ ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్‌కు అమర్చారు. ఇది మనదేశానికి, కేరళ రాష్ట్రానికి, వ్యక్తిగతంగా నాకు ఎంతో గర్వించ దగ్గ విషయం.
వృత్తిపరంగా కొన్ని కారణాల వల్ల ఓ విషయాన్ని ఇప్పటి వరకు రహస్యంగా ఉంచాల్సి వచ్చింది. దాన్ని చెప్పేందుకు ఇంత కంటే గొప్ప సమయం ఉండదు.ఈ ఏడాది జనవరి 17న నేను ప్రశాంత్‌ను వివాహం చేసుకున్నా. మాది పెద్దలు కుదిర్చిన వివాహం. సంప్రదాయ పద్ధతిలో కొద్ది మంది అతిథుల సమక్షంలో జరిగింది' అని లీనా రాసుకొచ్చారు. తమ పెళ్లి ఫొటోతోపాటు, ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్‌తో కలిసి దిగిన చిత్రాలతో ఉన్న వీడియోను ఆమెపంచుకున్నారు. అయితే, ఈమె ప్రకటనపై ప్రశాంత్ కుటుంబ సభ్యుల నుంచి ఎలాంటి స్పందన రాలేదు. 1976లో కేరళలో జన్మించిన ప్రశాంత్ .. ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో అన్ని విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ చాటి 'స్వోర్డ్ ఆఫ్ ఆనర్' దక్కించుకున్నారు.1998 డిసెం బరులో వాయుసేనలో ఫైటర్ పైలట్‌గా చేరారు. 3వేల గంటల ఫ్లయిర్ అనుభవాన్ని సాధించారు. 'కేటగిరి– ఏ' ఫ్లయింగ్ ఇన్‌స్ట్రక్టర్ హోదా పొందారు. అమెరికాలోని యూఎస్ స్టాఫ్ కాలేజీలో శిక్షణ తీసుకున్నారు. ఇప్పుడు ప్రతిష్టాత్మక గగన్‌యాన్‌కు ఎంపికయ్యారు. ఇక, మలయాళ చిత్రసీమలో నటి, రచయిత, స్క్రిప్‌రైటర్‌గా లీనా గుర్తింపు తెచ్చుకున్నారు. మలయాళంతో పాటు హిందీ, తమిళ, తెలుగు భాషల్లో దాదాపు 175 చిత్రాల్లో అలరించారు. ఇటీవల విడుదలైన తెలుగు వెబ్‌సిరీస్ 'సైతాన్' లో ఈమె నటించారు. కాగా .. లీనాకు ఇది రెండో వివాహం. అంతకు ముందు అభిలాష్ కుమార్ అనే వ్యక్తిని పెళ్లిచేసుకోగా.. 2013లో విడాకులు తీసుకున్నారు.

# కర్ణాటక అసెంబ్లీలో పాకిస్థాన్ జిందాబాద్ నినాదాలు

## బాధ్యులను విడిచిపెట్టేది లేదన్న సిఎం



**బెంగళూరు, ఫిబ్రవరి 28:** రాజ్యసభ ఎన్నికల ఫలితాల సందర్భంగా కర్ణాటక శాసనసభలో జరిగిన సంఘటన ప్రస్తుతం దేశవ్యాప్తంగా తీవ్ర చర్చ నీయాంశంగా మారింది. కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇచ్చిన అభ్యర్థి గెలుపొందడంతో ఆయన మద్దతుదారులు అసెంబ్లీలోనే సంబరాలు చేసుకున్నారు. ఈ క్రమంలోనే పాకిస్థాన్‌కు అనుకూలంగా నినాదాలు చేశా రనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ వ్యవహారం పెను దుమారం రేపింది. ఈ నినాదాలపై ప్రతిపక్ష బిజెపి తీవ్ర విమర్శలు వ్యక్తం చేసింది. దీంతో కర్ణాటక అసెంబ్లీలో చోటు చేసుకున్న ఘటనపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై విచారణకు ఆదేశించారు. దోషులుగా తేలిన వారిని కఠినంగా శిక్షిస్తామని హెచ్చరికలు జారీ చేశారు. కర్ణాటకలో జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో 4 స్థానాలకుగాను మూడింటిని కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంది. ఇక మరొక స్థానంలో బిజెపి విజయం సాధించింది. అయితే గెలిచిన ముగ్గురు కాంగ్రెస్ నేతల్లో ఒకరైన నసీర్ హుస్సేన్ గెలుపు తర్వాత ఆయన మద్దతుదారులు కర్ణాటక అసెంబ్లీలో సంబరాలు చేసుకున్నారు. ఈ క్రమంలోనే నసీర్ హుస్సేన్ మద్దతుదారులు 'పాకిస్తాన్ జిందాబాద్' అంటూ పాక్ అనుకూల నినాదాలు చేశారని బిజెపి నేతలు ఆరోపించారు. అయితే కాంగ్రెస్ పార్టీ మాత్రం బిజెపి చేస్తున్న ఆరోపణల్ని ఖండించింది. దీంతో రెండు పార్టీల మధ్య మరో కొత్త వివాదం వచ్చి పడింది. ఇక కర్ణాటక అసెంబ్లీలో నసీర్ హుస్సేన్ సన్నిహితులు, మద్దతుదారులు పాక్ అనుకూల నినాదాలు చేశారని బిజెపి నేతలు చేస్తున్న ఆరోపణలపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పందించారు. ఈ నినాదాలు నిజమని ప్రతిపక్ష బిజెపి నిరూపిస్తే అలాంటి నినాదాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.
ఈ ఆరోపణలపై ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ విచారణకు సిఎం ఆదేశించారు. కర్ణాటక అసెంబ్లీలోని వాయిస్ నివేదికను ఎఫ్‌ఎస్‌ఎల్‌కి పంపామని, దాని నివేదిక అందిన తర్వాత నిజానిజాలు తెలుస్తాయని సిఎం అన్నారు. ఈ వ్యవహారంలో ఎవరైనా దోషులుగా తేలితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటా మని సిద్ధరామయ్య స్పష్టం చేశారు. కేవలం బిజెపి నేతలతోపాటు మీడియా కూడా అవే ఆరోపణలు చేసిందని, నిందితులు ఎవరైనా అలాంటి వారిని విడిచిపెట్టే ప్రసక్తే లేదని సిద్ధరామయ్య పేర్కొన్నారు. మరోవైపు ఇదే వ్యవహారంపై నాసిర్ హుస్సేన్ కూడా స్పందించారు. పాక్ అనుకూల నినాదాలు చేసిన వ్యక్తి ఎవరో తనకు తెలియదని, శత్రుదేశానికి అను కూలంగా నినాదాలు చేయడం సరికాదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆ నినాదాలను ఖండించిన నాసిర్ హుస్సేన్ అధికారులు దర్యాప్తుచేసి నిందితు లను గుర్తించాలని కోరారు. కర్ణాటక డిప్యూటీ సిఎం డికె శివకుమార్ మాట్లా డుతూ ఇది అంతా బిజెపి కుట్ర అని కొట్టిపారేశారు. ఇలా అసత్యాలు ప్రచారం చేసే వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ ఆరోపణలతో కర్ణాటక అసెంబ్లీలో బుధవారం గందరగోళం నెలకొంది.

# అమెరికన్లు ఇష్టపడే మహిళగా మిచెల్ ఓబామా



**వాషింగ్టన్, ఫిబ్రవరి 28:** అమెరికా మాజీ అధ్య క్షుడు బరాక్ ఒబామా భార్య, మాజీ ఫస్ట్‌లేడీ మిచెల్ ఓబామాకు రోజురోజు ఈ క్రేజీ పెరిగిపో తోంది. అమెరికన్లు ఇష్టపడుతున్న మహిళల్లో ఆమె టాప్‌ప్లేస్ కొట్టేశారు. మాజీ ఫస్ట్‌లేడీ హిల్లరీ క్లింటన్ ఆ స్థానం నుంచి 17 ఏళ్ల తరువాత తప్పుకోవాల్సి వచ్చింది.మిచెల్ ఒబామా ఇటీవల బికమింగ్ అనే స్వీయ చరిత్ర పుస్తకాన్ని రాశారు. ఇప్పుడు అది మార్కెట్‌లో బెస్ట్ సెల్లర్. 1025 మందికి నిర్వహించిన సర్వేలో ఆమెకు 15 శాతం ఓట్లు పడ్డాయి.
మాజీ ఫస్ట్ లేడీగా ఉన్న సమయంలో మిచెల్ అనేక సంక్షేమ కార్యకలా పాలు చేపట్టారు.మహిళల హక్కుల కోసం కూడా ఆమె తీవ్రంగా శ్రమించారు. వైట్‌హౌస్‌తో పాటు బయట కూడా ఆమె అనేక కేసుల్ని లీడ్ చేశారు. ఈ ఏడాది ఆరంభంలో యూగోవ్ నిర్వహించిన పోల్‌లో మిచెల్ ఒబామా ప్రపంచంలోనే సెకండ్ మోస్ట్ అడ్మైర్డ్ వుమెన్‌గా నిలిచారు. ఆ పోల్‌లో ఏంజలినా జోలి ఫస్ట్ ప్లేస్‌లో ఉన్నారు. గ్యాలప్ పోల్‌లో హిల్లరీ క్లింటన్ మూడవస్థానంలో నిలి చారు. రెండోస్థానంలో ఒప్రావిన్ ఫ్రే ఉన్నారు. ఆ జాబితాలో చోటు సంపాదించిన వారిలో మెలానియా ట్రంప్, క్వీన్ ఎలిజబెత్, ఎంజెలా మెర్కెల్ ఉన్నారు.

# సందేశ్‌ఖాలీలో దారుణాలు: నిర్మలా సీతారామన్



**కలకత్తా, ఫిబ్రవరి 28:** సందేశ్‌ఖాలీ నెలకొన్న పరిస్థితిని ఎత్తిచూపుతూ మమతా బెనర్జీ సర్కా రుపై కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ విమ ర్శలు గుప్పించారు.తృణమూల్ కాంగ్రెస్ అధికారంలోని పశ్చిమ బెంగాల్‌లో శాంతి భద్రతలకు విఘాతం కలుగుతోందంటూ కేంద్ర మంత్రి నిర్మాలా సీతారామన్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ అవినీతి కారణంగా ఈ పరిస్థితి నెలకొందన్నారు. కోల్‌కతా బిజెపి అనుబంధ సాంస్కృతిక బృందం ఖోలాహవా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఆమె దీదీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. 'టీఎంసీ హయాంలో రాష్ట్రంలో అవినీతి, అశాంతి, దోపిడీ రాజ్యమేలుతున్నాయి. సందేశ్ ఖాలీ దారుణాల గురించి మాట్లాడుతుంటే నాకు వణుకు పుడుతోంది.
ఇంత జరుగుతున్నా.. ప్రభుత్వం దోషులను అరెస్టు చేయడం లేదు. మణిపూర్ అంశంపై వారు పార్లమెంట్‌లో ఎలాంటి ప్రశ్నలు లేవనెత్తారో గుర్తుంది. కానీ, ప్రస్తుతం సందేశ్ ఖాలీలో జరుగుతున్నది ఏంటీ? మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడి,వారి భూములను ఆక్రమించిన నిందితుడు, టిఎంసి నేత షాజహాన్ షేక్ ఎక్కడ ఉన్నాడో మీకు తెలుసు. లేదంటే వారం రోజుల్లో అరెస్టు చేస్తా మని ఎలా చెప్పగలిగారు?' అని దీదీ సర్కారును ప్రశ్నిం చారు. తమ మంత్రులను తప్ప ఇతరులను సందేశ్‌ఖాలీని సందర్శించేందుకు టిఎంసి ప్రభుత్వం అనుమతించడంలేదని ఆరోపించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ హామీ పథకం నిధులను కేంద్రం వెనక్కు తీసుకుంటోందని సిఎం మమతా బెనర్జీ చేసిన ఆరోపణలకు ఆమె ఈ సందర్భంగా బదులిచ్చారు.
రాష్ట్రంలో 25 లక్షలమంది నకిలీ జాబ్ కార్డులున్నాయని.. అలాంటప్పుడు కేంద్రం నిధులను ఎలా విడుదల చేయగలదన్నారు. ఇది ప్రజలు సొమ్ము.. ప్రైవేటుఆస్తి కాదంటూ దుయ్య బట్టారు. తమ రాజకీయాల ద్వారా టీఎంసీ ప్రభుత్వం రాష్ట్రంలో 'ఆయుష్మాన్ భారత్ ' పథకాన్ని అమలు చేయడం లేదన్నారు.



## అక్రమ మైనింగ్ కేసులో అఖిలేష్ యాదవ్‌కు సిబిఐ సమన్లు

**లక్నో, ఫిబ్రవరి 28:** ఉత్తరప్రదేశ్ మాజీ సిఎం, సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్‌యాదవ్‌కు సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ బుధవారం సమన్లు జారీ చేసింది. అక్రమ మైనింగ్ కేసుకు సంబంధించిన విచారణ కోసం ఫిబ్రవరి 29న కార్యాలయంలో హాజరు కావాలని ఆదేశించింది. అఖిలేష్ యాదవ్‌ను ఈ కేసులో సాక్షిగా సిబిఐ గురువారం ప్రశ్నించనున్నది. కాగా, ఉత్తర ప్రదేశ్‌లోని ఏడు జిల్లాలైన షామ్లీ, కౌశాంబి, ఫతేపూర్, డియోరియా, సహరాన్ పూర్, హమీర్‌పూర్, సిద్ధార్థనగర్‌లో అక్రమ మైనింగ్ కేసులు నమోదయ్యాయి. 2012,2016 మధ్య ప్రభుత్వ అధికారులు నియమాలు, నిబంధన లను ఉల్లఘించి మైనింగ్ సైట్‌లను కొందరికి అక్రమంగా కేటాయించినట్లు సిబిఐ ఆరోపిం చింది. ఎన్‌జిటి ఆదేశాలను ఉల్లంఘించి మైనింగ్ హక్కులు ఇచ్చినట్లు అభియోగాలు మోపింది. 2012,2013 జూన్ మధ్య మైనింగ్ శాఖ నిర్వహించిన అఖిలేష్ యాదవ్‌ను సాక్షిగా విచారణకు రావాలంటూ సిబిఐ సమన్లు జారీచేసింది.

## మురికివాడను సందర్శించిన బిల్‌గేట్స్

### నివాసితులతో సంభాషణ

**భువనేశ్వర్, ఫిబ్రవరి 28:** అమెరికా కుబేరుడు, మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ ఒడిశాలో పర్యటించారు. బుధవారం ఉదయం భువనేశ్వర్‌లో ఒక మురికివాడను ఆయన సందర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో కలిసి మా మంగళ బస్తీలోని బిజూ ఆదర్శ్ కాలనీకి బిల్ గేట్స్ వెళ్లారు. మురికివాడ నివాసితుల యోగ క్షేమాలను అడిగి తెలుసుకు న్నారు. అక్కడ పనిచేసే మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులతో ఆయన మాట్లాడారు. కాగా, మురికివాడల నివాసితులకు భూమి హక్కులు కల్పించడంతోపాటు నీటి కనెక్షన్లు, మరుగుదొడ్లు, కరెంటు సదుపాయం వంటి వసతులు సమకూర్చడానికి బిల్‌గేట్స్‌కు చూపించినట్లు ఆ రాష్ట్ర డెవలప్‌మెంట్ కమిషనర్ అనుగార్గ్ తెలిపారు. స్లమ్ ఏరియాను మోడల్ కాలనీగా అభివృద్ధి చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం లోని వివిధ విభాగాలు బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి పనిచేస్తున్నాయని అన్నారు. సిఎం నవీన్ పట్నాయక్‌తో బిల్‌గేట్స్ సమావేశమవుతారని అధికారులు వెల్లడించారు.

## స్లగింగ్ రాకెట్‌ను ఛేదించిన భారత నేవీ

### గుజరాత్ తీరంలో 3,300 కేజీల డ్రగ్స్ స్వాధీనం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:** భారత నౌకాదళం భారీ స్థాయిలో మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసు కుంది. నార్కొటిక్స్ కంట్రోల్ బ్యూరోతో ఈ సంయుక్త ఆపరేషన్‌ను నిర్వహించింది. అరే బియా సముద్రంలో భారీ అంతర్జాతీయ స్మగ్లింగ్ రాకెట్‌ను భారత నౌకాదళం ఛేదించింది. నార్కొ టిక్స్ కంట్రోల్ బ్యూరోతో జరిపిన సంయుక్త ఆపరేషన్‌లో భాగంగా 3,300 కేజీల మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకుంది. గుజరాత్ లోని పోర్‌బందర్ తీరంలో నౌక నుంచి వాటిని సీజ్ చేసింది.ఈ మధ్యకాలంలో ఈ స్థాయిలో డ్రగ్స్‌ను పట్టుకోవడం ఇదే తొలిసారని అధికా రులు పేర్కొన్నారు. నిన్న అనుమానా స్పదంగా భారత జలాల్లోకి ప్రవేశించిన ఒక చిన్నపాటి నౌకను గుర్తించిన అధికారులు వెంటనే దానిని ముట్టడించారు. దాని నుంచి 3089 కేజీల చరాస్, 158 కేజీల మెథామెఫ్తమైన్, 25 కేజీల మార్ఫిన్‌ను స్వాధీనం చేసుకున్నారు.ఐదుగురు వ్యక్తుల్ని అరెస్టు చేశారు. వారంతా పాకిస్థాన్ జాతీయులు.



# రష్యాకు ఉత్తర కొరియా ఆయుధాలు!

**సియోల్,ఫిబ్రవరి 28:** ఉత్తర కొరియా నుంచి భారీగా మందుగుండు,ఆయుధాలు రష్యాకు చేరుకొన్నట్లు సమాచారం. ఈ విషయాన్ని దక్షిణ కొరియా కూడా ధ్రువీకరిస్తోంది. ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యాకు అండగా ఉత్తరకొరియా అధినేత కిమ్ నిలబడ్డారు. తాజాగా ఈవిషయం మరోసారి రుజువైంది. గతే డాది జులై మొదలు కొని ప్యాంగ్యాంగ్ నుంచి దాదాపు 6,700 షిప్పింగ్ కంటైనర్లలో ఆయుధాలు, మందు గుండు సామాగ్రిని మాస్కోకు తరలించినట్లు తెలుస్తోంది.ఈ విషయాన్ని దక్షిణ కొరియా చెబుతుంది.ఆ దేశ మంత్రి షిన్ ఒన్ సిక్ ఇటీవల మీడియాతో మాట్లాడుతూ ఈ కంటైనర్లలో 30 లక్షలు 152 ఎంఎం శతఘ్ని గుండ్లను 5,00, 000 వరకు 122 ఎంఎం రౌండ్స్ గానీ తర లించి ఉండొచ్చని పేర్కొన్నారు.ముడి పదార్థాలు, విద్యుత్తు కొరత కారణంగా ఉత్తర కొరియాలో ఆయుధ కర్మాగారాలు సామర్థ్యంలో 30 శాతం మేరకు పనిచేస్తున్నాయి. కానీ, రష్యాకు తరలించే గుండ్లను మాత్రం ఏకంగా ఉత్పత్తి చేస్తున్నట్లు తెలిపారు. రానున్న కాలంలో ఉత్తర కొరియా మరో ఉపగ్రహాన్ని క్షక్ష్యలోకి చేర్చనున్నట్లు తెలుస్తోంది. దీనికి రష్యా పూర్తి స్థాయి సహకరిస్తోందని ఆరోపించారు. వైమానిక ఇతర పరికరాలు సాంకేతికతను కిమ్ సర్కారు అడుగుతోంది. మరోవైపు అమెరికా విదేశాంగ శాఖ లెక్కలు మాత్రం ఇంత కంటే అధికంగా ఉన్నాయి. గత సెప్టెంబర్ మొదలు కొని ఉత్తర కొరియా నుంచి దాదాపు 10 వేల కంటైనర్లలో ఆయుధాలు రష్యాకు సరఫరా అయినట్లు అవి చెబుతున్నాయి. దీనికి ప్రతిగా ప్యాంగ్యాంగ్‌కు 9,000 కంటైనర్లలో ఆహార పదార్థాలను మాస్కో సరఫరా చేసినట్లు తెలుస్తోంది. వీటితో ఆ దేశంలో ధరలను అదుపు చేసినట్లు సమా చారం. ఇటీవలే కిమ్–పుతిన్ స్నేహం మరోసారి ప్రపంచానికి తెలిసింది. వ్యక్తిగతంగా ఉత్తర కొరియా అధినేత వాహనాలంటే చాలా ఇష్టం. ఆయన వద్ద అత్యంత విలాసవంతమైన కార్లు చాలా ఉన్నాయి. సెప్టెంబర్‌లో రష్యా పర్యటనక వెళ్లిప్పుడు పుతిన్ కారు ఆరస్ సెనేట్ లిమోసి న్‌ను కిమ్ ఆసక్తిగా పరిశీలించారు. దీన్ని గమ నించి పుతిన్ ఆయన్ని కారులో ఎక్కించుకొని స్వయంగా డ్రైవ్ చేసినట్లు కథనాలు వెలువ డ్డాయి. ఆ తర్వాత అదేకారును ఆయన బహు మతిగా పంపారు. కిమ్ దగ్గర మెర్సిడెస్, రోల్స్ రాయిస్‌వంటి పలులగ్జరీకార్లు ఉన్నట్లు సమా చారం. వాస్తవానికి వీటిని ఉత్తర కొరియాకు ఎగుమతి చేయడంపై ఐరాసనిషేధం విధించింది. తాజాగా పుతిన్ కారు పంపడం సైతం ఆంక్షల ఉల్లంఘన కిందికే వస్తుందని అంటున్నారు.

# రాజీవ్ గాంధీ హత్యకేసు దోషి మృతి



**చెన్నై, ఫిబ్రవరి 28:** భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్యకేసులో జీవిత ఖైదు అనుభవించి విడుదలైన దోషి శాంతన్ గుండెపోటులో మృతి చెందాడు. మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ హత్యకేసులో జీవిత ఖైదును అనుభవించిన దోషుల్లో ఒకడైన శాంతన్ (55) మృతి చెందాడు. అనారోగ్యంతో తమిళనాడులోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అతడు బధవారం తెల్లవారు జామున గుండె పోటుతో ప్రాణాలు కోల్పోయాడు. శాంతన్ అలి యాస్ సుతేంద్రరాజా శ్రీలంకకు చెందిన వ్యక్తి. తిరుచిరాపల్లిలోని ప్రత్యేక శిబిరంలో ఉంటున్న అతడు లివర్ ఫెయిల్యూర్ కారణంగా రాజీవ్ గాంధీ ప్రభుత్వ ఆసుపత్రిలో చేరాడు. చికిత్స పొందుతూ గుండెపోటుతో అస్వస్థతకు గుర య్యాడు. శాంతన్‌ను కాపాడేందుకు వైద్యులు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. బుధ వారం అతను మృతి చెందినట్లు ప్రకటించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని శ్రీలంకకు తరలించేందుకు చట్టపరమైన ఏర్పాటు కొనసాగుతున్నట్లు తెలిపారు.1991 మే 21న తమిళనాడులో శ్రీ పెరుంబుదూరులో జరిగిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న రాజీవ్ గాంధీపై థాను అనే ఎల్‌టిటిఇ ఉగ్రవాది ఆత్మాహుతి దాడికి పాల్పడింది. ఆ దుర్ఘటనలో రాజీవ్ గాంధీతోపాటు 14 మంది మృత్యువాత పడిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ఏడుగురిని దోషు లుగా తేలుస్తూ కోర్టు మరణశిక్ష విధించింది. దోషుల్లో శాంతన్ కూడా ఒకడు. 2001లో పేరరివాళన్‌తోపాటు శాంతన్, మురగన్ మరణశిక్ష జీవిత ఖైదు తగ్గించింది. 2022లో శాంతన్‌ను సుప్రీం కోర్టు విడుదల చేసింది.

# మణిపూర్‌లో అదనపు ఎస్పీ కిడ్నాప్

## ఆయుధాలు వదిలి పోలీసుల నిరసన

**ఇంఫాల్,ఫిబ్రవరి 28:** మణిపూర్‌లో అదనపు ఎస్పీ అపహరణకు గురికావడంపై ఆ రాష్ట్ర పోలీసు కమాండోలు నిరసన తెలిపారు. బుధ వారం కొద్దిసేపు ఆయుధాలను విడిచిపెట్టి విధులకు హాజరయ్యారు. నిన్న పశ్చిమ ఇంఫాల్ లోని అదనపు ఎస్పీ అమిత్ సింగ్‌తోపాటు మరొకరిని అపరించుకుపోయారు.ఈ ఘటనలో ఆ ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం చోటు చేసు కుంది. ఏఎస్పీ అపహరణకు గురయ్యారనే సమాచారంతో అప్రమత్తమైన భద్రతా బలగా లను చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టి గంటల వ్యవధిలోనే ఆయన్ను విడిచినట్లు మణిపూర్ పోలీసులు ఓ ప్రకటనలో పేర్కొ న్నారు. దీనికినిరసనగా బుధవారం కమాండోలు ఆయుధాలను విడిచిపెట్టి నిరసన తెలిపారు. అంతకు ముందు వాహనం దొంగిలించారనే ఆరో పణలతో ఆరంభై టెంగోల్ గ్రూప్‌నకు చెందిన ఆరుగురు వ్యక్తులను ఏఎస్పీ అదుపులోకి తీసుకున్నారు. దీనిపై ఆగ్రహించిన వర్గం వారిని విడిచిపెట్టాలని డిమాండ్ చేస్తూ దాడికి పాల్పడినట్లు పోలీసులు వెల్లడించారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో పరిస్థితులు అదుపులో ఉన్నట్లు తెలిపారు. మరోవైపు ఎసీన స్థాయి అధికారి అపహరణకు గురికావడంపై రాష్ట్ర హోంశాఖ అప్రమత్తమైంది.
గత వారం రాష్ట్రంలో కుకీలు–మైతేయ్‌ల మధ్య వైరానికి కారణమైన పేరాను తొలగిస్తున్నట్లు మణిపూర్ హైకోర్టు ప్రకటించింది.మైతేయ్‌లకు రిజర్వేషన్లు ఇవ్వాలన్న అంశాన్ని పరిశీలించాలని గతేడాది మార్చి 27న కేంద్ర గిరిజనశాఖకు హైకోర్టు ప్రతిపాదన చేసింది. అయితే,వారికి రిజర్వేషన్లు ఇవ్వొద్దని, నాగా, కుకీ–జోమీ తెగ డిమాండ్ చేశాయి. దీనిపై ఇరు వర్గాల మధ్య ఘర్షణలు చోటు చేసుకున్నాయి.

# టెక్సాస్‌ను కముకున్న కార్చిచ్చు

## 60 కౌంటీల్లో విపత్తుగా ప్రకటన

**వాషింగ్టన్, ఫిబ్రవరి 28:** అమెరికాలో కారిచ్చులు విజృంభించాయి. టెక్సాస్ రాష్ట్రంలోని లక్షల ఎకరాల భూమిలోపచ్చదనాన్ని భస్మం చేశాయి. అమెరికా లోని టెక్సాస్ రాష్ట్రం దావాగ్నుల్లో చిక్కుకొంది.ఈ కార్చిచ్చులకు ఎండిపోయిన గడ్డి, గాలి తోడు కావడంతో చూస్తుండగానే రెండింత లయ్యాయి.వీటిల్లో పెద్దదాన్ని స్మోక్‌హౌస్ క్రీక్ ఫైర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ కార్చిచ్చు కాం ణంగా అక్కడి ప్రభుత్వం చాలా చిన్నచిన్న గ్రామాలను ఖాళీ చేయిస్తోంది. ఆ రాష్ట్ర గవర్నర్ గ్రెగ్ అబాట్ పరిస్థితిని సమీక్షించి 60 కౌటీల్లో విపత్తుగా ప్రకటించింది. దాదాపు 780 కిలోమీటర్ల పరిధితోని 2,00,000 ఎకరాల్లో ఉన్న వృక్షాలను ఈ అగ్నికీలలు దహించి వేశాయి. స్మోక్‌హౌస్ క్రీక్ ఫైర్ లక్షల ఎకరాలను, గ్రేప్‌వైన్ క్రీక్ ఫైర్ 30,000 ఎకరాలను,విండీ డ్యూసీ ఫైర్ 8,000 ఎకరాలు భస్మం చేశాయి. టెక్సాస్ ఏ అండ్ ఎం ఫారెస్ట్ సర్వీస్ ఈ కార్చిచ్చుకు కారణాలను మాత్రం వెల్లడించలేదు. రాష్ట్ర ఉత్తర భాగంలోని ఇరుగ్గా ఉండే ప్రాంతంలో ఈ అగ్ని వ్యాపిచడంతో తీవ్రత కూడా ఎక్కువగానే ఉంది. 'రాష్ట్ర ప్రజలు తమ కార్యక్రమాలను తగ్గించుకోవాలి. అప్రమత్తంగా ఉండాలి. ఆత్మీయులను రక్షించుకోవాలి' అని గవర్నర్ అబాట్ సూచించారు. వేర్వేరు ప్రాంతాల్లో కూడా మంటలు అంటుకొన్నట్లు తమకు సమాచారం వస్తోందని అధికారులు తెలిపారు. హెంప్‌హిల్, రాబర్ట్స్ కౌంటీ, కెనేడియన్‌టౌన్ నివాస ప్రాంతాల్లోకి కూడా మంటలు వ్యాపించాయి. అమెరికాలో దాదాపు 11మిలియన్ల మంది కార్చిచ్చు ముప్పునకు సమీపంలో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. జాతీయ రహదారులు పక్కన కూడా అగ్నికీలలు ఎగసి పడుతుండటంతో మూసివేశారు.

# దేశంలో ఒక్కరోజులో కరోనా కేసులు 181

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, ఫిబ్రవరి28:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొన సాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 181 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఒకరు మృతి. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50, 29,455కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44, 95,056మంది కోలు కోగా 914 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,485కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.




తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
29 గురువారం, ఫిబ్రవరి 2024


# వైసీపీలో చేరిన మాజీమంత్రి గొల్లపల్లి.

**మామిడికుదురు.ఫిబ్రవరి 28, ప్రభాతవార్త..**



మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు బుధవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్మోహన్ రెడ్డి గొల్లపల్లి సూర్యారావు ను పార్టీ కండువా వేసి సాదరంగా పార్టీలో ఆహ్వానించారు. 2019 లో రాజోలు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా గొల్లపల్లి పోటీ చేసి ఓటమి చెందారు. అనంతరం టిడిపి లోనే కొనసాగుతూ పార్టీ నిర్ణయం మేరకు అన్ని కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని పార్టీ క్యాడర్ కు అండగా నిలిచారు.టీడీపీ పార్టీ తరపున రాజోలు నియోజకవర్గం ఎమ్మెల్యే టిక్కెట్టు ఆశించి ఉన్న తరుణంలో రాజోలు టిక్కెట్ జనసేన పార్టీకి కేటాయించడంతో నిరాశకు లోనయ్యారు. కష్టకాలంలో పార్టీని అంటిపెట్టుకొని ఉన్న తనకు టికెట్టు ఇవ్వకుండా దూరం చేశారన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వైసీపీలో చేరారు.పార్టీని బలోపేతం చేసి రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం నడుచుకుంటానన్నారు.గొల్లపల్లి రాకతో వైసీపీ పార్టీకి మరింత బలం చేకూరుతుందని నియోజకవర్గ వైసిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.



## బ్యారేజ్ సమీపంలో డ్రెడ్జింగ్ బోట్లు తో ఇసుక

# అక్రమ తవ్వకాలు

- ప్రమాదంలో పడిన కాటన్ ఆనకట్ట
- డ్రెడ్జింగ్ తవ్వకాల ఆపాలంటూ గాయత్రి ర్యాంప్ వద్ద ఆందోళనకు దిగిన బోట్ కార్మికులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**





ఉభయ గోదావరి జిల్లాలను సస్యశ్యామలం చేస్తున్న వరదాయిని కాటన్ బ్యారేజి ప్రమాదం లో పడింది. బ్యారేజి కి అతి సమీపంలో ఇసుక దోపిడీ జరుగుతుంది. ఇసుక దోపిడీ ని అరికట్టాల్సిన ఇరిగేషన్ శాఖ అధికారులు, మైన్స్ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, సెబ్ లా అండ్ ఆర్డర్ పోలీసులు చూసి చూడనట్టు వ్యవహరించడంతో ఇసుక దోపిడిదారులు రెచ్చిపోతున్నారు. ధవలేశ్వరం కాటన్ బ్యారేజ్ కి సమీపంలో ఉన్న గాయత్రి ర్యాంపులో డ్రెడ్జింగ్ బోట్లుతో ఇసుక తవ్వకాలు ఏదేచితంగా సాగుతున్నాయి. రాత్రి పగలు అన్నది తేడా లేకుండా వందలాది డ్రెడ్జింగ్ బోట్లు తో తవ్వకాలు నిర్వహిస్తున్నారు. దీనితో మూడు వేల మంది బోటు కార్మికులు రోడ్ల పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. గాయత్రి ర్యాంపు వద్ద బోట్ కార్మికులు డ్రెడ్జింగ్ బోట్లు తో తవ్వకాలు నిలుపు వేయాలని కోరుతూ ఆందోళన నిర్వహించారు. ఆనకట్టకు మూడు కిలోమీటర్లు దూరం వరకు ఇసుకతవ్వకాలు నిర్వహించకూడదని నిబంధనలు ఉన్నప్పటికీ నిబంధనలు తుంగలో తొక్కి ఇసుక తవ్వకాలు బ్యారేజి కి అతి సమీపంలో నిర్వహించడం వలన కాటన్ బ్యారేజీ మునుగడ ప్రశ్నార్థకంగా మారిందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో వరదలు వస్తే బ్యారేజీ కొట్టుకుపోయే ప్రమాదం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా కళ్ళు తెరిసి అధికారులు ఇసుక తవ్వకాలు నిలిపివేయాలని కోరుతున్నారు. ఇసుక అక్రమ తవ్వకాలు ఆపేయాలని కోరుతూ ఆందోళన నిర్వహించిన కార్యక్రమంలో లేబర్ యూనియన్ నాయకులు ప్రెసిడెంట్ వెంకట్రావు, శ్రీను, సునీల్, అప్పన్న, పోతురాజు, ప్రసాద్, కిరణ్, వెంకటేశ్వరరావు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఓంకార నాదంతో మారుమ్రోగిన కోటి పార్థివలింగ మహా రుద్రాభిషేకం

-శ్రీ సదనం పీఠాధిపతి శ్రీ పర శివానంద భారతి స్వామీజీ, శ్రీచక్రపీఠం లోకనాథ్ శర్మ

-ఘనంగా మహా కాళేశ్వరుడు వారి కళ్యాణం

**జగ్గంపేట/గండేపల్లి ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త):**



జగ్గంపేట మండలం ఇర్రిపాకలో జ్యోతుల నెహ్రూ కుటుంబం ఆధ్వర్యంలో జరుగుతున్న కోటి పార్థివ మహా రుద్రాభిషేకం ప్రాంగణం ఓంకార నాదంతో, భక్తుల శివనామస్మరణలతో మారుమ్రోగుతుంది. విఘ్నేశ్వర పూజ, పరిషత్ పంచగవ్య ప్రాసన,గోపూజ, మహా వ్యాసము రుద్రాభిషేకము, బిల్వార్చన, కుంకుమార్చన, నారాయణ ఆవాహనం, వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జ్యోతుల నెహ్రూ మణి, జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి, తోట సర్వారాయుడు సునీత దంపతులు పీటలపై కూర్చుని మహా కాళేశ్వరుడు వారి కళ్యాణం నిర్వహించారు. ద్వాదశ జ్యోతిర్లింగాలకు పంచామృత అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుంటూరు శ్రీ సదనం పీఠాధిపతి శ్రీ పర శివానంద భారతి స్వామీజీ, అఖిలభారత విశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ చక్రపీఠం పీఠాధిపతులు వై లోకనాథ్ శర్మ మహా రుద్రాభిషేకంలో పాల్గొన్నారు. వేలాదిగా భక్తులు పాల్గొని తమ స్వహస్తాలతో కోటిపార్థివలింగాలకు అభిషేకం నిర్వహించారు. పులిహోర, చక్కర పొంగలి, దద్దోజనం ప్రసాదం భక్తులందరికీ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా స్వాములు మాట్లాడుతూ ఇటువంటి రుద్రాభిషేకం ఎప్పుడో పురాణాల్లో వింటమే తప్ప కనులారా చూసింది లేదని అటువంటి మహత్తర కార్యక్రమాన్ని ఈ ప్రాంతంలో నిర్వహిస్తున్న జ్యోతుల నెహ్రూకి ఆ శివుడే ఆయనకు తోడుగా ఈ మహా సంకల్పానికి నాంది పలికారని అన్నారు. జ్యోతి స్వరూపమే శివుడని ఆ శివ పరమాత్ముడే జ్యోతుల వారితో ఈ రుద్రాభిషేకం నిర్వహించుకుంటున్నారని ఈ కార్యక్రమం తర్వాత ఈ క్షేత్రం మరింత పవిత్రతకు నెలవు అయ్యి భక్తులకు కోరిన కోర్కెలు తీర్చే మహాక్షేత్రంగా మారుతుందని అన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వేలాదిగా భక్తులు వచ్చి స్వామివారిని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గంలో నాలుగు మండలాల నుంచి భక్తజనం పాల్గొన్నారు.



# వైసీపీలో చేరిన స్టాలిన్ బాబు..

**అంబాజీపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త..**

అంబాజీపేటకు చెందిన నేలపూడి స్టాలిన్ బాబు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో బుధవారం చేరారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్మోహన్ రెడ్డి స్టాలిన్ బాబుకు పార్టీ కండువాను వేసి సాదరంగా ఆహ్వానించారు. 2019లో పి.గన్నవరం నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందిననంతరం టిడిపికి రాజీనామా చేసిన స్టాలిన్ బాబు నాలుగున్నరేళ్లు స్థబ్దుగా ఉండిపోయారు. రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వైసీపీలో చేరడంతో పార్టీకి మరింత బలం చేకూరుతుందని నియోజకవర్గ వైసిపి నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# దేశం గర్వించ దగ్గ శాస్త్రవేత్త సీవీ రామన్..

## అంబాజీపేటలో జాతీయ సైన్స్ దినోత్సవం..

**అంబాజీపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త..**

1990లో నోబెల్ బహుమతి అందుకున్న మొట్టమొదటి భారత భౌతిక శాస్త్రవేత్త సీవీ రామన్ దేశం గర్వించదగ్గ శాస్త్రవేత్త అని హెచ్ఎం కదలి సాయిరామ్ అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా అంబాజీపేట,తొండవరం,గంగలకుర్రు అగ్రహారం జెడ్పీ హైస్కూలులో వైజ్ఞానిక ప్రదర్శలను ఉపాధ్యాయులు,విద్యార్థులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ 1986 నుంచి ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవంగా నిర్వహిస్తున్నామన్నారు. సైన్స్ దినోత్సవం సందర్భంగా ఆయా హైస్కూళ్లల్లో వినూత్న రీతిలో విద్యార్థులు కిరణ రేఖా చిత్రాలు, వ్యామగామి, సీవీ రామన్ చిత్రాలు, శిశు జననం, జీర్ణవ్యవస్థ,రక్త ప్రసరణ, ఆర్బిటాల్స్ మూలకాల ఆవర్తన పట్టిక తదితర ఆసక్తికర సైన్స్ చిత్రాలను వేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# వాలంటీర్ల సేవలు అమూల్యమైనవి.

**సీతానగరం ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

సంక్షేమ పథకాల అమలులో వాలంటీర్ల సేవలు అమూల్యమైనవి జక్కంపూడి రాజశ్రీ అన్నారు. మండలంలో రఘుదేవపురం, రాపాక, రఘుదేవపురం గ్రామాల్లో 59మంది వాలంటీర్లకు సన్మానం, సేవా పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా జక్కంపూడి రాజశ్రీ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వాలంటీర్లు వారధి వంటి వారని వీరి సేవలకు రాబోయే రోజుల్లో మరింత గుర్తింపు గౌరవం లభించబోతున్నాయని అన్నారు. సంక్షేమ పదకాలను నిబద్ధతతో పేదల వద్దకు తీసుకెళ్లడంతో పాటు దరకాస్తులు ప్రభుత్వానికి చేరవేయడం ద్వారా అర్హులను గుర్తించి సంక్షేమ పథకాలు కుల, మత, ప్రాంత అనే భావన లేకుండా చివరకు ఏ పార్టీ వారైనా అర్హతే ప్రామాణికంగా పథకాలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అని రాజశ్రీ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇందుగుమిల్లి చంద్రలీల, జడ్పీటీసీ చళ్ళమల్ల వెంకట లక్ష్మీ, కన్వీనర్ గంటా శ్రీను, పెదపాటి రమేష్ బాబు, గెద్దాడ త్రిమూర్తులు, కార్యదర్శి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్మీడియట్ విద్యార్థులకు ల్యాప్ టాప్లు పంపిణీ

## ఎమ్మెల్యే గొల్లపల్లి

**యానాం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

యానం నియోజకవర్గం యానాం లోని టంగుటూరు ప్రకాశం పంతులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రధమ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న 97 మంది విద్యార్థినీ, విద్యార్థులకు ఉచితంగా ల్యాప్ టాప్ లను యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పంపిణి చేశారు. స్థానిక కళాశాల ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ల్యాప్ టాప్ లు పంపిణీ చేశారు. పుదుచ్చేరి డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ద్వారా ఈ ల్యాప్ టాప్ లను ఏర్పాటు చేశారు. పంపిణీ అనంతరం ఎమ్మెల్యే గొల్లపల్లి మాట్లాడుతూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్న ఉద్దేశ్యం తో ప్రభుత్వం ల్యాప్ టాప్ లను అందిస్తున్నట్టు తెలిపారు. ఈ ల్యాప్ టాప్ లను విద్యార్థులు కేవలం విద్యాపరంగా వినియోగించుకొవాలి తప్ప , వేరే విధంగా వినియోగం చేయడం మంచిది కాదన్నారు. ఈ విషయంలో తల్లిదండ్రులు జాగ్రతలు వహించాలని కోరారు. విద్యార్థులు చదువు మీదే ద్రుష్టి సారించి ఉన్నతస్థాయికి ఎదగాలని కోరారు. త్వరలో జరగబోయే పరీక్షలకు అందరూ బాగా ప్రిపేర్ అయ్యి మంచి ఫలితాలు తీసుకురావాలన్నారు.పరీక్షలకు సమయం తుక్కువుగా ఉందని విద్యార్థులు సమయం వృధా చేయకుండా చదవాలని కోరారు.విద్యార్థినీ, విద్యార్థులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ పరిపాలనాధికారి ఆర్. మునుస్వామి, సర్వశిక్షా అభియాన్ అధికారి కమిడి ప్రభాకర్, కళాశాల ప్రిన్సిపాల్ కె.ఉమ, పిఈటీ పాలికి స్వామి, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



# ఉమ్మడి సభకు తరలి వెళ్లిన టిడిపి జనసేన శ్రేణులు

**జగ్గంపేట/గండేపల్లి ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త):**

తాడేపల్లిగూడెంలో జరుగుతున్న తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి సభకు జగ్గంపేట నియోజకవర్గం నుండి తెలుగుదేశం,జనసేన పార్టీ శ్రేణులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ పిలుపుమేరకు జగ్గంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా తరలి వెళ్తున్న వాహనాలకు మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, క్లస్టర్ ఇంచార్జ్ జీనుమణి బాబు జండా ఊపి ప్రారంభించారు. గండేపల్లి మండలం నుంచి బయలుదేరుతున్న వాహనాలన్నీ నియోజవర్గ ముఖద్వారం మురారి చేరుకుగా జగ్గంపేట నుండి బయలుదేరి వాహనాలు మురారి గ్రామంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శిలు కోర్పు లచ్చయ్య దొర, ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు, మురారి గ్రామ టిడిపి అధ్యక్షులు సుంకవిల్లి రాజు స్వాగతం పలికి అక్కడినుండి అన్ని వాహనాలు కలిసి తాడేపల్లిగూడెం బయలుదేరాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాడేపల్లిగూడెంలో జరిగే ఉమ్మడి సభకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ పిలుపుమేరకు నియోజవర్గంలోని నాలుగు మండలాల నుంచి 4,000 మంది తరలి వెళ్లడం జరుగుతుందని అన్నారు. వైసీపీ పాలనను అంతమొందించి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నేతృత్వంలో సంకీర్ణ ప్రభుత్వాన్ని తీసుకువచ్చి ప్రజాపాలనకు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కందుల చిట్టిబాబు, అడబాల భాస్కరరావు,తమటం వీరభద్రరావు, గోరజాల వెంకన్న దొర, బోండా శ్రీనుబాబు,తెలగ రెడ్డి భద్రరావు తదితరులు ఉన్నారు.



# శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయ ప్రతిష్ట

**కాకినాడ రూరల్, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త):**

రూరల్ మండలం తిమ్మాపురం గ్రామంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయ పున ప్రతిష్ట గ్రామ సర్పంచ్ బెజవాడ సత్యనారాయణ, ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా కాకినాడ రూరల్ శాసనసభ్యులు కురసాల కన్నబాబు, రూరల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ కురసాల సత్యనారాయణ, జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జ చలమలశెట్టి సునీల్, పాల్గొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ బందీల లచ్చారావు దుస్సాలువాతోఘన స్వాగతం పలికారు. ఉదయం నుండి ప్రత్యేక హెూమాలు నిర్వహించారు. ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ బెజవాడ సత్యనారాయణ మాట్లాడుతూ సుమారు 300 సంవత్సరాల చరిత్ర కరిగిన దేవాలయాన్ని పునర్నిర్మాణం స్థానిక ఎమ్మెల్యే కన్నబాబు కృషి ఫలితమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ల్యాండ్ లార్డ్ రావు రవి కిరణ్, వైసిపి నాయకులు పబ్బినీడి పాపారావు, తోటకూర శ్రీనివాస్ కోమల సత్యనారాయణ, కాళ్ల చంటి, బెజవాడ బ్రదర్స్, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి

## సీతాదేవి

**శంకవరం ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

విద్యార్థులు విద్యార్థి దశ నుండే శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని కడారి సీతాదేవి పేర్కొన్నారు. మండలంలోని కత్తిపూడి లో మాధురి విద్యాలయంలో జాతీయ సైన్స్ దినోత్సవ పురస్కరించుకొని విద్యార్థులు సైన్స్ ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన శాస్త్రీయ ఆవిష్కరణలను ఆమె తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పరిశీలించారు అనంతరం సీతాదేవి మాట్లాడుతూవిద్యార్థి దశ నుంచే ప్రయోగాలు చేయటం వలన శాస్త్ర సాంకేతిక రంగంపై అవగాహన కలుగుతుందన్నారువిద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అభిరుచిని పెంపొందించుకోవాలన్నారు. మీలో నుండి మరొక సీవీ రామన్ తయారు కావాలన్నారు.విద్యార్థులు చేసిన ప్రయోగాలు వివరించిన తీరుపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు . మానవ మూత్రపిండాలు నిర్మాణం న్యూటన్ క్రాడిల్ వంటి ప్రదర్శనలు అందర్నీ ఆసక్తిపరిచాయి .ముందుగా సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేశారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పి .మమత పాఠశాల ఇంచార్జ్ ఆదినారాయణ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీ చైతన్య స్కూల్ లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు..

**యానం ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:**

కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం సుంకరపాలెం మరియు యానాం శ్రీ చైతన్య స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ డివివి విజయలక్ష్మి గిరిధర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఉత్తరాంధ్ర ఎగ్జిక్యూటివ్ ఏజీఎం ఎం.వి సురేష్, కాకినాడ రీజనల్ ఇన్చార్జ్ పి గోపీనాథ్, ప్రభుత్వ ఆసుపత్రి డిప్యూటీ డైరెక్టర్ రవిశంకర్ హాజరయ్యారు.ప్రభుత్వ ఆసుపత్రి డిప్యూటీ డైరెక్టర్ రవిశంకర్ విద్యార్థుల ప్రదర్శనలు ఎంతో అద్భుతంగా ఉన్నాయని సర్ సివి రామన్ పొందిన నోబెల్ బహుమతి రామన్ ఎఫెక్ట్ ని గురించి వివరిస్తూ సివి రామన్ అంత గొప్పవారు కావాలని విద్యార్థులకు సూచించారు.విజ్ఞానం అనేది కేవలం తరగతి గదులలో పాఠ్యాంశాలు బట్టిపట్టడం పరీక్షలు రాయడం మాత్రమే కాదని ప్రతి విద్యార్థి శృజనాత్మకతతో కూడిన శాస్త్రీయ ఆలోచనలను పెంపొందించుకోవాలని అలా పెంపొందించుకున్న వారిలో సర్ సి.వి రామన్,ఆల్బర్ట్ ఐనస్టీన్,ఐజాక్ న్యూటన్ అలెగ్జాండర్ ఫ్లెయింగ్ లాంటి ఎందరో శాస్త్రవేత్తలు మనకు మార్గదర్శకులై ఉన్నారని వారిని ఆదర్శంగా తీసుకుంటూ శాస్త్రీయ విజ్ఞాన పరికిని పెంచుకుంటూ ఇటువంటి ప్రయోగాలు ప్రదర్శనలు మరెన్నో చేయాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ పాఠశాల నుంచి భవిష్యత్తులో చాలామంది శాస్త్రవేత్తలుగా తయారు కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. చాలా మంది సైన్స్ టీచర్లకు కూడా సాధ్యం కానీ ఆవర్తన పట్టిక అనబడే పిరియాడిక్ టేబుల్ లో ఉండే 118 హైడ్రోజన్ హీలియం వంటి మూలకాల పేర్లు తమ శ్రీ చైతన్యలో ఎల్ కే జి చదువుతున్న వెంటపల్లి మహిమా బాయి మూడున్నర సంవత్సరం విద్యార్థిని చేత అనర్గళంగా చెప్పించి విద్యార్థులను మరియు సందర్శకులను ఆశ్చర్యచకితులను చేశారు. ఈ కార్యక్రమాన్ని ఇంత అద్భుతంగా నిర్వహించిన సైన్స్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరిని ఆర్ ఐ పి గోపీనాథ్, ప్రిన్సిపల్ డి వి విజయలక్ష్మి గిరిధర్ అభినందించారు.విజేతలకు మేమొంట్ లు గోల్డ్ మెడల్స్ అందించారు.



# రండి కదలి రండి.. మరో చరిత్ర లిఖిద్దాం..

## -300 కార్లు,100 బస్సులలో తాడేపల్లి గూడెం సభకు జనసేన, టిడిపి బత్తుల సైన్యం

## -రాజానగరం నియోజకవర్గం జనసేన టిడిపి అసెంబ్లీ అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త):**

వైసిపి విముక్త ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా అవినీతి, అరాచక, రాక్షస పాలనకు చరమగీతం పాడే విధంగా బహిరంగ సభను విజయవంతం చేయడంలో భాగంగా రాజానగరం నియోజకవర్గం నుండి జనసేన తెలుగుదేశం పార్టీల అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో వేలాదిగా జనసేన, టిడిపి నాయకులు జనసైనికులు, కార్యకర్తలు 300 కార్లు, 100 బస్సులలో తాడేపల్లి గూడెం తరలివెళ్లారు.కలిసి సాగుదాం..విజయాన్ని లిఖిద్దాం..అంటూ ర్యాలీ కి జనసేన పార్టీ ఇన్చార్జి బత్తుల బలరామకృష్ణ, టిడిపి ఇన్చార్జి బొడ్డు వెంకట రమణ చౌదరి జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా టైలర్స్ డే..

**అంబాజీపేట,ఫిబ్రవరి 28, ప్రభాతవార్త..**

దర్జీల దినోత్సవంను అంబాజీపేటలో బుధవారం ఘనంగా నిర్వహించారు. అంబాజీపేటలో స్థానిక టైలర్స్ అధ్యక్షుడు మట్టపర్తి రాంబాబు ఆధ్వర్యంలో కుట్టుమిషన్ రుపకర్త విలియమ్ హెూ చిత్రపటానికి పలువురు టైలర్లు పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. తొలుత టైలర్స్ పతాకంను ఎగురవేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుట్టు మిషన్ ద్వారా ఎంతోమందికి జీవనోపాధి లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో క్రాంతి టైలర్, వుర్రింక దుర్గారావు, నాగేంద్ర, వెళ్ల రాజు,సూరిబాబు, రాము తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు వైఎస్ఆర్ సున్నా వడ్డీ పంట రుణాలు..

**అంబాజీపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త..**

వైఎస్సార్ రైతు భరోసా కింద ప్రభుత్వం అందించే పెట్టుబడి సాయం రైతులకు ఎంతో ప్రయోజనకరమని మండల వ్యవసాయ అధికారి సిహెచ్ డి విజయ్ కుమార్ అన్నారు.2021-22 రబీ సీజన్, 2022 ఖరీఫ్ సీజన్కు సంబంధించి సున్నాబట్టి రైతు విడుదల చేసినట్లు తెలిపారు. బ్యాంకుల నుంచి పంట రుణాలు తీసుకొని గడువులోపు చెల్లించిన రైతులకు 4 శాతం వడ్డీ రాయితీ వర్తింస్తుందన్నారు. అంబాజీపేట మండలానికి సంబంధించి 2021 22 రబీలో 803 మంది రైతులు రూ.12.74 లక్షలు, 2022 ఖరీఫ్ 270 మంది రైతులకు, రూ.5.35 లక్షలు రాయితీని ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్రెడ్డి క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బటన్ నొక్కి రైతుల బ్యాంకు ఖాతాలకు నగదు విడుల చేసారన్నారు.

# బిసిసి భట్లపాలేంలో సైన్స్ డే సెలబ్రేషన్స్.

**అమలాపురం రూరల్ ప్రభతవార్త ఫిబ్రవరి 28**

అమలాపురం మండలం భట్లపాలెం బిబిసి ఇంజినీరింగ్ కళాశాలలో బుదవారం సైన్స్ డే పురస్కరించుకుని పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక సిబ్బంది ఆధ్వర్యంలో విద్యార్థులు సుమారు 12 విన్నుతామైన ప్రాజెక్ట్స్ తయారు చేసారు వీటిలో మొదటి ప్రైజ్ పొందిన ప్రాజెక్ట్ హౌస్ ఆటోమేషన్ యాప్ డెవలప్మెంట్ చిన్న వయసు లోనే ఉన్నతమైన ఆలోచన యాప్ ద్వారా విద్యుత్ ను ఆదా ఇంటికి సెన్సార్ అమర్చి సెన్సార్ నెంబర్ యాప్ కు అనుసంధానం చేయడంద్వారా మొత్తం ఇంటి యొక్క పవర్ ను ఆఫ్ చేయడం ఆన్ చేయడం మొబైల్ ఫోన్ ఆపరేట్ చేసుకోవచ్చు దీని ద్వారా పవర్ ను ఆదా చేసుకోవచ్చు ముఖ్యంగా లాడ్జిస్, వసతి గృహాలు హాస్టల్స్ కు ఎంతో ఉపయోగం గా ఉంటుంది చాలామంది రూమ్స్ లో పవర్ ఆఫ్ చేయకుండా వెళ్ళిపోతుంటారు అలాంటి సమయాల్లో ఈ యాప్ చాలా ఉపయోగకరంగా ఉంటుంది.దీనిని సి హెచ్ శ్రీహరి తయారు చేసారు అలానే రహదారి ప్రమాదాలు ఎక్కువ అవుతున్న ఈ రోజుల్లో ప్రధాన కారణం మద్యం సేవించి వాహనాలు నడపడం అనేది గుర్తించి ఒక ప్రత్యేక పరికరం (ఆల్కహాల్ డిటేక్టర్ ) తయారు చేసారు దీనిని బైక్ హ్యాండిల్ బార్ కి అమర్చడం ద్వారా ఆల్కహాల్ డిటేక్టర్ ఎవరైనా ఆల్కహాల్ సేవించి బైక్ నడపడానికి ప్రయత్నిస్తే ఇంజిన్ స్టార్ట్ అవ్వకుండా సిగ్నల్ ఇస్తుంది ఆల్కహాల్ వాసనను కనిపెట్టి బండి స్టార్ట్ కాకుండా చేస్తుంది ఈ సెన్సార్ పరికరం ను వి.జస్వంత్ అనే విద్యర్థి తయారు చేసాడు ఈ సందర్భంగా విద్యార్థులు ను కళాశాల ప్రిన్సిపాల్ జేవిజే రామరావు ఏఓ జక్కం కృష్ణారావు వివిధ విభాగ అధిపతులు అభినందనలు తెలియచేసారు






**పాస్‌పోర్ట్ పోయినది**

ది.07-02-2024 న బాలాజీ చెరువు సెంటర్ నందు కాకినాడ వాస్తవ్యులు లంక వెన్నెలకు చెందిన పాస్‌పోర్ట్ పోయినది. పాస్‌పోర్ట్ నెంబర్ S0959707 దొరికిన వారు ఈ క్రింది ఫోన్ నెంబరుకు తెలియజేయగలరు.

సెల్ నెంబర్:

94903 50720, 8297221129.


Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# జాబ్ మేళా..యువతకు వరం కావాలి

- నైపుణ్యం కల్పించి
- ఉద్యోగ భద్రత కల్పించండి:
- ప్రాంతీయ 'మెగా జాబ్' మేళాలో ఎంపీ భరత్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

జాబ్ మేళా అనగానే నిరుద్యోగు లకు వరం కావాలే కానీ, వారి ఆశలపై నీళ్ళు చల్లేలా ఉండకూడదని రాజమండ్రి ఎంపీ, మార్గాని భరత్ రామ్ అన్నారు. బుధవారం నగరంలోని వీఎల్ పురం, మార్గాని ఎస్టేట్స్ లో ప్రాంతీయ 'మెగా జాబ్ మేళా'ను ఎంపీ భరత్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ సభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. జాబ్ మేళా ఒక ప్రహసనంగా కాకుండా, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేదిగా, వారి జీవితానికి ఒక భరోసా కల్పించేదిగా ఉండాలన్నారు. జాబ్ మేళా నిర్వహించడం. అభ్యర్థులను ఎంపిక చేసుకుని వారి పెర్ఫార్మెన్స్ బాగుండలేదనే అసంతృప్తితో ఒకటీ రెండు నెలలకే తొలగించడం కాకుండా , నైపుణ్యం కల్పించి స్థిరపడెలా బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. ఎంపిక చేసుకునే ముందే అభ్యర్థులకు కంపెనీ నిబంధనలు తెలియజేయడంతో పాటు, వారికి లాకింగ్ పీరియడ్ ఆరు నెలలు ఉండాలని సూచించారు. తగు శిక్షణ ఇచ్చి, ఉద్యోగ భద్రత కల్పిస్తే.. జాబ్ మేళా నిర్వహణకు ఒక సార్థకత ఏర్పడుతుందని ఎంపీ భరత్ అభిప్రాయపడ్డారు. ఈ జాబ్ మేళాకు ఒక్క తూర్పు గోదావరి జిల్లా నుంచే కాకుండా కాకినాడ, కోనసీమ, ఏలూరు తదితర జిల్లాల నుండి విశేష సంఖ్యలో నిరుద్యోగ యువతీ యువకులు హాజరయ్యారు. కార్యక్రమంలో రుడా ఛైర్మన్ రౌతు సూర్య ప్రకాశరావు, స్థానిక నాయకులు డాక్టర్ గూడూరి శ్రీనివాస్, అడపా శ్రీహరి, ట్రైనీ డిప్యూటీ కలక్టర్ పీ. సువర్ణ, డీఆర్డీఏ పీడీ ఎస్వీవీఎస్ మూర్తి, ఎంప్లాయ్మెంట్ ఆఫీసర్ కే హరిశ్చంద్ర ప్రసాద్, డీఐసీ జీఎం బీ వెంకటేశ్వరరావు, ఏపీఎస్ఎస్డీసీ ఈడీ కే దినేష్ కుమార్, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ఎమ్ . కొండల రావు, ప్లేస్మెంట్ మేనేజర్ కిరణ్ బొబ్బిలి, తూర్పు, పశ్చిమ, కాకినాడ, కోనసీమ, ఏలూరు, జేడీఎం జిల్లాల స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్స్ ఎం కొండలరావు, ఏ కృష్ణారెడ్డి, డీ హరిశేషు, పీ లక్ష్మణరావు, జీ సుధాకర్, పీ కిరణ్ కుమార్, స్థానిక ప్రజా ప్రతినిధి రావిపాటి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా టైలర్స్ డే.

**గండేపల్లి ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం మురారి లో ఘనంగా టైలర్స్ డే కార్యక్రమాన్ని టైలర్స్ జరుపుకున్నారు. టైలర్స్ డే జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు వంకా సత్యనారాయణ మాట్లాడుతూ కుట్టుమిషన్ను కనిపెట్టిన 'విలియన్స్ హౌ'కు ఘన నివాళి అర్పించారు. ప్రపంచంలోనే అనేక మందికి జీవనోపాధి, బ్రతుకుతెరువు కల్పించిన విలియన్స్ హౌను కొనియాడారు, 1982 లో శ్రీ వెంకటేశ్వర టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కింద మురారి గ్రామంలో ఒక యూనియన్ గా ఏర్పడి ఈ టైలర్స్ డే ఘనంగా జరుపుకుంటామని ఈ రోజున స్కూల్ విద్యార్థులకు పుస్తకాలు , తదితర వస్తువులను విద్యార్థులకు అందించడం జరిగిందని తెలిపారు. అనంతరం టైలర్స్ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు ఉప్పనపల్లి ధర్మరాజు, గిడుతూరి వెంకటేశ్వరరావు ఆలేటి కృష్ణ కోట దుర్గారావు అయినవిల్లి సాంబశివ గుదే సాయి,మహిళా టైలర్స్, ఇతర గ్రామాల నుంచి వచ్చిన టైలర్స్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా దర్జీల దినోత్సవం.

**మామిడికుదురు. ఫిబ్రవరి 28 ప్రభాతవార్త.**

మామిడికుదురు మదర్ థెరిస్సా ప్రైమరీ టైలర్స్ కోఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని దర్జీలు టైలర్స్ డే ను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక గేటు సెంటర్లో ఉన్న కుట్టు మిషన్ సృష్టికర్త విలియమ్స్ హౌ విగ్రహానికి సర్పంచ్ గౌస్ మొహిద్దీన్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండల టైలర్స్ సంఘం అధ్యక్షుడు యింటి గణపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడుతూ టైలర్స్ కు 50 సం. లకే పింఛను సదుపాయం కల్పించాలని,షాపుల నిర్వాహణకు ఉచిత కరెంటు,ఇల్లు లేని నిరుపేద టైలర్లకు ఇంటి స్థలం, సబ్సిడీ ద్వారా బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో యింటి వెంకటనారాయణ,చుట్టుగుల్ల కిషోర్,వాసంశెట్టి శంకర్రావు,చెల్లింగి నాగరాజు,ఉండ్రు శ్రీను,గోనమండ వెంకటేశ్వరరావు,తోట దుర్గాప్రసాద్,బత్తుల సాగర్,బల్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# దేశ గమనానన్ని మార్చిన మహనీయుడు అంబేద్కర్

## ఎంపీ గీత

**యు.కొత్తపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :**

భారతదేశ దిశ, దశను గమనాన్ని మార్చిన మహనీయుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కరేనని పిఠాపురం ఎమ్మెల్యే పెండెం దొరబాబు, కాకినాడ ఎంపీ, పిఠాపురం నియోజకవర్గం వైఎస్సార్ సీపీ ఇన్చార్జి వంగా గీతా విశ్వనాథ్ అన్నారు. మండల్ కేంద్రం కొత్తపల్లిలో బుధవారం అంబేద్కర్ విగ్రహా పునః ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ గీత మాట్లాడుతూ అంబేద్కర్ మహాశయుడు తన జీవిత ప్రారంభ రోజులలో విద్యకు వసతులు, సౌకర్యాలు లేవన్నారు. దాదాపు శూన్యం నుండి తన మేధాశక్తితో ప్రపంచ మేధావిగా తన వెలుగు రేఖలు ప్రసరింప చేశారన్నారు. దేశం యావత్తు ఆయన సిద్ధాంతాలను భావజాలాన్ని అలవర్చుకుని దేశ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ముఖ్యంగా దేశం అన్ని రకాలుగా అభివృద్ధి చెందడానికి రాజ్యాంగ రచన ద్వారా ఆయన వేసిన పునాది, బాటలే ప్రధాన కారణమన్నారు కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు మాదిరెడ్డి దొరబాబు, చెట్టు బత్తిని సురేష్ కుమార్, ఎస్సీ, ఎస్టీ డివిజన్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు బండి దావీదు, వైయస్సార్ సిపి మండల అధ్యక్షుడు ఆనాల సుదర్శన్, వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి రావు చిన్నారావు, వైయస్సార్ సిపి నాయకులు ప్రముఖ సైకాలజిస్ట్ వడిశెట్టి నారాయణరెడ్డి, మండల వ్యవసాయ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల బాబులు, సానా నాగు, గవర నాగేశ్వరరావు, కొత్తపల్లి అంబేద్కర్ యూత్, పలువురు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.



# జగనన్నను సిఎం..నరసింహంను ఎమ్మెల్యే చేద్దాం..

- అభివృద్ధి ప్రదాతలకు పట్టం కడదాం
- మాజీ మంత్రి తోట నరసింహం సతీమణి వాణి

**కిర్లంపూడి/గండేపల్లి ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త):**

రాష్ట్రాన్ని అన్ని రంగాలలోనూ అభివృద్ధి చేస్తున్న ప్రజా నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరొకసారి ముఖ్యమంత్రి గా, జగ్గంపేట ఎమ్మెల్యేగా తోట నరసింహను గెలిపించుకుని హ్యాట్రిక్ సాధించేందుకు,ఎంపి గా సునిల్ ను గెలిపించుకునేందుకు ఫ్యాన్ కు రెండు ఓట్లు వేయాలని తోట నరసింహం సతీమణి వాణి అన్నారు. తోట నరసింహం సతీమణి వాణి (సరస్వతి) జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తోట రాంజీ సతీమణి శ్రీనిధి కిర్లంపూడి మండలం సింహాద్రిపురం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. యువకులు, మహిళలు



అధికసంఖ్యలో పాల్గొని ఇంటింటా జగనన్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. దీంతో నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులలో ఉత్సాహం నెలకొంది. ఈకార్యక్రమంలో జగ్గంపేట, కిర్లంపూడి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అధిక సంఖ్యలో మహిళలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




# వైజ్ఞానిక ప్రదర్శనలకు వేదిక గా వాగ్దేవి స్కూల్

**అమలాపురం టౌన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

విద్యార్థుల భవిష్యత్ కు వైజ్ఞానిక ప్రదర్శనలు వేదిక గా నిలచి భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యంగా వైజ్ఞానిక ప్రదర్శనలు కృషి చేస్తున్నాయని, తద్వారా విద్యార్థి దశలోనే వారి సృజనాత్మకతకు పదునుపెట్టేలా విజ్ఞానంపై అవగాహన కల్పిస్తూ కొత్త ఆవిష్కరణలు చేసేలాఉన్నాయని డిఇఓ ఏం.కమలకుమారి అన్నారు. అమలాపురం వడ్డిగూడెం వాగ్దేవిస్కూల్లో భుధవారం విద్యార్థులు నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనకు ముఖ్య అతిథిగా వచ్చిన కమలకుమారి మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శన వేదికగా నిలుస్తాయని అన్నారు. చిన్న పిల్లలు అయినా



గొప్ప ఆలోచనలతో తమ ఆవిష్కరణలను ప్రపంచానికి చాటి చెప్పడానికి ప్రదర్శనలలో పాల్గొన్నారని విద్యార్థులను ప్రశంసించారు. ఆవిష్కరణలు అనేవి ప్రజల సమస్యలు, అవసరాలు తీర్చేవిగా ఉండాలని అప్పుడే గుర్తింపు వస్తుందన్నారు. విద్యార్థుల తమ ఆలోచనలకు మరింత పదును పెట్టాలని ప్రజల సమస్యల పరిష్కారానికి సులువైన యాంత్రిక పరికరాలు ఉపయోగపడే విధంగా ఆవిష్కరణలు చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం వాగ్దేవి విద్యార్థులు రూపొందించిన 600 ప్రదర్శనలను ఆమె తిలకించారు. ఈ ప్రదర్శనలలో అందరినీ ఆకట్టుకునేలా చేసే వివిధ పరికరాలని తయారు చేసిన 7, 8వ తరగతుల చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఏంఈఓలు జి.సూర్యప్రకాశం, బొజ్జా రమణశ్రీ, ప్రిన్సిపాల్ శ్రీరామచంద్రమూర్తి ఉపాధ్యాయులు కె. కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ధర్మాన్ని పరిరక్షించాలి

- ఆలయాల అభివృద్ధికీ కోటి 50 లక్షలు సాయం
- కంబాల శ్రీనివాసును మర్యాదపూర్వకంగా కలిసిన చిలుకూరి రామ్ కుమార్

**గోకవరం ఫిబ్రవరి 28 ప్రభాత వార్త**

గోకవరం మండలంతో పాటు చుట్టుపక్కల ఉన్న ఆలయాలను అభివృద్ధి చేసే విధంగా అన్ని రకాల కార్యక్రమాలు చేస్తున్నామని, దీనికి సంబంధించి సహాయం చేయడం జరుగుతుందని కంబాల శ్రీనివాసరావు అన్నారు. సీఎండీ కె ఎస్ పీ వి పిన్స్ లే అవుట్ ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ప్రత్యేకంగా మాట్లాడారు. ఇప్పటికే వివిధ ఆలయాలకు సంబంధించి సుమారు కోటి 50 లక్షల రూపాయల వరకు ఖర్చు చేసినట్లు చెప్పారు. ఇందులో గోకవరం సత్యనారాయణ స్వామి వారి ఆలయానికి , దేవీచౌక్ లోని దుర్గ అమ్మవారి ఆలయానికి . అలాగే చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న ఆలయాల అభివృద్ధికి తన వంతు సహాయం చేస్తున్నట్లు చెప్పారు. స్వాతంత్రం రాకముందు నుండి హిందూ ధర్మం పై జరిగిన దాడి ఇటీవల కాలంలో మీడియా మధ్యమాలలో చూడటం జరిగిందని,ఆ దాడులను చుసిన తరువాత చాలా బాధ కలిగి హిందూ ధర్మ పరిరక్షణ కోసం కొన్ని కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని,హిందూ ధర్మాన్ని పరిరక్షించే పార్టీ బిజెపి పార్టీ అని నా పూర్తి మద్దతు బిజెపికే ఉంటుందని,దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, దేశ హోం శాఖ మంత్రి అమిత్ షా,ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ లు మనం హిందువులమని చెప్పుకోనేలాగా చేసిన వాళ్ళలని,వీరే లేకపోతే మన దేశం ఎప్పుడో ఇస్లాం దేశంగా మారిపోయి ఉండేదనన్నారు. రాముడు అయినా ఏసుప్రభు అయినా అల్లా అయినా నేను భగవంతుడు గానే అంగీకరిస్తానని,నేను కూడా నా పూజ మందిరం లో కొలుస్తానని,మతం వేరు భగవంతుడు వేరని,మతాన్ని ఆసరా తీసుకోని హిందూ మతం పై భగవంతుడు పేరును ఉపయోగించుకొని దాడి జరుగుతుందో దానికి పూర్తిగా వ్యతిరేకినని,ఈ దేశం రాముడిది ఈ దేశం హిందువులది అభిప్రాయం తో పోరాటం చేస్తున్నట్లు,హిందూ పరిరక్షణ కోసం ఎటువంటి త్యాగానికైనా సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. గత కొంతకాలంగాహిందూ దేవాలయాల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళుతున్నట్లు,ఇప్పటికే 50 గ్రామాలలో సుమారుగా రెండు కోట్ల యాభై లక్షలు రూపాయలు దేవాలయ అభివృద్ధి కోసం పనులు చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే రోజులలో కొన్ని హిందూ ధర్మ పరిరక్షణ సంస్థలతో కలిసి ఢిల్లీ లో పర్యటన ఉందని,పాకిస్తాన్ నుంచి వచ్చినా హిందువులు మన దేశానికి వచ్చి ఆశ్రయం పొందుతున్నారో,డిల్లీ లో ఒక ప్రదేశం లో ఉన్నట్లు,అక్కడ వాళ్ళు చాలా దుర్భరమైన స్థితిలో ఉన్నట్లు,పాకిస్తాన్ లో ఉండే మన హిందువుల అమ్మాయిలను హింసించడం వంటి కార్యక్రమాలు చేశారని, అక్కడ నుంచి వాళ్ళు ఆరు, ఏడు సంవత్సరాలగా కష్టపడి దాచుకున్న డబ్బులతో ఏదో విధంగా భారతదేశంలోకి చేరుకున్న వాళ్ళని ఢిల్లీలో ఆదర్శ్ నగర్ పరిసర ప్రాంతాలలో ప్రస్తుతానికి నివాసం ఉంటున్నారని, వాళ్లకు భరోసా ను అందించడానికి,అదేవిధంగా నిధులు కూడా ఇవ్వడానికి ఢిల్లీ వెళుతున్నట్లు తెలిపారు. స్వాతంత్రం వచ్చిన తరువాత హిందువులు పూజలు చేసుకోవాలంటే ప్రక్క మతం వాళ్ళ యొక్క నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తీసుకోవాల్సిందిగా చట్టాల రూపొందించారని,అదేవిధంగా ఒక వర్ఫ్ బోర్డ్ చట్టం కూడా తీసుకోని వచ్చి హిందువులకు కష్టం కలిగించారనన్నారు. ఇలాంటి దారుణాలు జరగకుండా ఉండాలంటే బిజెపి ప్రభుత్వం ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కో కన్వీనర్ జయశ్రీ,జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టా మంగరాజు,మండల అధ్యక్షులు సత్తి వెంకట రెడ్డి, మండల ఉపాధ్యక్షులు బత్తుల వెంకన్న బాబు,మండల ప్రధాన కార్యదర్శి ఇనకోటి బాపన్న దొర, ఉంగరాల ఆది విష్ణు తదితరులు పాల్గొన్నారు.



# జెండా సభకు భారీగా జనసైనికులు

**అమలాపురం,పిబ్రవరి28,ప్రభాతవార్త.**

జనసేన,తెలుగుదేశం పార్టీల ఉమ్మడి బహిరంగ సభ కోసం ఛలో తాడేపల్లిగూడెం అంటూ అమలాపురం నియోజకవర్గం నుండి డి.యం.ఆర్ శేఖర్ ఆధ్వర్యంలో సుమారు 100 కార్లు, 8 బస్సులతో భారీ జనం తరలివెళ్లారు. ముందుగా యువతతో జనసేన పార్టీ కార్యాలయం నుండి బైక్ ర్యాలీ గా మొదలు పెట్టి అమలాపురం పట్టణం అంతా ప్రచారం చేస్తూ ముందుకు సాగారు. వీర మహిళల కు ప్రత్యేక ఏర్పాట్లు చేసి,ఎక్కడా కార్యకర్తలకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేశారు. రానున్న ఎన్నికల్లో ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటుకు చంద్రబాబు,పవన్ లు చేస్తున్న పోరాటంలో సైనికుల్లా పనిచేయడానికి సంసిద్దంగా ఉన్నామని ఈ సందర్భంగా డి.యం.ఆర్ శేఖర్ వెల్లడించారు. జనసేన పార్టీ జెండా ను ఊపి ర్యాలీ ప్రారంభించారు. అలాగే పవన్ కల్యాణ్ కి మద్దతుగా నినాదాలు చేశారు. అలాగే టిడిపి లో మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అద్వర్యంలోను,జనసేన లోని మరోవర్గం ఇన్ ఛార్జ్ శెట్టిబత్తుల రాజబాబు ఆద్వర్యంలోను కార్యకర్తలు భారీ గా తరలివెళ్లారు.



# లీఫ్ సంవత్సరం లో పుట్టినరోజు వేడుకలు

**అమలాపురం, ఫిబ్రవరి28, ప్రభాతవార్త**

ఆ బాలిక చదివేది ఇంటర్, వయస్సు పదహారేళళ్ళు. అయితే ఆమెకు పుట్టిన రోజులు మాత్రం నాలుగంటే నాలుగే వచ్చాయి. అమలాపురం కి చెందిన పొట్టుపోతు నాగ సత్య వెంకట లక్ష్మి (లక్ష్మీ)లీప్ సంవత్సరం లో పుట్టింది. దీంతో నాలుగేళ్ళ కోసారి వచ్చే లీఫ్ సంవత్సరం లో పుట్టినరోజు వేడుకలు చేసుకునేందుకు అవకాశం వస్తోంది. ఆ వేడుకకోసం నాలుగేళ్ళ పాటు ఎదురు చూస్తూంటోంది లక్ష్మీ. ఆ సంతోషం కోసం తల్లిదండ్రులు,బంధు మిత్రుల ఆత్రుత గావుంటారు. ఈ ఏడాది మరళా అవకాశం వచ్చింది. రేపు పిబ్రవరి29 కావడంతో ఘనంగా నే ఈ వేడుకలు జరుపుకుంటున్నామని ఆ బాలిక తండ్రి నాగు తెలిపారు.



# ఘనంగా అంతర్జాతీయ వికలాంగదినోత్సవం..

## ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గొల్లపల్లి

**యానం ఫిబ్రవరి 29, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానాం దివ్యాంగుల సంక్షేమానికి వారికి ప్రభుత్వపరంగా అమలుచేసే పథకాలను సక్రమంగా అమలు చేయడానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్అశోక్ పేర్కొన్నారు. బుధవారం సోషల్వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో స్థానిక ఆడిటోరియంలో జరిగిన అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవానికి ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గ పరిధిలో వివిధ శారీరక, మానసిక తదితర వైకల్యాలతో బాధపడే దివ్యాంగులు ఎక్కువగా ఉన్నారని వారు సాధారణ విద్యార్థులతో సమానంగా అన్ని రంగాల్లోను అభివృద్ధి చెందేలా కృషి చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. అనంతరం 95 మందికి వృద్ధాప్య పింఛన్లు, 90 వికలాంగ పింఛన్లును, వివిధ ఆటలపోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి మునిస్వామి, ఇన్ఛార్జి మున్సిపల్ కమీషనర్ కె రామకృష్ణ, ఎస్ఎస్ఎ కమిడి ప్రభాకర్, సోషల్వెల్ఫేర్ అధికారి రెయ్యా శ్రీనివాస్, వికలాంగుల సంక్షేమసంఘ అధ్యక్షుడు నూకరాజు పాల్గొన్నారు.



# విజ్ఞానదాయకంగా జాతీయ స్థాయి సాల్వథాన్ 2కె24

**గండేపల్లి ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య కాలేజ్ అఫ్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన స్టూడెంట్ ఎక్టివిటి కౌన్సిల్ అద్వర్యంలో జాతీయ స్థాయి సాల్వథాన్ 2కె24 విజయ వంతంగా నిర్వహించారు. వివిధ ఇంజనీరింగ్ కళాశాలల నుండి వివిధ రకాల సమాజానికి ఉపయోగపడే ప్రాజెక్ట్ లతో విద్యార్థులు స్టార్ట్ అప్ అధినేతలు పోటిపడ్డారు. అన్ని ప్రాజెక్ట్ లు చాలా అద్భుతంగా చేసారు అని కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ. రమేష్ అందరిని అభినందించారు.అందరు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి అని ప్రపంచంలో మేలైన ముద్ర మీ ఇన్నోవేషన్ తో చెయ్యాలి అని చెప్పారు. దానికోసం ఎటువంటి సహాయం కావాలి అన్నా "ఎ సి ఓ ఇ - ఇ డి యు" ద్వారా సహాయం చెయ్యడానికి మేము ఎప్పుడు ముందు ఉంటామని కళాశాలలో వసతుల గురించి చెప్పి బహుమతులు అందచేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. ఎ. రమేష్, డీన్ పి.ఎస్.వి. వి.యస్. రవి కుమార్,వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.



# అమలాపురం వాగ్దేవి స్కూల్లో వైజ్ఞానిక ప్రదర్శన

**అమలాపురంరూరల్ ప్రభన్యూస్:**

బాలలను భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యంగా వైజ్ఞానిక ప్రదర్శనలు కృషి చేస్తున్నాయని, తద్వారా విద్యార్థి దశలోనే వారి సృజనాత్మకతకు పదును పెట్టేలా విజ్ఞానంపై అవగాహన కల్పిస్తూ కొత్త ఆవిష్కరణలు చేసేలాఉన్నాయని డిఇఓ ఎం.కమలకుమారి అన్నారు. అమలాపురం వడ్డిగూడెం వాగ్దేవిస్కూల్లో భుధవారం విద్యార్థులు నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనకు ముఖ్య అతిథిగా వచ్చిన కమలకుమారి మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శన వేదికగా నిలుస్తాయని అన్నారు. చిన్న పిల్లలు అయినా గొప్ప ఆలోచనలతో తమ ఆవిష్కరణలను ప్రపంచానికి చాటి చెప్పడానికి ప్రదర్శనలలో పాల్గొన్నారని విద్యార్థులను ప్రశంసించారు. ఆవిష్కరణలు అనేవి ప్రజల సమస్యలు, అవసరాలు తీర్చేవిగా ఉండాలని అప్పుడే గుర్తింపు వస్తుందన్నారు. విద్యార్థుల తమ ఆలోచనలకు మరింత పదును పెట్టాలని ప్రజల సమస్యల పరిష్కారానికి సులువైన యాంత్రిక పరికరాలు ఉపయోగపడే విధంగా ఆవిష్కరణలు చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం వాగ్దేవి విద్యార్థులు రూపొందించిన 600 ప్రదర్శనలను ఆమె తిలకించారు. ఈ ప్రదర్శనలలో అందరినీ ఆకట్టుకునేలా చేసే వివిధ పరికరాలని తయారు చేసిన 7, 8వ తరగతుల చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఏంఈఓలు జి.సూర్యప్రకాశం, బొజ్జా రమణశ్రీ, ప్రిన్సిపాల్ శ్రీరామచంద్రమూర్తి ఉపాధ్యాయులు కె. కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రగతిలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**గండేపల్లి ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త):**

ప్రగతి ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయ సైన్స్ డే (విక్షిత్ భారత్-2024 కోసం స్వదేశీ సాంకేతికతలు) విజయవంతంగా జరుపుకున్నారు. డిపార్ట్మెంట్ ఆఫ్ బేసిక్ సైన్సెస్ హ్యుమానిటీస్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. చైర్మన్ డాక్టర్ పరుచూరి కృష్ణారావు "విద్యార్థిని విద్యార్థులకు వినూత్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసేందుకు సైన్స్ ప్రాథమిక అంశాలపై దృష్టి సారించాలని" తెలిపారు. ఈ సందర్భంగా మెకానికల్ ఇంజినీరింగ్ అసోసియేట్ ప్రొఫెసర్ యమ్.సునీల్ రాజ్ "టెక్నాలజీస్ అండ్ ఇట్స్ ఇంపార్టెన్స్ ఇన్ అవుట్కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్" అనే అంశంపై ఉపన్యాసం ఇచ్చారు. సైన్స్ టెక్నాలజీ మధ్య పరస్పర సంబంధాన్ని వర్ణించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ యం.వి. హరనాథ్ బాబు,ఉపాధ్యక్షుడు యం.సతీష్, ప్రిన్సిపల్ డాక్టర్ కె. సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి. నరేష్,డీన్ డాక్టర్ పి.వి.ఎస్.మాచిరాజు, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.




# ఘనంగా జాతీయసైన్స్ డే

**అమలాపురం,పిబ్రవరి28,ప్రభాతవార్త**

జేవీవీ 37 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయసైన్స్ డే అమలాపురం యూటీఎఫ్ హెూమ్ వద్ద జేవీవీ జెండాను జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఇ.ఆర్. సుబ్రహ్మణ్యం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ జేవీవీ ఎన్నో ఉన్నత లక్ష్యాలతో సామాన్య జనం లో కూడా శాస్త్రీయ దృక్పథం పెంపొం దించాలని, మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా ప్రజలను జాగృతుల ను చేసే సైన్స్ ప్రచారాన్ని చేస్తోందన్నారు. ఈ లక్ష్యాలకు జేవీవీ కార్యకర్తలంతా పునరంకితం కావాలన్నారు. జిల్లా ట్రెజరర్ త్రినాథ్, సీనియర్ నాయకులు డి.శ్రీరామమూర్తి, బీ.ఎన్.వెంకటేశ్వరరావు, డి.నాగేంద్రరాజు, వి.అర్జునరావు తదితరులు పాల్గొన్నారు. సైన్స్ ప్లకార్డులు ప్రదర్శించారు.ప్రజాసైన్స్ ఉద్యమంవర్ధిల్లాలి, జేవీవీ వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు.అలాగే నేషనల్ సైన్స్ డే సందర్భంగా మహాత్మా గాంధీ మున్సిపల్ హై స్కూల్ లో వాకర్స్ హెల్త్ క్లబ్ వారు ఆధ్వర్యంలో సైన్సు స్టూడెంట్స్ కి వ్యాసరచన పోటీలు నిర్వహించారు .వాకర్స్ క్లబ్ అధ్యక్షులు బోణం సత్యవర ప్రసాద్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు.మొదటి బహుమతి ప్రశాంతి,రెండవ బహుమతి నాగదుర్గ,మూడవ బహుమతి కాసుబాబుని విజేతలుగా ప్రకటించారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ వలవల వెంకటరెడ్డి నాయుడు, డిప్యూటీ గవర్నర్ సఫ్ఫా నాగేశ్వరావు, ఉపాధ్యక్షులు నూకల సత్య నారాయణ,జోనర్ చైర్మన్ యర్రమిల్లి సత్యనారాయణమూర్తి, హై స్కూల్ హెచ్ఎం బి ఆర్ కామేశ్వరరావు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# జగనన్న పాల వెల్లువ కార్యక్రమం

**గోకవరం ఫిబ్రవరి 28 ప్రభాత వార్త**

గోకవరం గ్రామపంచాయతీలో జగనన్న పాల వెల్లువ కార్యక్రమం ఎండిఓ అధ్యక్షతన జరిగింది దీనికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు సొసైటీ చైర్మన్ దాసరి చిన్న బాబు హాజరయ్యారు. దీని ముఖ్య ఉద్దేశం సచివాలయం పరిధిలో 11 మంది మెంబర్ల చే ఒక కమిటీ ఏర్పాటు చేసి ఆ మెంబర్ల ద్వారా బయట మార్కెట్ రేట్లు కంటే ఎక్కువ రేట్ కి పాలు కొనడం దీని ముఖ్య ఉద్దేశం అంతే కాకుండా ఎవరికైనా ఆవులు గేదెలు కొనాలన్నా సుమారు 40,000 వేలు నుంచి లక్ష రూపాయల వరకు లోనే ఇవ్వబడుతుంది ఈ కార్యాలయంలో ఈ కార్యక్రమంలో స్టేట్ ఎస్సీ కార్యదర్శి వర్షాలు ప్రసాద్ ఎంపీటీసీలు తోలేటి రాంప్రసాద్,నరసయ్య, వెటర్నరీ డాక్టర్ రాజమండ్రి సొసైటీ సెక్రటరీ డ్వాక్రా గ్రూపు నుంచి ఏపిఎం సునీత శ్రీనివాసరావు అబ్రహం మహిళా పాడి రైతులు వైసిపి నాయకులు పాల్గొన్నారు



# ఘనంగా జాతీయ వైజ్ఞానిక దినోత్సవం..

**ప్రత్తిపాడు ఫిబ్రవరి 28 ప్రభాత వార్త:**

మండలంలో ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయ అధినేత దాసం శేషారావు ఆదేశాల మేరకు నోబెల్ బహుమతి గ్రహీత, భారతదేశానికి భౌతిక శాస్త్రవేత్త,సర్ సివి రామన్ 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ ను కనుగొన్న సందర్భంగా ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటారు. ఈ సందర్భంగా ఏవో నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ,సైన్స్ ఉపాధ్యాయులు జెవి స్వామి, సుధ సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు.వారు మాట్లాడుతూ విజ్ఞానం, వికాసం,వికసిత భారతం నేడు జాతీయ సైన్స్ దినోత్సవం అని, పాఠశాల స్థాయి నుండే విద్యార్థుల్లో విజ్ఞాన శాస్త్రం పట్ల ఆసక్తి పెంపొందించడానికి వీలవుతుందని తెలియపరచారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆటోడ్రైవర్ లు నిబంధనలు పాటించకపోతే కఠినచర్యలు

## -సిఐ లక్ష్మణరావు

**గండేపల్లి ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త):**

ఆటోడ్రైవర్ లు నిబంధనలు పాటించకపోతే కఠినచర్యలు తప్పవని జగ్గంపేట సిఐ లక్ష్మణరావు హెచ్చరించారు.గండేపల్లి పోలీసు స్టేషన్ వద్ద ఆటో డ్రైవర్ లకు అవగాహన సదస్సు నిర్వహించారు. స్కూల్ ఆటో లు నడుపు ఆటో డ్రైవర్లు, పరిమితికి మించి స్కూల్ పిల్లలను ఆటో లో ఎక్కించికుని స్కూల్ కు తీసుకు వెళ్ళరాదని, ఆటో డ్రైవర్ తప్పని సరిగా తమ ఆటోకు కుడి వైపు భాగమును, గ్రిల్స్ తో క్లోజ్ చేయవలెనని స్కూల్ ఆటోలకు బయట భాగములో, కుడి, ఎడమ వెనుక వైపు ఎటువంటి స్కూల్ బ్యాగ్ లను, క్యారెజ్ బ్యాగ్ లను వెలాడేటట్లు తగిలించరాదని, స్కూల్ ఆటో లకు వెనుక వైపు ఉన్న డోర్ ను ఓపెన్ చేసి స్కూల్ పిల్లలను కూర్చో పెట్టరాదని సూచించారు. ఆటో డ్రైవర్ తప్పని సరిగా ఆటో నడుపు సమయంలో యూనిఫారం ధరించి, వారి యొక్క డ్రైవింగ్ లైసెన్స్, వాహనము యొక్క ఇతర రికార్డ్స్ ను ఆటోతో పాటు క్యారీ చేయవలెను.ఆటో ను ఎక్కడి పడితే అక్కడ నిలుపరాదని, మితిమీరిన వేగముతో ఆటో లను నడుపరాదని, సూచనలు ఇచ్చారు.తమ పిల్లలను స్కూల్ ఆటోలలో పంపే తల్లితండ్రులు పరిమితికి మించి పిల్లలను తీసుకుని వెళుతున్న ఆటోలలో తమ పిల్లలను పంపించరాదని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ రామకృష్ణ, పోలీసు సిబ్బంది, ఆటో డ్రైవర్ లు పాల్గొన్నారు.



# గిరిజన గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం

**శంఖవరం ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అత్యంత పారదర్శకంగా జవాబుదారీతనముతో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు అమలుచేస్తున్నట్లు ప్రత్తిపాడు వైసీపీ ఇన్ఛార్జ్ వరుపులు సుబ్బారావు పేర్కొన్నారు. మండలం లోని ఉప ప్రణాళిక ప్రాంతంలోని వేలంగి పంచాయతీ పరిది లో ప్రజాప్రతినిధులుతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ఏ ఏ పథకాల ద్వారా ఎంత లబ్ధి చేకూర్చుతుందో వివరించారు. వైయస్సార్ కాపు నేస్తం, వైఎస్సార్ రైతు భరోసా వంటి పథకాల ద్వారా జరిగిన లబ్దిని వివరించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య ప్రాధాన్యాన్ని గుర్తించి ఆ రంగం అభివృద్ధికి విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చి అమలుచేస్తున్నట్లు వివరించారు. జగనన్న విద్యాదీవెన, జగనన్న విద్యా కానుక, జగనన్న వసతి దీవెన తదితర పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు, గిరిజన గ్రామాల అభివృద్ధికి తన వంతు కృషి చేయడం జరుగుతుందని గిరిజన కోరిక మేరకు సుమారు 6 కోట్లతో శంఖవరం నుండి వెలింగి వరకు రహదారి నిర్మించడం జరుగుతుందని , అధికారంలోకి వచ్చిన వెంటనే గిరిజన గ్రామాలకు మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఇంచార్జ్ వరుపుల సుబ్బారావు కు మహిళలు అడుగడుగునా హారతులు ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ పర్వత రాజబాబు జడ్పిటిసి బెహరా రాజ్యలక్ష్మి, వజ్రకుటం సర్పంచ్ సకురు గుర్రాజు గింజల కొండబాబు పర్వత వివేక్, దొరబాబు సోమేశ్ వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఉమ్మడి సభకు భారీగా తరలి వెళ్లిన టిడిపి శ్రేణులు

**శంఖవరం ఫిబ్రవరి 28 ప్రభాత వార్త**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జనసేన అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో తాడేపల్లి గూడెం, పెంటపాడు మండలం ప్రత్తిపాడు గ్రామం లో నిర్వహిస్తున్న జెండా కార్యక్రమం నకు ప్రత్తిపాడు నియోజకవర్గం నుండి భారీ సంఖ్యలో కార్యకర్తల తరలి వెళ్లారు. నియోజకవర్గ టిడిపి ఇన్ఛార్జ్ వరుపుల సత్యప్రభ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో 360 కార్లలో 2500 మంది టీడీపీ కార్యకర్తలు తో నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ వరుపుల సత్య ప్రభ రాజా బయలు దేరారు..జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన సత్య ప్రభ రాజా మాట్లాడుతూ రాజా వర్ధంతి వేడుకలలో ఉన్నప్పటికీ నేను ఇచ్చిన పిలుపు మేరకు ఇంత భారీ గా తరలి వచ్చిన టీడీపీ శ్రేణులకు కృత్ఞతలు అన్నారు....ప్రతీ ఒక్కరూ క్రమశిక్షణ తో కార్యక్రమం ను విజయవంతం చేయాలి అని కోరారు. జెండా కార్యక్రమం నకు నియోజకవర్గ ప్రత్యేక పరిశీలకులు తాడిబోయిన చంద్ర శేఖర్ యాదవ్ మరియు టీడీపీ శ్రేణులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.



# అనుమానంతో వ్యక్తిపై హత్యాయత్నం..

## కత్తితో దాడి చేసిన ఈదరపల్లి ఎంపీటీసీ సభ్యుడు..

**అమలాపురంరూరల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 28**



తన భార్యతో చనువుగా మాట్లాడుతున్నాడన్న కోపంతో ఒక తాపీ మేస్త్రి పై హత్యాయత్నానికి పాల్పడిన సంఘటన ఈదరపల్లి లో బుధవారం చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే... అమలాపురం రూరల్ మండలం ఈదరపల్లి గ్రామ పరిధి కోదండ రామాలయం పక్క ఓ ఇంటిలో స్థానిక ఎంపీటీసీ అడపా సత్తిబాబు కుటుంబ సభ్యులతో కలిసి అద్దెకు ఉంటున్నాడు. అదే ఇంటి పక్క పోర్షన్ లో పలివెల గ్రామానికి చెందిన తాపీ మేస్త్రి కొత్తపల్లి సుబ్రహ్మణ్యం కూడా తన కుటుంబ సభ్యులతో కలిసి నివసిస్తున్నాడు. అయితే ఎంపీటీసీ సత్తిబాబు భార్యతో సుబ్రమణ్యం చనువుగా మాట్లాడుతూ ఉండేవాడు. తన భార్యతో సుబ్రమణ్యం చనువుగా మాట్లాడడాన్ని ఎంపీటీసీ సత్తిబాబు జీర్ణించుకోలేకపోయాడు. సుబ్రమణ్యంపై కోపం పెంచుకున్నాడు. బుధవారం మధ్యాహ్నం పట్టా కత్తితో సుబ్రహ్మణ్యంపై ఎంపీటీసీ సత్తిబాబు హత్యయత్నానికి పాల్పడ్డాడు. సుబ్రహ్మణ్యం మెడ, చేతులపై కత్తితో నరికాడు. దాంతో అతను ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. ఆ తర్వాత సత్తిబాబు పట్టణ పోలీస్ స్టేషన్ కు వెళ్లి లొంగిపోయాడు. ఈ విషయం తెలుసుకున్న పట్టణ సీఐ క్రిష్టోఫర్ తన సిబ్బందితో కలిసి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు . రక్తపు మడుగులో కొట్టు మిట్టులాడుతున్న సుబ్రహ్మణ్యంను హుటాహుటిన కిమ్స్ ఆస్పత్రికి తరలించారు. హత్యాయత్నం జరిగిన ఇంటిని అమలాపురం డిఎస్పీ ఉమా మహేశ్వరరావు, సీఐ క్రిష్టోఫర్ తో కలిసి పరిశీలించారు. క్లూస్ టీం రప్పించి ఆధారాలు సేకరించారు. తీవ్రంగా గాయపడ్డ వ్యక్తి ప్రస్తుతం అమలాపురం కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.. బాధితుని పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.



నకిలీ అల్లం వెల్లుల్లి పేస్ట్,మెటీరియల్‌తో పట్టుబడిన నిందితులు

# బేగంపేటలో కల్తీ అల్లం,వెల్లుల్లి పేస్ట్ తయారు చేస్తున్న నలుగురు ముఠా సభ్యుల అరెస్ట్

### డక్కన్ ట్రేడర్స్ పేరుతో తయారీ

### 700కిలోల కల్తీపేస్ట్, 625కిలోల నాసికరమైన వెల్లుల్లి,100కిలోల నాసిరకం అల్లం, కెమికల్స్ సీజ్

### సుమారు రూ.5లక్షల విలువైన సరుకు స్వాధీనం

**హైదరాబాద్ (బేగంపేట), ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** జంట నగరాలలో మరో కల్తీ దందా గుట్టును పోలీసులు రట్టు చేసారు. తాజాగా అధికారులు జరిపిన దాడులలో బేగంపేట కేంద్రంగా కల్తీ అల్లం, వెల్లుల్లి పేస్ట్ తయారు చేసి విక్రయిస్తున్న నలుగురు ముఠా సభ్యులను పోలీసులు అరెస్ట్ చేసారు. వారి నుంచి సుమారు 5 లక్షల రూపాయల విలువైన 700 కేజీల కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్, 625 కేజీల వెల్లుల్లి, 100కేజీల అల్లం ,150 కేజీల క్రిస్టల్ సాల్ట్, 20 కేజీల కుళ్లిన అల్లం వెల్లుల్లి పేస్ట్.కొన్ని లిక్విడ్లు,ఒక వెయిట్ మిషిన్,సీలింగ్ ఫ్యాకింగ్ మిషిన్ 1,గ్రైండర్‌లను అధికారులు స్వాధీనం చేసుకుని సీజ్ చేసారు.పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. గుజరాత్ రాష్ట్రానికి చెందిన రహీం చరణీయ కొన్నేళ్ల క్రితం హైదరాబాద్‌కు వలస వచ్చి సికింద్రాబాద్ బేగంపేటలో స్థిరపడ్డాడు.అతను సులువుగా డబ్బు సంపాదించడానికి దక్కన్ ట్రేడర్స్ పేరుతో ఉప్పర్‌పల్లి రాజేంద్ర నగర్‌లో అక్రమంగా ఏర్పాటు చేసిన తయారీ యంత్రాలు,సిట్రిక్ యాసిడ్,నకిలీ కాంపోనెంట్‌లను ఉపయోగించి పేరులేని రసాయనం ఎరుపు రంగుపొడిని ఉపయోగించి కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్‌లను తయారు చేసి వివిధ ప్రాంతాల్లోని కిరాణా జనరల్ స్టోర్‌లకు ఒరిజినల్ ఉత్పత్తిగా సరఫరా చేసి అక్రమ పద్ధతిలో భారీ లాభాలను ఆర్జిస్తున్నాడు. అతను బేగంపేట ఓల్డ్ పాటిగడ్డకు చెందిన డ్రైవర్ పాండు రంగారావు, బేగం బజార్‌కు చెందిన అజయ్‌కుమార్ అహీర్,ప్రదీప్ శుక్లా లల ద్వారా కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్‌ను రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాలకు కూడా సరఫరా చేసేవాడన్నారు.ఈ విషయంపై 27వ తేదీన పక్కా సమాచారంతో బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓల్డ్ పాటిగడ్డ మోడల్ మార్కెట్ వద్ద కల్తీ వెల్లుల్లి పేస్ట్‌ను విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నారన్న పక్కా సమచారంతో పోలీసులు ఆ ప్రాంతానికి చేరుకుని మోడల్ మార్కెట్ లోని ఓ గది దగ్గర నలుగురు ముఠా సభ్యులను అదుపులోకి తీసుకుని వారిపై కేసు నమోదు చేసుకుని వారి నుంచి స్వాధీనం చేసుకున్న వస్తువులను సీజ్ చేసినట్లు ఎస్సై ఆర్.జయచందర్ తెలియ జేసారు.

# అదనపు కట్నం కోసం అత్తమామలపై కాల్పులు

### తప్పిన ప్రాణాపాయం, పరారీలో నిందితుడు

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త నెట్‌వర్క్ :** మంచిర్యాల జిల్లా శివారులోని ఒక గ్రామంలో అర్ధరాత్రి సమయంలో అత్తమామలపై పిస్తోల్‌తో కాల్పులు జరిపి నిందితుడు పరారైన ఘటన సంచలనం కలిగించింది. స్థానికులు, పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు మంచిర్యాల జిల్లా కన్నెపల్లి మండలం సాలిగామ గ్రామానికి చెందిన గోరేటి శంకర్, లక్ష్మిలతో మంగళవారం అర్ధరాత్రి సమయంలో కరీంనగర్‌కు చెందిన అల్లుడు గోమాస నరేందర్ ఘర్షణకు దిగి ఆవేశంతో తనతో తెచ్చుకున్న పిస్తోల్‌తో రెండు రౌండ్ల కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో అత్తమామలు తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. గత కొంతకాలంగా నరేందర్ అదనపు కట్నం కోసం భార్యతోను, అత్తమామలతో ఘర్షణ పడుతున్నాడు. పది లక్షల రూపాయలు పట్టుకుని రావాలని డిమాండ్ చేస్తూ భార్త అత్తారింటికి పంపించాడు. కొన్నిరోజులు వేచిచూసిన నరేందర్ తన స్నేహితుడు మహేష్‌తో కలిసి సాలిగామ గ్రామానికి వచ్చాడు. అక్కడ అత్తమామలతో కట్నం కోసం ఘర్షణ పడ్డాడు. వారి పేరుపై ఉన్న ఆస్తులను తనపేర రిజిస్ట్రేషన్ చేయాలని, లేదా డబ్బు ఇవ్వాలని వత్తిడి చేశాడు. దీనికి వారు అంగీకరించకపోవడంతో ఒక దశలో కోపోద్రిక్తుడైన నరేందర్ తనతో తెచ్చుకున్న పిస్తోల్‌తో రెండు రౌండ్ల కాల్పులు జరిపాడు. అల్లుడు ఇలాంటి అఘాయిత్యానికి పాల్పడతాడని ముందే గ్రహించిన అత్తమామలు హుటాహుటిన పరిగెత్తి పెరటిగుమ్మం నుంచి పారిపోయారు. అనంతరం నరేందర్ తన స్నేహితుడితో కలిపి అక్కడి నుంచి పారిపోయాడు. మామ శంకర్ ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఘటనాస్థలాన్ని బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ సందర్శించారు. రెండు రౌండ్ల బుల్లెట్లు గోడకు తగిలిన ఆనవాళ్లను గుర్తించడమే కాకుండా అక్కడ లభించిన బుల్లెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు, నరేందర్ కరీంనగర్‌లో బీడీ కాంట్రాక్టర్‌గా ఉన్నాడు. నిందితుడి వద్దకు పిస్తోల్ ఎక్కడి నుంచి వచ్చిందన్న విషయంపై పోలీసులు దృష్టి సారించారు.

పరారీలో ఉన్న నిందితుడి పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. అత్తమామలను హతమార్చడానికి వచ్చాడా లేక బెదిరించేందుకు కాల్పులు జరిపాడా అన్న విషయం కూడా దర్యాప్తులో తేలనుంది.

# కారు, బైక్ ఢీ: ముగ్గురు మృతి



బైక్‌ను ఢీ కొట్టి కాల్వలో పడిన కారు

**నంగునూర్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలం రాంపూర్ శివారులో బుధవారం బైక్, కారు ఢీ కొనగా ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా మరో 5గురు గాయపడిన సంఘటన చోటు చేసుకుంది. కారు డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా నడిపి బైక్‌ను ఢీ కొట్టడంతో బైక్‌పై ఉన్న ఇద్దరు, కారులో ఉన్న ఒకరు మృతి చెందారు. రాజగోపాల్‌పేట ఎస్ఐ భాస్కర్‌రెడ్డి అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. బద్దిపడగ గ్రామానికి చెందిన కట్ట రవి(55), నాగరాజుపల్లి గ్రామానికి చెందిన ముక్కెర ఐలయ్య బైక్‌పై సిద్దిపేట నుంచి బద్దిపడగ వస్తుండగా హుస్నాబాద్ నుంచి సిద్దిపేట వైపు వస్తున్న దుద్దెడ గ్రామానికి చెందిన కారు రాంపూర్ గ్రామ శివారులో ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీ కొట్టడంతో బైక్‌పై ఉన్న ఇద్దరు వ్యక్తులు, కారులో ఉన్న జక్కుల మమత అక్కడికక్కడే మృతి చెందగా కారులో ఉన్న జక్కుల అనిల్, బాబు, కీర్తన, చరణ్, భాను ప్రసాద్, వైష్ణవి, ప్రణయ్ గాయాలకు గురయ్యారు. ఈ మేరకు రాజగోపాల్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# కవిత పిటిషన్‌పై విచారణ మార్చి 13కి వాయిదా

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** మహిళలను విచారించే క్రమంలో దర్యాప్తు సంస్థలు వారి ఇళ్లవద్దకే వెళ్లాలని బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టులో బుధవారం జరిగిన విచారణ మార్చి 13వ తేదీకి వాయిదా పడింది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో కేంద్ర దర్యాప్తు సంస్థలు సిబిఐ, ఈడీలు తనను విచారించే నిమిత్తం అదేపనిగా నోటీసులు ఇవ్వడాన్ని సవాల్ చేయడంతో పాటు తనను ఇంటి వద్దే విచారించే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కవిత సుప్రీం కోర్టును కోరడం తెలిసిందే. నళిని చిదంబరం, అభిషేక్ బెనర్జీ కేసులను ఈ సందర్భంగా ఆమె ఉటంకించారు. వారిద్దరి విషయంలో కేంద్ర దర్యాప్తు సంస్థలు వ్యవహరించినట్లుగానే తనకు వెసులుబాటు వుండేలా చూడాల ని ఆమె కోరడం విదితమే. దీనిపై మొదట సుప్రీం కోర్టు విచారణ చేబట్టి నళిని చిదంబరం, అభిషేక్ బెనర్జీల కేసులతో పాటే దర్యాప్తు జరిగేలా చూసేందుకు పరిశీలన చేసినా, వారి కేసులు వేరే విధంగా వుండడంతో కవిత కేసును ఒక్క దానినే విచారించేందుకు అంగీకరించింది.

దీనిపై బుధవారం విచారణ జరగాల్సి వున్నా కోర్టు గడువు ముగుస్తున్న సమయంలో విచారణకు రావడంతో దీనిపై మార్చి 13వ తేదీన విచారిస్తామని సుప్రీం ధర్మాసనం ప్రకటించింది.

# ఇంటర్ పరీక్షలకు టీఎస్ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** తెలంగాణలో ఇంటర్మీడియట్ పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా టీఎస్ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. పరీక్షలకు వెళ్లే విద్యార్థులు బస్సు ఆపమన్న చోట ఆపాలనీ, సెంటర్ల వద్ద బస్సు ఎక్కే సమయంలో కూడా జాగ్రత్తగా ఉండాలని సంస్థ అధికారులు సిబ్బంది, ఉద్యోగులకు సూచించారు.ఈమేరకు రాష్ట్ర రవాణా, బీసీశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సైతం టీఎస్ఆర్టీసీ అధికారులకు తగిన సూచనలు చేశారు. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్న చోట అవసరమైతే మరిన్ని అదనపు బస్సులు నడపాలని ఆదేశించారు. రేపటి భవిష్యత్ పునాది ఇంటర్మీడియట్ కాబట్టి ఇక్కడ మంచి ఫలితాలు చూపిస్తే మరింత ఉన్నత శిఖరాలకు ఎదగవచ్చన్నారు.

విద్యార్థులు చాలా జాగ్రత్తగా పరీక్షలు రాయాలన్నారు. ఈ సందర్భంగా ఇంటర్ పరీక్షలు రాయనున్న విద్యార్థులందరికీ మంత్రి పొన్నం శుభాకాంక్షలు తెలిపారు.

# శివరాత్రి తిరునాళ్లను కన్నుల పండువగా జరపాలి

### సిబ్బందికి సూచనలు: సాంస్కృతిక వేదిక ముస్తాబు

### ఏర్పాట్లను పరిశీలించిన ఛైర్మన్, ఇఒ



ధూర్జటి కళాప్రాంగణాన్ని పరిశీలిస్తున్న ఇఓ నాగేశ్వరరావు,ఛైర్మెన్ శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఏటా నిర్వహించే శివయ్య తిరునాళ్ళను అంగరంగ వైభవంగా గతం కన్నా భిన్నంగా నిర్వహించాలన్న పాలకుల సూచనలతో అధికారులు పరుగులు తీస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం ఏర్పాట్లను ఆలయ ఇఒ ఎస్‌వి నాగేశ్వరరావు,ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇంజనీరింగ్ అధికారులు ఏర్పాట్లను పరిశీలించారు.వారితో పాటు ఏర్పాట్లను చేపట్టిన ఇంజనీరింగ్ విభాగం ఇఇ నూకారత్నం వారి సిబ్బంది పాల్గొన్నారు.

**పనులు పరిశీలించిన బృందం:** ఇఒ,ఛైర్మెన్ ఇంజనీరింగ్ విభాగం చేపట్టిన పలు పనుల్ని సమీక్షించారు. ఈ ఏడాది సాంస్కృతిక కార్యక్రమాల్లో కొత్తదనం ఉండాలని సూచించారు. విమర్శలకు, ఆరోపణలకు అవకాశం లేకుండా నిర్వహించాలని సూచించారు.ఈ ఏడాది సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు వేదికను మార్చారు. భక్తులు తిలకించే రీతిలో 'ధూర్జటి కళా ప్రాంగణాన్ని' రాజగోపురం పక్కనే ఏర్పాటు చేసారు. ఈ నేపథ్యంలో ఏర్పాట్లలో కార్యక్రమాల్లో కీలకంగా ఈ ఏడాది ఇఇ,ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. ఇంజనీరింగ్‌శాఖ గతానుభవా లతో ఇఒకు గతంలో నిర్వహించిన అంశాల్ని వివరిస్తున్నారు. ఇఒ ఆదేశాలతో కార్యక్రమాలకు రూపకల్పన చేస్తున్నారు. ఇక గతంలో అనుభవం ఉన్న సిబ్బందితో సమన్వయంతో కార్యక్రమాల్ని రూపకల్పన చేస్తున్నారు. ఈ ఏడాది బడ్జెట్ తో సంబంధం లేకుండా శివరాత్రి పండగను నిర్వహిస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఈ మేరకు పనుల్ని చక చకా ఇంజనీరింగ్ విభాగం చేపట్టిందన్నారు. అందులో ముఖ్యంగా భక్తులతో మమేకం అయ్యే ఏర్పాట్లను ప్రాధాన్యత ఇస్తున్నారు.. ఉత్సవాల్లో ప్రధానంగా సాంస్కతిక కార్యక్రమాల నిర్వహణ ఎంతో ప్రాధాన్యత కల్గి ఉండటంతో ఈ అంశాన్ని రిటైర్డ్ అధ్యాపకుడు పోలసామి స్వర్ణమూర్తికు అప్పగించారు. గత 20 సంవత్సరాలుగా ఆయన ఇక్కడి కార్యక్రమాల్ని పర్యవేక్షిస్తున్నారు. . ఈ వేదికను కన్నుల పండువగా ముస్తాబు చేయటానికి ఇంజనీరింగ్ విభాగానికి ఆదేశించారు. ప్రతి దీ ప్రత్యేకంగా ఉండటానికి చర్యలు తీసుకోవాలని ఇఒ తన సిబ్బందిని ఆదేశించారు.. ఉత్సవాల్లో ప్రముఖం సినీ కళాకారుల్ని ఆహ్వానించటానికి సమీక్షించారు.. సాంస్కృతిక కార్యక్రమాల్లో ధార్మిక ప్రవచనాలకు ప్రముఖుల్ని ఆహ్వానిస్తున్నట్లు సమాచారం. వచ్చే భక్తులకు మరుగుదొడ్లు, బస సదుపాయాలతో పాటు భోజన వసతి కల్పిస్తున్నట్లు సమీక్షించారు.

**కలెక్టర్ ఆదేశాలతో నిత్య సమీక్షలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ ఏర్పాట్లకు సంబంధించి ప్రతి రోజూ ఇఒ నాగేశ్వరరావు తన సిబ్బందితో క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు. గతంలో చేపట్టిన ఏర్పాట్లతో పోల్చుకుంటూ ఇంకా మెరుగ్గా ఉండాలని సూచిస్తున్నారు. స్వర్ణముఖి నదిలో చేపట్టిన స్నాన ఘట్టాల ఏర్పాట్లను ఇంజనీరింగ్ అధికారులతో చర్చించారు.. నదిలో నీరు నిండుగా ఉండటంతో ముందుజాగ్రత్త చర్యలు చేపట్టాలని ఇఇ కి ఆదేశించారు. రాఘవేంద్రస్వామి మఠం వెనుక స్వర్ణముఖి నదిలో ఏర్పాటు చేసిన స్నానఘటాట్టల్ని ఉపయోగంలోకి తెస్తున్నట్లు వివరించారు.. పనులు శోభాయమానంగా ఉండాలని ఆదేశించారు. ఇక సాంస్కృతిక కార్యక్రమాలు వేదికను పనులు ఎక్కడ వరకు వచ్చాయని ఇఒ ఇంజనీరింగ్ విభాగంతో సమీక్షించారు.. ఇక్కడ ఎంత మంది పడతారని అంశాన్ని పరిశీలించారు. వేదిక అద్భుతంగా ఉండాలని సూచించారు. కాగా ఈ ఏడాది కొత్తగా భక్తులు రాత్రి బస చేయటానికి సంబంధించి పరిశీలించారు.ఇక్కడ భక్తుల కాలక్షేపానికి ధార్మిక కార్యక్రమాల్ని ప్రసారం చేయటానికి టివిలు ఏర్పాటు చేయాలని ఇఒ ఆదేశించారు.

# సేవా సంస్థలను ప్రభుత్వం ప్రోత్సహించాలి

### సుప్రీంకోర్టు మాజీ సీజేఐ ఎన్.వి.రమణ

**హైదరాబాద్ (నార్సింగి), ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న లక్షలాది మంది విద్యార్థుల ఆకలిని తీరుస్తున్న అక్షయ పాత్ర ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అమోఘమైనవని సుప్రీంకోర్టు మాజీ సీజేఐ ఎన్.వి.రమణ పేర్కొన్నారు. బుధవారం కోకాపేట్‌లోని అక్షయపాత్ర కేంద్రంను ఆయన సందర్శించారు. కోకాపేట్‌లోని కేంద్రీకృత వంటశాలలో రెండు ఆటోమేటెడ్ రైస్-వాషింగ్ మిషన్లను, కర్రి తయారీకి ఉపయోగించే ఆధునిక యంత్రాలు, పాత్రలను పరిశీలించారు. అనంతరం ఎన్.వి.రమణ మాట్లాడుతూ అక్షయపాత్ర ఫౌండేషన్ ఒక మంచి లక్ష్యంతో సమాజానికి అందిస్తున్న సేవలను కొనియాడారు. హరిత విప్లవం మన సాగు భూముల ఉత్పాదకతను పెంపొందిచినప్పటికి, మన యువతరంలో పోషకాహార లోపాల సమస్య నేటికి ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద బిడ్డల ఆకలికి తీర్చేందుకు ఈ సంస్థ చేస్తున్న పని అనితర సాధ్యమైందన్నారు. శాంతియుత, సుసంపన్నమైన సమాజాలు ఆకలి వంటి ప్రాథమిక జీవన అవసరాలను పరిష్కరించడం వల్లనే సాధించబడుతాయన్నారు. ఇలాంటి సేవా సంస్థలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రోత్సహించాలన్నారు. మన బిడ్డలకు పౌష్టికాహారం అందిచేందుకు శ్రీకృష్ణ భగవానుని కార్యంను నిర్వహించడంలో అక్షయపాత్ర ఫౌండేషన్ అధ్భుతంగా పని చేస్తుందన్నారు. అనంతరం



కోకాపేట్‌లోని అక్షయ పాత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న వంట కార్యక్రమాన్ని బుధవారం పరిశీలిస్తున్న సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టీస్ ఎన్.వి.రమణ.

ఫౌండేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ మధు పండిత్ దాస మాట్లాడుతూ తెలంగాణలో ఈ 15.ఏళ్ల ప్రయాణం కేవలం ఒక మైలురాయి మాత్రమే అన్నారు. సామూహిక సంకల్ప శక్తికి నిదర్శనమన్నారు. మనం వడ్డించే ప్రతీ భోజనంతో జీవన పరివర్తనకు బీజం వేద్దామని పిలుపునిచ్చారు. హైదరాబాద్ ట్రస్టీ అధ్యక్షులు సత్యగౌర చంద్రదాసు మాట్లాడుతూ తెలంగాణలో అక్షయ పాత్ర ప్రారంభం నుంచి 25.కంటే ఎక్కువ భోజనాలను అందించిందన్నారు. పిల్లలకు సేవ చేసేందుకు మాకు అవకాశం ఇచ్చినందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు, సమాజంలో ఒక పరివర్తన కోసం కొనసాగిస్తున్న ఈ ప్రయాణాన్ని సుసాధ్యం చేయడంలో కీలకపాత్ర పోషిస్తున్న భాగస్వాములు, దాతలకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. భారతదేశం లోని 16.రాష్ట్రాలు, 2.కేంద్ర పాలిత ప్రాంతాలలోని 72.వంటశాలల ద్వారా 24,082 పాఠశాలల్లో ఉన్న 20.లక్షల మంది పిల్లలకు నిత్యం ఆహారంను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అక్షయపాత్ర ప్రతినిధుల బృందం తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర అభివృద్ధికి శ్రీకారం

### ఎమ్మెల్సీ లక్ష్మణ్

**తిరుమల,ఫిబ్రవరి 28ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అభీష్టం మేరకు చక్కటి పాలన అందిస్తుందని, తెలంగాణా అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరింతగా ముందుకెళుతున్నారని ఎంఎల్‌సి ఎ.లక్ష్మణ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమానికి రేవంత్ కృషి చేస్తారన్నారు. రానున్న ఎంపి ఎన్నికల్లో కూడా ప్రజలు కాంగ్రెస్‌కు ఓట్లేసి సంపూర్ణ మద్దతు తెలియజేస్తారన్నారు. తెలంగాణ ప్రజలు సంతోషంగా ఉండాలని, అన్ని విధాలా మంచి జరగాలని శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. బుధవారం ఉదయం ఆయన శ్రీవారి దర్శనార్థం ఆలయం వద్దకు విచ్చేశారు. టిటిడి అధికారులు స్వాగతంపలికి దర్శనం చేయించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేసి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# వెంకన్న ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి

**తిరుమల,ఫిబ్రవరి 28ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాలతో తెలుగుప్రజలు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు తెలంగాణ ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్ తెలిపారు. బుధవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆయన అనుచరులతో కలసి తిరుమలేశుని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామి వారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.



# అందరికీ మంచి జరగాలని ప్రార్థించా

### తెలంగాణ డిజి సౌమ్యమిశ్రా

**తిరుమల,ఫిబ్రవరి 28ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని వేడుకున్నట్లు తెలంగాణ డిజిపి(అగ్నిమాపకశాఖ) సౌమ్యమిశ్రా తెలిపారు. బుధవారం ఉదయం ఆమె విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్నారు కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# మార్చి1న 'చలో మేడిగడ్డ'కు బందోబస్తు కల్పిస్తాం

### బిఆర్ఎస్ నేతలకు డిజిపి రవి గుప్తా హామీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి28:** మార్చి 1వ తేదీన బిఆర్ఎస్ పార్టీ తలపెట్టిన చలో మేడిగడ్డ కార్యక్రమానికి అనుమతి కోరుతూ డిజిపి రవి గుప్తాకు మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ నేతృత్వంలోని బృందం వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా మేడిగడ్డకు వెళ్లే రూట్ మ్యాప్‌ను కూడా డిజిపికి అందజేశారు. బిఆర్ఎస్ వినతిపత్రంపై డిజిపి సానుకూలంగా స్పందించారు. చలో మేడిగడ్డ పర్యటనకు తగిన బందోబస్తు కల్పిస్తామని బిఆర్ఎస్ నేతలకు రవి గుప్తా తెలిపారు.

# ఆటోను ఢీకొన్న ఆర్టీసి బస్సు: నలుగురు మహిళా కూలీలు మృతి

### గ్రామంలో అలుముకున్న విషాధఛాయలు

### గాయపడ్డ వారిని పరామర్శించి పరిస్థితిని సమీక్షించిన కలెక్టర్, ఎస్పీ



**ప్రభాతవార్త, సూర్యాపేట :** ఖమ్మం - సూర్యాపేట 365 జాతీయ రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు మహిళా కూలీలు మృతిచెందగా మరో 8 మంది గాయపడ్డారు. మధిర డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు సూర్యాపేట జిల్లా మోతె మండల కేంద్రంలో క్రాస్ చేస్తున్న క్రమంలో కూలీలతో వెళ్తున్న ఆటోను ఢీ కొట్టడంతో ముగ్గురు మహిళా కూలీలు అక్కడిక్కడే మృతిచెందారు. గాయపడ్డ వారిని సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరో మహిళా కూలీ మృతిచెందారు. మిగిలిన 8 మంది కూలీలు గాయపడగా వైద్యం అందిస్తున్నారు. 12 మంది కూలీలతో ఆటో సూర్యాపేట జిల్లా మునగాల మండలం రామసముద్రం నుండి మోతె మండలం హుస్సేన్‌బాద్ గ్రామానికి వెళ్తుంది. సదరు కూలీలంతా మిరప చేన్‌లో పని చేసేందుకు వెళ్తున్నారు. ఈ క్రమంలో అటుగా వస్తున్న మధిర డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఆటోను ఢీ కొట్టడంతో అక్కడిక్కడే ముగ్గు రు మహిళా కూలీలు మృతిచెందారు. రామ సముద్రం గ్రామానికి చెందిన చెవుల నారా యణమ్మ (56), కందుల నాగమ్మ (65), రెమిడాల సౌభా గ్యమ్మ (75), పోకల అనసూర్య (65) మృతిచెందారు. ఒకే గ్రామానికి చెందిన నలుగురు మహిళా కూలీలు మృతిచెందడంతో గ్రామంలో విషాధఛాయలు అలుము కున్నాయి. సమాచారం తెలుసు కున్న గ్రామస్తులు, బంధు వులు, హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. జరిగిన సంఘటనను చూసి కలత చెంది బోరున విలపించారు. బంధువుల ఆక్రంధనలు మిన్నంటాయి. ఇలాంటి పరిస్థితి జరుగుతుందని ఊహించలేదని, కంటతడి పెట్టారు. మునగాల మండల వ్యాప్తంగా జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం కొద్ది సేపట్లోనే జిల్లా వ్యాప్తంగా దావాణంలా వ్యాపించింది. సమా చారం తెలుసుకున్న కోదాడ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, మునగాల సీఐ రామ కృష్ణారెడ్డి, మోతె ఎస్సై యాదవేందర్‌రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. గాయపడ్డ వారిని హుటాహుటిన సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. కలెక్టర్ ఎస్.వెంకటరావు, జిల్లా ఎస్పీ రాహూల్‌హెగ్డే ఆసుపత్రిలో చికిత్స పొం దుతున్న వారిని పరామర్శించారు. జరిగిన సంఘటనపై ఆరా తీశారు. మోతె పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. బస్సు ప్రమాదంలో చనిపోయిన వ్యవసాయ కూలీలను ఆదుకోవాలని, తీవ్రంగా గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘంజిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు కోరారు. మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం రూ.30లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు. గాయ పడ్డ వారికి రూ.1లక్ష చొప్పున ఆర్థిక అందించాలని కోరారు.భవిష్యత్తులో ఇలాంటి సం ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.




రోడ్డుప్రమాదంలో మృతిచెందిన మహిళలు(ఫైల్)

# జిఎస్ఐ సమాచారంతో దేశ సుస్థిరాభివృద్ధి

### నేషనల్ జియోసైన్స్ డాటా రిపోజిటరీ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీ పై వర్క్‌షాప్

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** జిఎస్ఐ పరిశోధన సంస్థ సేకరించిన డేటాతో ఖనిజ అన్వేషణతో పాటు వ్యవసాయం, పర్యావరణం, ఆరోగ్యప్రమాణాలు నిర్దేశించేందుకు కార్యచరణ ప్రణాళిక తయారించుకొని మానవ జీవనశైలిని మరింత సుఖవంతంగా రూపొందించుకొనే అవకాశం ఉందని తెలంగాణ ప్రభుత్వ భూగర్భశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బెన్హూర్ మహేశ్ దత్త ఎక్క అన్నారు. నేషనల్ జియోసైన్స్ డాటా రిపోజిటరీ అండ్ ఎమర్జింగ్ టెక్నోలోజి సదుస్సలో ఆయన బుధవారం ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.ఎన్‌జిడిఆర్‌పోర్టల్‌లో ఉన్న సమాచారం ద్వారా దేశంలో సుస్థిరమైన అభివృద్ధి అన్నిరంగాల్లో సాధించడానికి వీలవుతుందని అన్నారు. ప్రైవేటు సంస్థలు కూడా ఈ సమా చారం దేశాభివృద్ధికి వాడుకోవడానికి జిఎస్ఐ అధికారులు సహకారం అందిస్తారని తెలిపారు. ఖనిజ అన్వేషణ భౌగోళిక పర్యావరణ అధ్యయనం ప్రకృతిలో జరిగే మార్పులను అధ్యయనం చేయడానికి ఈ సమాచారం ఉపయోగపడుతుం దని చెప్పారు. జిఎస్ఐ దక్షిణ భారత ప్రాంతీయ అధికారిఏడిజి విభాగపు అధిపతి సిహెచ్ వెంకటేశ్వరావు మాట్లాడుతూ ఎన్‌జిడిడిఆర్ వెబ్‌సై ట్ నుంచి ఉచితంగా లభించే డాటాను ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ మెషిన్‌లర్నింగ్ టెక్నిక్ వంటి ఉత్పత్తి చేయడానికి కూడా ఉపయోగించుకోవచ్చని ఆయన తెలిపారు. పట్టణ ప్రణాళిక,పర్యావరణ నిర్వహణ, ఖనిజ అన్వేషణ సాంకేతిక ఆధారిత అంశాలను జిఎస్ఐ డాటను జోడించి మంచిఫలితాలు మానవ నాగరికతను మరింత ముందుకు తీసుకెళ్ళడానికి వీలవుతుందని ఆయన తెలిపారు. జియో కెమికల్,జియో ఫిజి కల్ జియోలాజికల్ బేస్‌లైన్ పరిశోధనలు వంటి డాటాలు కొత్త ఆవిష్కరణలకు ఉపయోగించుకొనేలా రూపొం దిస్తున్నామని వివరించారు. ఈ వర్క్‌షాప్‌లో లాలన్ ప్రసాద్‌సింగ్‌తోపాటు శాస్త్రజ్ఞులు పాల్గొన్నారు.



# ఆ రాణి మానవత్వానికి మారు పేరు



ఆమె.. ఒ మహారాణి.. ప్రపంచంలోకెల్లా అతి పెద్ద భవనం ఆమె నివాసం.. భారత రాజకుటుంబాల్లోకెల్లా అత్యంత సౌందర్యరాశిగా ఫోర్బ్స్ గౌరవాన్నీ అందుకున్నారు. మానవతావాదిగానూ పేరొందారు. ఆమె గైక్వాడ్ రాణి రాధికా రాజే. బరోడా షాలు చీరను పునరుద్ధరించడంతోపాటు తనదైన చీరల సేకరణతో ఇన్‌స్టాలోనూ సందడి చేస్తున్నారు.!

రాధికా రాజే వాంకానేర్ రాజకుటుంబపు వారసురాలు. గైక్వాడ్ రాజవంశానికి చెందిన హెచ్‌ఆర్‌హెచ్ సమర్జిత్ సింగ్‌ని వివాహం చేసుకుని బరోడా (వడోదర) సంస్థానంలోకి కోడలిగా అడుగుపెట్టారామె. రాణీవాసమంటే..పట్టు పీతాంబరాలు, ధగధగలాడే నవరత్న ఖచిత హారాలూ ధరించి మేలి ముసుగులో రాచరికపు పరదాల మధ్య ఉండిపోవాలనుకోలేదామె. సంప్రదాయ సంకెళ్లను తెంచుకుని.. సామాజిక సేవకై కదిలారు. వేలమంది చేతివృత్తుల వారికి చేయూతనిస్తున్నారు. ఈ విషయంలో తండ్రి డాక్టర్ తండ్రి డాక్టర్ ఎమ్ కె రంజిత్ సింగ్ ఝాలా లక్షణాలే తానూ పుణికిపుచ్చుకున్నానని గర్వంగా చెబుతారామె. ఐఎఎస్ అధికారిగా పనిచేయాలనే లక్ష్యంతో తన రాచరికపు గుర్తింపునే త్యజించారాయన. అంతేకాదు, భోపాల్ విషవాయువు ప్రబలినప్పుడు అక్కడికి కమిషనర్‌గా వెళ్లి అలుపెరగని సేవలందించారు. అది చిన్నారి రాధికపై చెరగని ముద్రవేసింది. తర్వాత వారి కుటుంబం ఢిల్లీకి మారింది. అక్కడ సాధారణ జీవనశైలినే అనుసరించారు. రాధిక, ఆమె చెల్లి.. బడికి వెళ్లడానికి ప్రభుత్వ బస్సులనే వినియోగించుకునేవారట. రాధికకు చదవటం, రచనలు చేయడమంటే చాలా ఇష్టం. ఆమె ఢిల్లీలోని లేడీ శ్రీరామ్ కాలేజీలో ఇండియన్ హిస్టరీలో పిజి చేశారు. 2002లో బరోడా యువరాజు సమర్జిత్ సింగ్‌ని వివాహం చేసుకోకముందు ఓ ఆంగ్ల పత్రికలో కొన్నాళ్లు జర్నలిస్టుగానూ పనిచేశారు.

**అమ్మదే ఆ ఆలోచన...**
రాజకుటుంబంలో పుట్టినా.. జీవితంలో ఎన్నో ఎత్తు పల్లాలను చూశానంటారామె. అంతేకాదు, తానెప్పుడూ రాచరికపు అంతస్తుల్లో జీవించాలని అనుకోలేదనీ చెబుతారు. 'చదువుతూనే జర్నలిస్టుగా పనిచేశా. రాజకుటుంబ యువతిగా ఇదంతా ఎంత అసాధారణ విషయమన్నది అప్పటికి నాకు తెలియదు. మా కజిన్స్ అందరికీ ఇరవై ఏళ్లకే పెళ్లిళ్లయిపోయాయి. సమర్జిత్‌తో వివాహమైనా.. ఉన్నత చదువులు చదవాలనే నా కోరికను ఆయన ప్రోత్సహించారు. అయితే, నా ఆలోచనలకూ, స్వతంత్ర భావాలకూ అమ్మ ఓ కారణం. ఆవిడ మమ్మల్ని ఎవరిపైనా ఆధారపడకుండా పెంచారు' అని గుర్తు చేసుకుంటారామె. రాధిక మెట్టినింట అడుగుపెట్టాక ప్యాలెస్ గోడలపై ఉన్న రవివర్మ చిత్రాలనూ, ఆ పెయింటింగ్‌ల్లోని వస్త్రాలనూ చూసి ఆశ్చర్యపోయారు. గైక్వాడ్ వంశ మహారాణులైన శాంతాదేవి, మృణాళినీ దేవి, అలౌకికారాజే, అంజనారాజే, ఇందిరారాజే, జమ్నాబాయి, చిమ్నాబాయిలు ఆ చిత్రాల్లో ధరించిన వివిధ చేనేత చీరలకి పునరుజ్జీవనం తేవాలనుకున్నారు. రాధిక, వాళ్లత్తగారితో కలిసి స్థానిక నేతపనివారి సాయంతో అలాంటి చీరల్ని నేయించారు. వీటిల్లో రాజ్‌కోట్ పటోలా, బనారస్, కాటన్ చందేరీ, బరోడా షాలు వంటివెన్నో ఉన్నాయి. ఇవన్నీ తీసుకెళ్లి ముంబయి వేదికగా ఎగ్జిబిషన్ పెడితే ఒక్కటీ మిగల్లేదట. దాంతో తర్వాత దేశవిదేశాల్లోనూ ప్రదర్శించారు. ఈ పనివల్ల అక్కడి చేనేత కార్మికులకు గుర్తింపుతో పాటు ఉపాధీ లభించింది. మహారాజా ఫతేసింగ్ మ్యూజియం, మహారాణి చిమ్నాబాయి స్త్రీ ఉద్యోగాలయ, సిడిఎస్ ఆర్ట్ ఫౌండేషన్‌ల ద్వారా ఎన్నో స్వయం ఉపాధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు రాధిక. దర్పాన్ని ప్రదర్శిస్తే వచ్చే గుర్తింపు కంటే.. ఎదుటివారికి సాయపడితే వచ్చే సంతృప్తి అంటేనే నా కిష్టం. నచ్చిన రంగాన్ని ఎంపిక చేసుకుని.. మనసుకి నచ్చినట్టు జీవించమనీ మా అమ్మాయిలకూ చెబుతున్నా అంటారామె. దీంతో పాటు ప్రస్తుతం ప్యాలెస్‌లోని విలువైన ఆస్తులను డిజిటలైజ్ చేసే పనిలో ఉన్నారు. అంతేనా, రాజకుటుంబాలకు చెందిన అత్యంత ధనవంతురాలగానే కాకుండా భారత రాజవంశ స్త్రీలలో కెల్లా సౌందర్యవతిగానూ ఫోర్బ్స్ గుర్తింపునిచ్చింది.



**పన్నెండేళ్లు పట్టింది......** భారతదేశంలోనే ఖరీదైన, విలాసవంతమైన ఇల్లు ముఖేష్ అంబానీ ఎంటీలియానే అనుకుంటాం కానీ, విస్తీర్ణంలో దాని మించిన నివాసభవనం ఒకటుంది. అదే 'లక్ష్మీవిలాస్ ప్యాలెస్' గుజరాత్‌లోని బరోడా (వడోదర)లో ఉంది. 500 ఎకరాల్లో 176 గదులతో నిర్మించిన ఇది ప్రపంచంలోనే అతిపెద్ద ప్రైవేట్ నివాసాల్లో ఒకటి. బకింగ్‌హామ్ ప్యాలెస్ కన్నా నాలుగురెట్లు పెద్దది. బరోడా రాజు కుటుంబం గైక్వాడ్ వంశస్థులైన హెచ్‌ఆర్‌హెచ్ సమర్జిత్ గైక్వాడ్, రాధికారాజేలు దీన్ని నిర్వహిస్తున్నారు. ఈ రాజప్రాసాదాన్ని నిర్మించడానికే పన్నెండేళ్లు పట్టిందట.

# జుట్టుకి తమలపాకు !



**పెళ్లిళ్లకైనా, పేరంటానికైనా తమలపాకులది ప్రత్యేక స్థానం. ఇవి సంప్రదాయాన్నే కాదు. ఆరోగ్యాన్నీ అందాన్నీ కూడా సంరక్షిస్తాయట. ముఖ్యంగా ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ ఎ,బి 1, బి2, సిలు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కురుల ఎదుగుదలకు సాయం చేస్తాయట.**

✦ జుట్టు పొడిబారి చిట్లిపోతుంటే కొన్ని తమల పాకులను ముద్దలా చేసి రెండు స్పూన్ల తేనె కలిపి జుట్టుకి రాసుకోవావలి. అరగంటాగి గోరువెచ్చని నీటితో తలస్నానం చేయాలి. ఇందులోని పోషకాలు మాడును ఆరోగ్యంగా ఉంచుతూ చివర్లు చిట్లకుండా కాపాడతాయి. తేమను కోల్పోనివ్వకుండా చేస్తాయి.

✦. ఒక్కోసారి కాలుష్యం పోషకాల లేమి వంటి కారణాలతో జుట్టు రాలి పల్చగా అవుతుంది. ఇలాంటప్పుడు ఐదు తమలపాకులను ముద్ద చేసి అందులో రెండు స్పూన్ల కొబ్బరినూనె, చెంచా ఆముదం కలపాలి. దీన్ని మాడు నుంచి చివర్ల వరకు రాసి 20 నిమిషాల పాటు ఆరనివ్వాలి. ఆపై తలస్నానం చేస్తే సరి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే జుట్టు ఒత్తుగా పెరుగుతుంది.

✦ అయిదారు తమలపాకులు, కొన్ని మందార పూలు, కరివేపాకు, తులసి ఆకులను మిక్సీలో వేసి మెత్తని పేస్ట్ చేసుకోవాలి. ఇందులో రెండు చెంచాల కొబ్బరినూనె కలిపి జుట్టుకు రాసి అరగంటాగి కడిగేసుకోవాలి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే కురులు చిట్లకుండా ఉంటాయి.


# సొగసైన రత్నాల వడ్డాణం







వేడుకల్లో సంప్రదాయంగా సందడి చేయాలనుకునే ఆడపిల్లల ఆభరణాల్లో వడ్డాణాలు లేకుంటే ఎలా? అలాగని సాదా డిజైన్లను మెచ్చే తరం కాదిది. హంగులతో ఆడంబరంగా కనిపించాలని కోరుకునేవారే ఎక్కువ. పైగా అవన్నీ ఒకదానికొకటి మ్యాచ్ అవ్వాలనీ భావిస్తున్నారు. పసిడి నగలకు అదేతరహాలో, డైమండ్ హారాలకు వజ్రాల వడ్డాణం మ్యాచింగ్ చేయడం తెలిసిందే. టెంపుల్ జ్యూయెలరీకి పాతకాలం నాటి ఒంపులు తిరిగిన సాదా వడ్డాణాల స్థానంలో.. పసిడి పూసలూ, లక్ష్మీరూపులూ, ఏనుగుల వంటి అలంకరణలెన్నో వచ్చి చేరాయి. ఇప్పుడవన్నీ కాస్త వెనుకబడి.. కుందన్లూ, అన్‌కట్ డైమండ్లు ట్రెండింగ్‌లోకి వచ్చాయి. ఇవి కూడా నెక్లెస్‌లూ, గొలుసులూ, గాజులూ, చెవిపోగులకే పరిమితం కాలేదు. జతగా ఎంచుకునే వడ్డాణాల్లోనూ కెంపులూ, పచ్చలూ, కుందన్లూ, అనకట్ డైమండ్లూ.. వంటి జాతి రత్నాలెన్నో ఒదిగిపోతున్నాయి. సొగసైన నడుము ఒంపుల్లో కుదురుకుని మురిపిస్తున్నాయి. ఆ ముచ్చటైన నడుము నగను చూస్తే మీరు మాత్రం ముచ్చటపడకుండా ఉంటారా? ఓసారిటు లుక్కేయండి.









# గట్టిగా చదివితే మంచిదే ..



కొంతమంది పిల్లలు గట్టిగాబయటకు చదివితే నెమ్మదిగా చదవలేవా అంటూ తిడుతుంటాం. కానీ ఇలా పుస్తక పఠనం చేయడం వల్ల కొన్ని ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు. నిపుణులు. అవేంటంటే..

❖. పిల్లలు పుస్తకంలో పదాలను గుర్తిస్తూ బయటకు చదివేటప్పుడు వాటిని గుర్తుంచుకోవడానికి ప్రయత్నిస్తారు. అంతేకాదు విషయాన్ని సులభంగా గ్రహించగలుగుతారు. ఇది వారిలో జ్ఞాపకశక్తి పెంచుతుంది.

❖..విని నేర్చుకునే వారిని ఆడియో లెర్నర్స్ అంటారు. ఇలాంటివారు దేన్నైనా శ్రద్ధంగా వినడానికి ప్రయత్నిస్తారు. వారిలో భాషానైపుణ్యం మెరుగుపడి చిన్నతనం నుంచే ఉచ్ఛారణ అలవాటు అవుతుంది. పదాలు సులభంగా నేర్చుకుంటారు.

❖. చాలామంది పిల్లలకు చదవమంటే చిరాకు వస్తుంది. అదే గట్టి చదువు అంటే మాత్రం ఎంతో హుషారుగా ఉంటారు. దీని వల్ల వారిలో ఉన్న ఒత్తిడి, ఆందోళనలు దూరం అవుతాయని అంటూన్నారు నిపుణులు.

**చెలిచిట్కా**

సూప్‌ను స్టవ్‌మీద నుండి దించి రెండుచెంచాల పాలమీగడ కలపండి రుచిగా ఉండటమే కాక చిక్కదనం వస్తుంది.

# తగిన నిద్ర, ఆహారం చాలు..



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

ప్రశ్న: నేను ప్రభుత్వ బాలికల సంక్షేమ గృహం వార్డెన్‌గా పని చేస్తున్నాను. ఇక్కడ ఉన్న పేదపిల్లల్లో చాలా మంది ఉన్నతమైన లక్ష్యం కలిగి ఉన్నారు. వారిలో మంచి తెలివి తేటలు ఉన్నాయి. అయితే కొంత మందిలో తగిన జ్ఞాపకశక్తి, ఏకాగ్రత కనిపించడంలేదు. రాత్రి 11 గంటల వరకు చదివిస్తున్నాము. ఉదయం నాలుగు గంటలకు నిద్రలేపి చదివించడానికి ప్రయత్నిస్తున్నాము. కొందరు అటు ఇటు దొర్లి అర్థగంట ఆలస్యంగా లేస్తున్నారు. అందరినీ ఒక చోట చేర్చి 15 నిమిషాలపాటు ధ్యానం చేయిస్తున్నాము. ఇలా ధ్యానం చేస్తే రెండు గంటలు నిద్రపోవడంతో సమానం అంటారు. అలాగే రోజు ధ్యానం చేస్తే జ్ఞాపక శక్తి, ఏకాగ్రత వృద్ధి పొందుతుందని అంటారు. అయినా మా పిల్లలు కొందరిలో ఎలాంటి మార్పు రావడం లేదు. మార్చి నుంచి పరీక్షలు ప్రారంభం అవుతాయి. మా హాస్టల్లో పదవ తరగతి, ఇంటర్ చదివే పిల్లలు ఎక్కువగా ఉన్నారు. వంద శాతం విద్యార్థులను పాస్ అయ్యేలా చదివించడం లక్ష్యంగా పెట్టుకున్నాము. రక రకాలుగా వారి ప్రేరణ కల్పించి బాగా చదివించే ప్రయత్నం చేస్తున్నాము. అయినా కొంత మంది అనుకున్న స్థాయిలో సామర్థ్యం చాటుకోలేకపోతున్నారు. దీనికి ఏవైనా మందులు వాడితే మంచిదా, ఇంకేవైనా మంచి ధ్యాన పద్ధతులు ఉన్నాయా అన్నది తెలుపగలరు. అలాగే పిల్లల్లో మరింత స్వయం ప్రేరణ కలిగించే పద్ధతులను తెలపండి.

**- ఒక సోదరి, రాజమండ్రి**



జవాబు : అమ్మా పేద పిల్లలను ఉన్నతులను చేయాలి అన్న మీ లక్ష్యం ప్రసంశనీయం గురిలేని బాణం, మార్గం తెలియని లక్ష్యం పని చేయవు. ప్రేరణ కలిగించడం, ధ్యానం చేయించడం ద్వారానే పిల్లలు అందరూ పాసవుతారని ర్యాంకులు సాధిస్తారను కోవడం పొరపాటు ఆ రెండూ మంచిదే కానీ వాటిపైనే పూర్తిగా ఆధారపడడం శ్రేయష్కరంకాదు. శక్తిలేని వ్యక్తిని ఎంత ప్రేరేపించినా సామర్థ్యం పెరగదు. అంటే ఇంధనం లేకుండా వాహనం నడవడం సాధ్యం కాదు. అన్నట్టు అన్ని విషయాలు అర్థం చేసుకోవాలి. శారీరక సామర్థ్యం, మానసిక దృఢత్వం, సామాజిక స్పృహ ఉన్నవారు నిరంతరం స్వయం ప్రేరణ పొంది అనుకున్న లక్ష్యాలను సాధిస్తుంటారు. కాబట్టి మీ హాస్టల్ పిల్లలకు మంచి పోషక ఆహారం పెడుతున్నారా అన్నది ఆలోచించండి. శరీరం మెదడు బాగా పనిచేయాలి అంటే శక్తి అవసరం. అలాగే తగినంత నిద్ర విశ్రాంతి కావాలి. పోషక ఆహారం తగినంత నిద్ర లేకుండా జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెంచడం సాధ్యంకాదు. అలాగే విషయ పరిజ్ఞానం లేకుండా చదివింది గుర్తు ఉండదు. కాబట్టి పిల్లల శారీరక, మానసిక సామర్థ్యం, ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపండి. కాగా 15 నిమిషాలు ధ్యానం చేస్తే రెండు గంటల నిద్రపోవడంతో సమానం అనడానికి ఎలాంటి తార్కాణాలు లేవు. ధ్యానం నిద్రతో సమానం కాదు. ధ్యానం చేస్తే బలహీనమైన శరీరం శక్తిని పొందదు. అయితే శక్తివంతమైన శరీరం ధ్యానంతో మరింత చురుకుదనం సంతరించుకుంటుంది. ధ్యానం ప్రత్యామ్నాయం కాదు, సహాయకారి మాత్రమే అన్నది గుర్తించాలి. ఇక ఏకాగ్రత జ్ఞాపకశక్తిని పెంచేమందులు లేవు. మంచి పోషక విలువలు ఉన్న ఆహారమే మంచిది. నీరసం నిస్సత్తువ ఉన్నవారికి తాత్కాళికంగా మల్టీవిటమిన్ మాత్రలు ఇస్తారు. కాబట్టి, అనవసర ప్రయోగాలు, ప్రయాసలు మాని సహజ సిద్ధమైన పద్ధతులపై శ్రద్ధ చూపండి.


**వ్యధ**

# పోషకాల పనస..



**వేసవిలో విరివిగా దొరికే పండ్లలో** పనస కూడా ఒకటి. పండిన పనస తొనలతో రుచి మాత్రమే కాదు. ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఇతర పండ్లతో పోలిస్తే విటమిన్లు, ఫొలేట్, నియాసిన్, పొటాసియం, మెగ్నీషియం ఎక్కువగా ఉంటాయి. దీంట్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని కణాలను దెబ్బతినకుండా కాపాడతాయి. అధికంగా ఉండే పైబం జీర్ణక్రియ సక్రమంగా జరిగి మలబద్ధకాన్ని నిరోధిస్తుంది. అల్సర్, మధుమేహం, గుండెపోటు, రక్తపోటు తదితర సమస్యలు దూరమవుతాయి. ఇందులో ఉండే సి విటమిన్ చర్మం, శిరోజాలను సంరక్షిస్తుంది. వ్యాధి నిరోధక శక్తి కూడా పెరుగుతుంది. క్యాన్సర్ నిరోధకాలుగా పనిచేసే ఫైటో న్యూట్రియంట్స్ పనసలో పుష్కలంగా ఉంటాయి. క్యాన్సర్ సమస్యని కూడా దూరం చేస్తుంది. ఖనిజాలు, లవణాలు, థైరాయిడ్ గ్రంథి ఆరోగ్యాన్ని కాపాడతాయి. అధిక ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగించడటమే కాక బరువును అదుపులో ఉంచుతుంది. ఇనుము రక్తహీనతను తగ్గిస్తుంది. విటమిన్ ఎ కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఫుడ్ అలర్జీ ఉన్న వారు పనస పండుకి దూరంగా ఉంటేనే మంచిదట.

దీంట్లో ఉండే కాల్షియం ఎముకలు గట్టిపడేలా చేసి, విరగకుండా కాపాడుతుంది. పచ్చి పనసతో బిర్యాని కూడా చేస్తారు. పనస పండు గింజలను కష్టంగా తింటారు వీటిల్లో ఎక్కువగా ప్రొటీన్లు ఉంటాయి.



**హల్వా...** పనస తొనలు-కప్పు, కోవా-రెండు చెంచాలు, పంచదార-రెండు చెంచాలు, డ్రైఫ్రైట్స్-పావుకప్పు, నెయ్యి- పావుకప్పు.

**తయారీ :** ముందుగా పనస తొనల్లోని గింజలు తొలగించేసి.. మిక్సీలో వేసి మెత్తగా తిప్పాలి. బాణలి పెట్టుకొని దాంట్లో రెండు చెంచాల నెయ్యి వేసి డ్రైఫ్రూట్స్ వేయించుకొని తీసుకోవాలి. అందులోనే పనసతొనల గుజ్జు వేసి పచిచవాసన పోయేంత వరకూ వేగనివ్వాలి. ఇప్పుడు దాంట్లో మెత్తగా మెదిపిన కోవా, పంచదార వేసి కలపాలి. కడాయికి అంటుకోకుండా దగ్గర పడేంత వరకూ కలుపుతూ ఉండాలి. చివర్లో వేయించిన డ్రైఫ్రూట్స్ వేసుకొని దింపేయటమే.

# ఏది సబబు ?



**ఆధ్యాత్మికం**

ఇది మే 2, 1986లో జరిగిన సంఘటన. దీనిని శ్రీ సుబ్రహ్మణ్యంగారు తెలిపారు పత్రికా ముఖంగా. మానవులకు ఎన్నో కోరికలుంటాయి. సాయివంటి కల్పవృక్షము, కామధేనువు లభ్యమైన తరువాత, సాయిని ఆ కోర్కెలను తీర్చమని కోరకుండా ఉండటము సామాన్యముగా జరగదు. సాయిబాబా కూడా తనను కోర్కెలని కోరవద్దని చెప్పలేదు. ఒకరు కోరిన కోరికలు వేరొక భక్తునకు అతి చిన్నవిగా కనబడి, ఇవి కూడ అడగవలసిన కోర్కెలా? అనిపిస్తుంది.

కుటుంబాన్ని పోషించుకోవటానికి ఏపాటిదైనా ఒక చిన్న ఉద్యోగం చాలుననిపిస్తుంది. సరిగ్గా అదే విషయం చోళ్కరు జీవితంలో జరిగింది. చోళ్కరు సాయిని ప్రార్థించాడు. హరి వినాయక సాఠే డిప్యూటీ కలక్టరు హోదాలో ఉన్నాడు. ఉద్యోగ విషయమై ఆయన సాయిని కోరినాడు. జీవితములో ఎవరి పరిస్థితులు వారివి. వారికి అనుగుణంగానే కోరికలు కోరుకుంటారు. అవి పెద్ద కోర్కెలు, చిన్న కోర్కెలు అని ఉండవు. ఆనాటి అవసరాన్నిబట్టి ఉంటాయి. 29 ఏప్రిల్ 1986లో ఢిల్లీ నుండి బయలుదేరిటప్పుడు సుబ్రహ్మణ్యంగారు. తన ఆఫీసు సిబ్బందిని 2 మేకు బెంగళూరు నిజాముద్దీన్ ఎక్స్‌ప్రెస్‌లో రిజర్వేషన్ చేయించుమని కోరి, షిరిడి చేరినారు. మన్మాడ్‌లో దిగిన ఆయనకు తిరిగి రిజర్వేషన్ దొరకలేదని ఆఫీసు సిబ్బంది చెప్పారు. రైల్వే ఆఫీసులో విచారించగా బెర్తు దొరకదన్నారు.



ఇక ఆయన సాయిని షిరిడీలో దర్శించుకుని మే 2న మన్మాడ్ చేరాడు. ఆనాడు ఊహించనంతమంది ప్రయాణీకులున్నారు. మామూలు పెట్టెలో కాలు పెట్టడానికి కూడా చోటు లేదు. అయితే రిజర్వేషన్‌లేకున్నా ధైర్యంచేసి రిజర్వుడు పెట్టెలో ఎక్కాడు. అది తప్పని అతనికి తెలుసు. సాయిని ప్రార్థించాడు ఆయన. ఎవరో ఒక అరగంట తరువాత సీటు ఖాళీ అవుతుంది ఇస్తానులే అన్నాడు. సంతోషాన్ని వెలిబుచ్చాడు సాయికృపకు. కొద్ది నిమిషాలలోనే అయిదుగురు ఆ పెట్టె నుండి దిగిపోయారు. వాటిలో ఒక దానిని సుబ్రహ్మణ్యానికి ఇచ్చారు. సాయిబాబాకు కృతజ్ఞతలు చెప్పుకుని ప్రయాణించాడు. జీవితంలో సాయిని ఇటువంటి అతి చిన్న కోర్కెలను కోరవాచ్చా? అని కొందరు ఈసడించుకుంటారు. కోర్కెలు కోరటం అసమంజసం కాదు. కానీ, కోర్కె తీర్చమని సాయిపై కోపగించుకోటం కూడా అసమంజసమే.

**- యం.పి.సాయినాథ్**



## బ్యాడ్మింటన్‌కోచ్‌తో తాప్సీ మూడుముళ్లు!

**ముంబయి:** బాలివుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న తాప్సీ పన్ను పెళ్లిపీటలెక్కు తోంది. ఎల్లలు దాటిన ప్రేమతో తాప్సీ డెన్మార్క్ బ్యాడ్మింటన్‌ప్లేయర్ మథియస్ బోతో ప్రేమలో పడింది. 2014లో బో ఇండియా ఓపెన్ ఆడేందుకు వచ్చినపుడు స్టాండ్స్‌లో కూర్చుని ఆతడిని చీర్‌చేసింది. అప్పటికే వీరిపై గుసగుసలు వచ్చాయి. అయితే గోప్యత అంతా కూడా తాప్సీ తమ బంధంపై అధికారిక ప్రకటనచేసింది. రాజ్‌షమాని పాడ్‌కాస్ట్‌లో తమ బంధంపై వెల్లడించింది. పదేళ్లుగా మథియస్‌బోతో తాను రిలేషన్‌లో ఉన్నట్లు తెలిపింది. ఇప్పుడిక ప్రేమను పెళ్లిపీటలు ఎక్కించేందుకు సిద్ధం అయ్యారు. ఉదయ్‌పూర్ పేలస్‌లో అతికొద్దిమంది తెలిసిన బంధువులు, సన్నిహితుల సమక్షంలోనే వీరు పెళ్లిపీటలెక్కుతున్నట్లు చెపుతున్నారు. మథియస్‌బో 1980 జులై11న డెన్మార్క్‌లో జన్మించాడు. 1998లో అంతర్జాతీయ బ్యాడ్మింటన్‌లో ప్రవేశించి అనతికాలంలోనే ప్రపంచ నంబర్‌వన్ స్థానానికి వచ్చాడు. రెండుదశాబ్దాలపాటు విజయవంతమైన ఆటగాడిగా కొనసాగిన మథియస్‌బో 2020లో రిటైర్మెంట్‌ప్రకటించాడు. ఆ క్రమంలోనే బ్యాడ్మింటన్‌స్టార్ చిరాగ్‌శెట్టి సూచనమేరకు కోచ్‌గా వచ్చాడు. చిరాగ్‌శెట్టి, సాత్విక్‌సాయిరాజ్‌రంకిరెడ్డి సహా భారత బ్యాడ్మింటన్ డబుల్స్ టీమ్‌కు మార్గనిర్దేశంచేస్తున్నాడు. తనప్రేయసి తాప్సితో కలిసి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం మథియస్‌కు అలవాటు. ఇటీవలే వీరిద్దరూ నన్హీకాలి ప్రాజెక్టులోభాగమైన బాలికా విద్య ఆవశ్యకతను చాటి చెప్పేప్రచారంచేస్తున్నారు.

## ఆర్సీబీ శ్రేయాంకకు ప్రపోజల్!



**బెంగళూరు:** మహిళల ఐపిఎల్ 2024 లో భాగంగా గుజరాత్‌జెయింట్స్ రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య జరిగిన మ్యాచ్ సందర్భంగా ఒక ఆసక్తికరపరిణామంచోటు చేసుకుంది. ఆర్సీబీ ప్లేయర్ టీమిండియా బౌలింగ్‌ఆల్‌రౌండర్ శ్రేయాంక పాటిల్‌కు స్టాండ్స్‌లో ఉన్న ఓ అభిమానినుంచి పెళ్లిప్రపోజల్ వచ్చింది. ఆర్సీబీ ఇన్నింగ్స ఏడో ఓవర్ సందర్భంగా ఈఘటన చోటుచేసుకుంది. స్టాండ్స్‌లో ఉన్న ఒక వ్యక్తి విల్‌యుమ్యారీమీ శ్రేయాంక అంటూ రాసి ఉన్న ప్లకార్డునుప్రదర్శించాడు. ఆ ప్లకార్డ్‌పై హార్ట్ సింబల్‌తోపాటు ఆతనిపేరు కన్నడలో రాసి ఉంది. ఈ సీన్‌లైవ్‌లోకి రాగానే డగౌట్‌లో ఉన్న ఆర్సీబీ ప్లేయర్లు నవ్వుకున్నారు. క్రీడాప్రాంగణాల్లో ఇలా జరగడం కొత్తేమీ కాదు.
గతంలో చాలాసందర్భాల్లోక్రీడాకారులు ఇలాంటి ప్రపోజల్స్ అందుకున్నారు. గతంలో మాజీ టెన్నిస్‌క్రీడాకారిణిని స్టెఫీ గ్రాఫ్ అందుకున్న పెళ్లిప్రపోజల్ బాగా హైలైట్ అయింది. బెంగళూరుకు చెందిన శ్రేయాంక ఆర్సీబీతోపాటు కర్ణాటక, టీమిండియా, గయానా అమెజాన్ వారియర్స్‌కుప్రాతినిద్యం వహిస్తోంది. ఈ యువతి టీమిండియా తరపున రెండు వన్డేలు నాలుగు వికెట్లుతీసింది. ఆరు టి20ల్లో ఎనిమిది వికెట్లు తీసింది. గుజరాత్‌తోజరిగిన మ్యాచ్‌లో కూడా ఆమె కీలకంగానిలిచింది.

## ఒకే మ్యాచ్‌లో బాబాయ్ అబ్బాయ్‌ల ఇన్నింగ్స్




**దుబాయి:** అంతర్జాతీయ క్రికెట్‌లో బాబాయ్ అబ్బాయి కలిసి టోర్నీ ఆడుతున్న వైనం ఇపుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఐర్లాండ్ ఆఫ్ఘనిస్తాన్‌మధ్య జరుగుతున్న ఏకైక టెస్టులో ఈ అద్భుతం ఆవిష్కరించారు. ఆఫ్ఘన్ తరపున స్టార్ బ్యాటర్‌గా ఉన్న ఇబ్రహీం జద్రాన్, తన బాబాయ్ అయిన నూర్ అలి జద్రాన్‌తో కలిసి ఆఫ్ఘనిస్తాన్ ఇన్నింగ్స్‌ను షురూచేసాడు. ఇబ్రహీం వయసు 22 ఏళ్లుకాగా నూర్ ఆలీకి 35 ఏళ్లు. ఐర్లాండ్‌తో అబూదాబి వేదికగా జరుగుతున్న తొలి టెస్టు వేదిక అయింది. నూర్ ఆలీజద్రాన్ 2009లోనే ఆఫ్ఘన్ తరపున వన్డేలు ఆడినా తర్వాత జాతీయ జట్టుకు దూరం అయ్యాడు. ఇటీవలే దేశవాళీల్లో రాణించి మళ్లీ టెస్టుజట్టులోకి వచ్చాడు. శ్రీలంకతో జరిగిన ఏకైక టెస్టులో నూర్ ఆలీ తన అల్లుడయిన ఇబ్రహీం జద్రాన్‌చేతినుంచే అరంగేట్రక్యాప్ అందుకున్నాడు. తాజాగా ఐర్లాండ్‌తో సిరీస్‌లో ఇదనదరూ కలిసి ఆఫ్ఘన్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించారు. ఈ ఇద్దరూ కలిసి ఆడుతున్న ఫోటోలు విడియోలు ఇపుడు వైరల్ అవుతున్నాయి. లేటు వయసులో జాతీయ జట్టులోకి వచ్చిన అల్లుడితోకలిసి మ్యాచ్ ఆడుతున్న నూర్ ఆలీ తొలిమ్యాచ్‌లో ఆకట్టుకోలేదు. 27 బంతులు ఎదుర్కొన్న ఆతడు ఏడు పరుగులేచేసి ఔట్ అయ్యాడు. ఇబ్రహీం జద్రాన్‌మాత్రం అర్ధశతకం దాటి 53 పరుగులుచేసిరాణించాడు.



### మూడోసారి త్రండి అయిన
## కేన్‌విలియమ్సన్

**వెల్లింగ్టన్:** న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ కేన్ విలియమ్సన్ ఆతడి సతీమణి సారా రహీమ్ మరోసారి తల్లితండ్రులయ్యారు. తాజాగా తన చిన్నారిని ఎత్తుకుని ఉన్న ఫోటోను కేన్ సోషల్‌మీడియాలో పోస్టుచేసాడు. దంపతులకు అంతకుముందు ఇద్దరు పిల్లలు, మూడేళ్లకుమార్తె, ఒకటిన్నరేళ్ల కుమారుడున్నారు. ప్రపంచంలోనే అందమైన చిన్నారికి స్వాగతం సురక్షితమైన రాకకోసం ఎదురుచూసాం. మున్ముందు ప్రయాణం అద్భుతంగా ఉండనుంది అని కేన్ తన పోస్టుకు క్యాప్షన్ ఇచ్చాడు. కేన్ విలియమ్సన్ ఈ పోస్టుపెట్టగానే ఆతడికి శుభాకాంక్షలు చెపుతూ వస్తున్న ట్వీట్లు వేలల్లో ఉన్నాయి. 2015నుంచి రిలేషన్‌షిప్‌లో ఉంటున్న కేన్ సారాలు ఇప్పటివరకూ తమ పెళ్లిని అధికారికంగా ధృవీకరించలేదు. 2020లో ఈ జోడీకి పాప పుట్టింది. 2022మేలో బాబు పుట్టాడు. తాజాగా స్వదేశంలో ఆసీస్‌తో ముగిసిన టి20 సిరీస్‌కు మిస్ అయిన విలియమ్సన్ ఫిబ్రవరి 29 నుంచి మొదలుకాబోయే రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌కు మాత్రం వస్తాడు.

## బిసిసిఐ సెంట్రల్ కాంట్రాక్టు కోల్పోయిన ఇషాన్, అయ్యర్!



**న్యూఢిల్లీ:** భారత క్రికెట్‌ఫాన్స్ అంచనావేసిందే నిజం అయింది. రంజీల్లో ఆడమని ఎంతచెప్పినా వినకుండా ఉనక్న ఇషాన్‌కిషన్, శ్రేయస్ అయ్యర్‌లు బిసిసిఐ సెంట్రల్‌కాంట్రాక్టును నష్టపోయారు. తాజాగా ప్రకటించిన బోర్డు సెంట్రల్ కాంట్రాక్టు ఆటగాళ్ల జాబితాలో వీరిద్దరిపేర్లు లేవు. ప్రస్తుతం బిసిసిఐ సెంట్రల్ కాంట్రాక్టు ఉన్న ఆటగాళ్లలో రోహిత్; కోహ్లి, బుమ్రా, జడేజా ఏప్లస్‌స్థానాల్లో ఉంటే బికేటగిరినుంచి శ్రేయస్; సి కేటగిరినుంచి ఇషాన్‌కిషన్‌ను తొలగించారు. జట్టులో కొంతకాలంనుంచి లేకపోయినాహార్దిక్ పాండ్యా ఏగ్రేడ్ కాంట్రాక్టును నిలుపుకోగా కెఎల్‌రాహుల్, శుభ్‌మన్‌గిల్‌లకు ప్రమోషన్ వచ్చి బినుంచి ఏకేటగిరికి వచ్చారు. గత ఏడాది బిసిసిఐ సెంట్రల్ కాంట్రాక్టులో లేని యశస్వి జైస్వాల్‌ప్రస్తుత ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్‌లో వరుస డబుల్‌సెంచరీలతో రాణించడంతో ఆతనికి నేరుగా బిగ్రేడ్ కాంట్రాక్టు దక్కింది. ఏప్లస్ కేటగిరీలోనిఆటగాళ్లకు వార్షిక వేతనం కింద ఏటా ఏడు కోట్లు దక్కుతాయి. ఏకేటగిరీలోనివాళ్లకు ఐదు కోట్లు, బికేటగిరిలోని వారికి మూడు కోట్లు, సికేటగిరిలోని క్రికెటర్లకు కోటిరూపాయలు వార్షిక వేతనం లభిస్తుంది. ప్రస్తుతం ఏప్లస్ కేటగిరీలో రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లి, జస్‌ప్రీత్‌బుమ్రా, రవీంద్రజడేజాలు ఉంటే ఏ కేటగిరీలో అశ్విన్‌షమీ, సిరాజ్, కెఎల్‌రాహుల్, శుభ్‌మన్‌గిల్; హార్దిక్‌పాండ్యాలుంటారు. బికేటగిరిలో సూర్యకుమార్‌యాదవ్; రిషబ్‌పంత్, కుల్దీప్ యాదవ్, అక్షర్‌పటేల్; యశస్విజైస్వాల్, సికేటగిరీలో రింకూ సింగ్, తిలక్‌వర్మ, రుతురాజ్‌గైక్వాడ్, శార్దూల్‌ఠాకూర్, శివమ్‌దూబే, రవిబిష్ణోయ్, జితేష్‌శర్మ, వాషింగ్టన్‌సుందర్, ముకేష్‌కుమార్; సంజూశాంసన్, అర్షదీప్‌సింగ్; కెఎస్‌భరత్, ప్రసిద్‌కృష్ణ, ఆవేశ్‌ఖాన్, రజత్‌పాటిదార్‌లు ఉన్నారు.



### విహారికి ఆకాశ్‌చోప్రా
## మద్దతు

**ముంబయి:** హనుమవిహారి కెప్టెన్సీ తొలగింపు ఇపుడు చర్చనీయాంశంగా మారింది. రంజీట్రోఫీలో ఆంధ్రా జట్టుకు సారథిగా ఉన్న తోటి సహచరడిని అసభ్యపదజాలంతో మందించాడనే ఆరోపణలతో ఏకంగా



కెప్టెన్సీ నుంచి తప్పించడం గమనార్హం. అధికారపార్టీకిచెందిన కార్పొరేటర్ కుమారుడిని అనడమే దీనికి కారణమని విమర్శలు వచ్చాయి. విహారి ఇకపై ఆంధ్రాజట్టుకు ఆడేదిలేదని చెప్పాడు. భారత మాజీక్రికెటర్ విశ్లేషకుడు ఆకాశ్‌చోప్రా ఈ వ్యవహారంపై స్పందిస్తూ ఇదంతా బురదచల్లేప్రయత్నంగా కనిపిస్తోంది. ఇరువైపులా ఒకరిపై ఒకరు ఆరోపణలుచేసుకుంటున్నారు. సోదరభావంతో ప్లేయర్లకు ఒక విషయం చెపుతున్నా. సహచరులపై ఎప్పుడూ నమ్మకం ఉంచాలి. హనుమ విహారి సాధారణ ఆటగాడిగానే కాకుండా గతంలో ఆంధ్రాకోసం, టీమిండియా కోసం ఒంటిచేత్తో మ్యాచ్‌లు ఆడిన ట్యాలెంట్ ఉన్న టగాడు. ఆతడికెరీర్ అద్భుతంగా ఉంద. ఇ రంజీట్రోఫీలో ఆంధ్రాజట్టును సెమీస్‌కు క్వాలిఫైచేయడంలో కీలకంగా నిలిచాడు. సిడ్నీ టెస్టులో గాయమైనా సరే క్రీజులో పాతుకుపోయిన తీరుచూసిన తర్వాత ఆతడిపై గౌరవం పెరిగింది. అందుకే తాను హనుమవిహారి వాదనను నమ్ముతున్నట్లు ఆకాశ్‌చోప్రా తెలిపాడు.

# వాణిజ్యం

## రిటైల్ ఇన్వెస్టర్లకు సెబి వార్నింగ్!

**ముంబై, ఫిబ్రవరి 28:** భారతదేశంలో స్టాక్ మార్కెట్లను రెగ్యులేట్ చేసే సంస్థ సెబి. అక్రమ ట్రేడింగ్ విధానాలను అరికట్టడంతో పాటు పెట్టుబడిదారుల సంరక్షణను ఇది చూసుకుంటుంది. వారిని ఎప్పటికప్పుడు మోసాల నుంచి కాపాడేందుకు హెచ్చరిస్తూనే ఉంటుంది. విదేశీ పోర్ట్ ఫోలియో ఇన్వెస్టర్ మార్గం ద్వారా స్టాక్ మార్కెట్లో ట్రేడింగ్‌ను సులభతరం చేస్తామని చెబుతున్న ట్రేడింగ్ ప్లాట్‌పారమ్‌లకు వ్యతిరేకంగా కేపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబి పెట్టుబడిదారులను హెచ్చరించింది. ఈ ప్లాట్‌ఫారమ్‌లు పూర్తిగా మోసంలో భాగస్వాములేనని రెగ్యులేటర్ తెలిపింది. దీనికి తోడు ఆన్‌లైన్ ట్రేడింగ్ కోర్సులు, సెమినార్‌లు మొదలైన వాటి ద్వారా మోసగాళ్లు ప్రజలను స్టాక్ మార్కెట్లోకి రప్పిస్తున్నారనే వాస్తవాన్ని సెబి గుర్తించింది. సెబీలో రిజిస్టర్ అయిన ఎఫ్‌పిఐలు లేదా ఎఫ్ఐఐల ద్వారా స్టాక్ మార్కెట్‌కు యాక్సెస్‌ను అందచేస్తామంటూ సోషల్ మీడియా సందేశాలు, వాట్సాప్ గ్రూపులు, టెలిగ్రామ్ ఛానెల్‌లు లేదా యాప్‌లకు దూరంగా ఉండాలని సెబీ ఇన్వెస్టర్లను హెచ్చరించింది. మోసగాళ్లు పెట్టుబడిదారులకు గ్యాలం వేసేందుకు వాట్సాప్ లేదా టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగిస్తున్నారు. దీని కోసం ఎలాంటి డీమ్యాట్ ఖాతా కూడా అవసరం లేదని వారు చెబుతున్నట్లు సెబి గుర్తించింది. మోసగాళ్లు తమ స్కీమ్‌లను ఆపరేట్ చేయడానికి వారు తరచూగా తప్పుడు పేర్లతో రిజిస్టర్ చేయబడిన మొబైల్ నంబర్‌లను ఉపయోగిస్తున్నారని మార్కెట్ రెగ్యులేటర్ పేర్కొంది. మోసపూరిత ట్రేడింగ్ ప్లాట్‌ఫారమ్‌లపై ఇప్పటికే సెబీకి అనేక ఫిర్యాదులు అందాయి. ఆ తర్వాత రెగ్యులేటర్ దీనిపై ట్రేడింగ్ ప్లాట్‌ఫారమ్‌లపై ఇప్పటికే సెబీకి అనేక ఫిర్యాదులు అందాయి. ఆ తర్వాత గ్యులేటర్ దీనిపై ఇన్వెస్టర్లను హెచ్చరించింది. ప్లాట్‌ఫారమ్‌లు ఎఫ్‌పిఐతో అనుబంధంగా ఉన్నాయని తప్పుడు క్లెయిమ్స్ చేస్తున్నట్లు వెలుగులోకి రావడంతో సెబి ఇన్వెస్టర్లను వీటికి దూరంగా ఉండాలంటూ అప్రమత్తం చేస్తోంది. భారతీయ ఇన్వెస్టర్లకు సెక్యూరిటీస్ మార్కెట్‌లో పెట్టుబడులకు సంబంధించి ఎఫ్‌పిఐలకు ఎలాంటి సడలింపు ఇవ్వలేదని రెగ్యులేటర్ స్పష్టం చేసింది.




### డెట్ మార్కెట్లోకి రూ.18,500 కోట్ల ఎఫ్‌పిఐలు


**ముంబై, ఫిబ్రవరి 28:** ఫిబ్రవరి నెల 23వ తేదీ నాటికి చూపించిన డేటా ఆధారంగా భారత్ డెట్ (రుణ) మార్కెట్లోకి విదేశీ పెట్టుబడిదారులు రూ.18,500 కోట్లకుపైగా పెట్టుబడులు పెట్టారు. త్వరలో భారత ప్రభుత్వ బాండ్లను జెపి మోర్గాన్ ఇండెక్స్‌లో చేర్చనున్న నేపథ్యంలో ఎఫ్‌పిఐల విలువ పెరిగినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. దీంతో 2024లో ఎఫ్‌పిఐల మొత్తం పెట్టుబడి రూ.38,426 కోట్లకు చేరుకుంది. జనవరిలో భారత డెట్ మార్కెట్లోకి రూ.19,836 కోట్ల పెట్టుబడులు రాగా, ఇది ఆరు సంవత్సరాల కంటే ఎక్కువ నెలవారీ ఇన్‌ఫ్లోగా నిలిచింది. గతంలో 2017జూన్‌లో ఇన్‌ఫ్లో రూ.25,685 కోట్లుగా నమోదైంది. అలాగే సమీక్ష కాలంలో విదేశీ ఇన్వెస్టర్లు ఈక్విటీల నుంచి రూ.424 కోట్లను వెనక్కి తీసుకున్నారు. దీనికి ముందు జనవరిలో రూ.25,743 కోట్లను ఉపసంహరించుకున్నట్లు డేటా చూపించింది. జూన్ 2024నుంచి జెపి మోర్గాన్ ఎమర్జింగ్ మార్కెట్ ఇండెక్స్‌కు భారతప్రభుత్వ బాండ్లను యాడ్ చేస్తుందని గత యేడాది ప్రకటించింది. దీంతో భారతీయ బాండ్‌లను విదేశీ పెట్టుబడిదారులకు మరింత అందుబాటులోకి తెస్తుందని,




రూపాయిని బలపరిచే అవకాశం ఉందని, తద్వారా ఆర్థిక వ్యవస్థకు బలం చేకూరుతుందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. అలాగే భారత మార్కెట్ వృద్ధి కూడా సానుకూలంగా ఉండడంతో విదేశీపెట్టుబడిదారులు దేశీయడెట్ మార్కెట్లలో డబ్బును ఇంజెక్ట్ చేస్తున్నారు. గత యేడాది డిసెంబరులో డెట్ మార్కెట్లో ఇన్‌ఫ్లో రూ.18,302కోట్లు, నవంబర్‌లోరూ.14,800 కోట్లు, అక్టోబర్‌లో రూ.6,381 కోట్లుగా ఉంది. 2023లో మొత్తం ఎఫ్‌పిఐల ప్రవాహాలు ఈక్విటీలలో రూ.1.71లక్షల కోట్లుగా, డెట్ మార్కెట్లలో రూ.68,663 కోట్లుగా నమోదయ్యాయి. వీరంతా కలిసి కేపిటల్ మార్కెట్లోకి 2.4 లక్షల కోట్ల రూపాయలను ఇన్వెస్ట్ చేశారు.

### ఒకటి కంటే ఎక్కువ డీమ్యాట్ ఖాతాలు ఉండొచ్చు..

**ముంబై, ఫిబ్రవరి 28:** స్టాక్ మార్కెట్లో పెట్టుబడి పెట్టేందుకు డీమ్యాట్ తప్పనిసరి. అయితే ఓ వ్యక్తి ఎన్ని ఖాతాలు కలిగి ఉండాలి అని చాలా మందికి డౌట్ వస్తుంది. ఇలా చేయడం వల్ల తారసపడే లాభనష్టాలు గురించి అంతగా అవగాహన ఉండదు. ఈ విషయంపై పూర్తి వివరాలు తెలుసుకుందా. విపరీతంగా పుట్టుకొస్తున్న ఇన్వెస్ట్‌మెంట్ యాప్‌లు, సులభతర ఇంటర్నెట్ యాక్సెస్ కారణంగా స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ చాలా సింపుల్‌గా మారిపోయింది. తద్వారా డీమ్యాట్ ఖాతా ద్వారా ఆన్‌లైన్‌లోనే స్టాక్‌లు, ఇతర సెక్యూరిటీలను కొనుగోలు చేసేందుకు అవకాశం లభించింది. దీంతో మార్కెట్లో పెట్టుబడి పెట్టే రిటైల్ ఇన్వెస్టర్ల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. ఓ వ్యక్తికి ఒకటి కంటే ఎక్కువ బ్రోకర్లతో డీమ్యాట్ ఖాతాలు ఉండవచ్చు. అయితే ఒక డిపాజిటరీ పార్టిసిపెంట్‌కు ఒక డీమ్యాట్ ఖాతాను మాత్రమే నిర్వహించే అధికారం ఉంటుంది. ఒకే ఖాతా ఉంటే స్టాక్‌లు, మ్యూచువల్ ఫండ్‌లు, ఇటిఎఫ్‌లు, బాండ్స్‌లో ట్రేడింగ్ సహా పెట్టుబడి పెట్టడానికి ఒకేచోట అవకాశం లభిస్తుంది. ఒక వ్యక్తి ఒక పాన్ కార్డ్ కలిగి ఉండడానికి అనుమతి ఉంది. అయితే దాన్ని ఉపయోగించి రెండు లేదా అంతకంటే ఎక్కువ డీమ్యాట్ ఖాతాలను తెరవవచ్చు. కొనుగోలుచేసే లేదా విక్రయించే అన్ని సెక్యూరిటీలు పాన్‌కార్డ్‌కి కనెక్ట్ చేయబడతాయి. ఎక్కువ సంఖ్యలో డీమ్యాట్ ఖాతాలు ఉండడంవల్ల అనేక లాభాలు, నష్టాలు కూడా ఉన్నాయి. ఎక్కువ ఖాతాలు ఉండడం వల్ల సమర్థవంతమైన పోర్ట్‌ఫోలియో విభజనకు అవకాశంలభిస్తుంది. దీర్ఘకాలిక, స్వల్పకాలిక పెట్టుబడుల కోసం ప్రత్యేక అకౌంట్స్ వినియోగించుకోవచ్చు. తరచూ జరిపే ట్రేడింగ్ వంటి విభిన్న కేటగిరీలు, పెట్టుబడిల కోసం సపరేట్ పోర్ట్ ఫోలియోను క్రియేట్ చేసుకోవచ్చు. ఐపిఒల కేటాయింపు వంటి సందర్భాల్లో ఇవి ఎంతగానో ఉపయోపడతాయి. వివిధ బ్రోకర్లు అందించే పరిశోధన నివేదికల ప్రయోజనాన్ని పొందవచ్చు. వార్షిక ఖాతా నిర్వహణకు ఎక్కువ ఛార్జీలు వెచ్చించాల్సి రావడం ప్రధాన నష్టంగా చెప్పుకోవచ్చు.




## విప్రో నోకియా నుంచి 5జి ప్రైవేటు నెట్‌వర్క్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:** సాఫ్ట్‌వేర్‌సేవల్లో అగ్రశ్రేణి కంపెనీగా ఉన్న విప్రో, ఫిన్‌ల్యాండ్ టెలికాం గేర్‌మేకర్ నోకియాకంపెనీలు రెండూ కూడా దేశంలోఏ ప్రైవేటు వైర్‌లెస్ నెట్‌వర్క్ ఏర్పాటుకు ఒప్పందంచేసుకున్నాయి. ఈ రెండు కంపెనీల సౌజన్యంతో 5జి ప్రైవేటు వైర్‌లెస్ నెట్‌వర్క్ ఏర్పాటవుతుంది. సంస్థాలు, వాణిజ్య కార్పొరేట్‌లకు 5జి ప్రైవేటు వైర్‌లెస్‌ను సరఫరాచేయడంతోపాటు అందుకు అనుగుణమైన వాణిజ్యవ్యవస్థను కూడా ఏర్పాటు చేసుకుంటాయి. నోకియా నెట్‌వర్క్ నైపుణ్యం విప్రో వ్యూహాత్మ వాణిజ్యం టెక్నాలజీ, కనెక్టివిటీ సామర్థ్యాలు ఈ టైఅప్ ద్వారా మరింత బలపడతాయని విప్రో విభాగం దళపతి జో డేబెక్కర్ అన్నారు. ప్రాథమికంగా వివిధ రంగాల పారిశ్రామిక యాజమాన్యాలకు పరిమిత నెట్‌వర్క్‌లను ఏర్పాటుచేస్తామని రెండుకంపెనీలు సంయుక్తంగా ప్రకటించాయి. భారత్‌లో 5జి నెట్‌వర్క్‌ను ప్రయోగాత్మకంగా రెండు కంపెనీలు ప్రారంభించాయి. రెండు కూడా ప్రైవేటు నెట్‌వర్క్‌లోనే ఉన్నాయి. ఇపుడు వీటికి తోడు విప్రో నోకియా టైఅప్ అయి మొత్తం రంగ ప్రవేశం చేస్తే రానున్న కాలంలో ఈ రెండు కంపెనీల జాయింట్ 5జి మార్కెట్ లీడర్ అవుతుందన్న అంచనాలు ఎక్కువగా ఉన్నాయి.




## సిబ్బంది నైపుణ్యాలపై కంపెనీల ఫోకస్: లింక్డ్ఇన్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:** భారత కంపెనీలు తమ ఉద్యోగుల నైపుణ్యాల పెంపుదలపై దృష్టిసారించినట్లు లింక్డ్ఇన్ పేర్కొంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వర్క్‌ప్లేస్‌లను పునర్నిర్మించడంతో 90శాతం భారతీయ కంపెనీలు 2024లో తమ ఉద్యోగుల నైపుణ్యాలను పెంచడానికి ప్లాన్ చేస్తున్నాయని లింక్డ్ఇన్ 'వర్క్‌ప్లేస్ లెర్నింగ్ రిపోర్ట్' పేర్కొంది. సర్వేలో పాల్గొన్న 50శాతం కంటే ఎక్కువ కంపెనీలు తమ ఉద్యోగుల కోసం ఆన్‌లైన్ శిక్షణ, అభివృద్ధి కార్యక్రమాలను అందచేస్తామని చెప్పాయి. అలాగే దేశంలోని 48శాతం నిర్వాహకులు తమ ఉద్యోగులకు కెరీర్ పురోగతిని సాధించడానికి అవసరమైన అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఉద్యోగ భద్రత కోసం దాదాపు 54శాతం సంస్థలు జెన్ ఏఐ సాధనాలతో ప్రయోగాత్మకంగా చేసే అవకాశాలను అందిస్తున్నాయి. నివేదిక ప్రకారం, కంపెనీలు ఏఐ నైపుణ్యం మాత్రమేకాకుండా సాఫ్ట్ స్కిల్స్ నేర్చుకునే సామర్థ్యం ఉన్న అభ్యర్థులకు విలువ ఇస్తున్నాయి. ముఖ్యంగా కంపెనీలకు మేనేజర్లను నియమించుకోవడంలో సాఫ్ట్ స్కిల్స్ చాలా కీలకంగా ఉంది. ప్రస్తుతం అన్ని వ్యాపారాల్లో కూడా ఏఐని తీసుకొస్తుండడం వల్ల టెక్ నైపుణ్యాల కోసం డిమాండ్ పెరుగుతుంది. నివేదిక పేర్కొన్న దాని ప్రకారం, నైపుణ్యాలపరంగా సాంకేతిక, సాఫ్ట్ స్కిల్స్ రెండింటికీ స్పష్టమైన అవకాశాలు ఉన్నాయి. ఏఐ యుగంలో ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగాల నైపుణ్యాలు 2030 నాటికి 68శాతం మార్పులు చెందుతాయని, సంస్థల్లో విజయం సాధించడానికి టెక్నికల్, సాఫ్ట్ స్కిల్స్ రెండింటినీ నేర్చుకోవడంపై ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు.



## అయిదు కంపెనీల ఇన్వెస్టర్లకు ఇపిఎస్ అలర్ట్!

**ముంబై, ఫిబ్రవరి 28:** గడచిన యేడాది కాలంగా అంతర్జాతీయ రాజకీయ, ఆర్థిక పరిస్థితులు ఐటి సేవల రంగంలో పెను భూకంపాన్ని సృష్టించింది. ఈ రంగంలో ఉపాధి పొందుతున్న లక్షల మంది ప్రత్యక్షంగా, కోట్ల మంది పరోక్షంగా ప్రభావితం అవుతున్నారు. ఈ క్రమలో దేశీయ దిగ్గజ ఐటి కంపెనీల్లో కూడా మందగమనం ఆవరించింది. చాలా కంపెనీలు కొత్త ప్రాజెక్టులు లేక మార్జిన్ల ఒత్తిడిని ఎదుర్కొంటుండగా, మరో పక్క వాటికి ఉన్న పాత ప్రాజెక్టులు సైతం చేజారిపోతున్నాయి. దీంతో కంపెనీలు కొత్త రిక్రూట్‌మెంట్లను దాదాపుగా నిలిపివేశాయి. ఉన్న టెక్కీలను ఎలా తగ్గించాలా అని ఆలోచిస్తున్నాయి. పైగా వేల మంది ప్రాజెక్టులు లేక కొత్త అవకాశాలు రాక బెంచ్‌పై బిక్కుబిక్కుమంటూ ఉద్యోగాల వేట కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో టిసిఎస్, విప్రో, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్, టెక్ మహీంద్రా కంపెనీల షేర్లలో పెట్టుబడులు పెట్టిన వారిలో కూడా గుబులు మొదలైంది. దేశంలోని ఈఐదు అగ్రశ్రేణి టెక్ కంపెనీల ఈక్విటీ షేర్లకు ఎర్నింగ్ ఫర్ షేర్ల గత 12 నెలల కాలంలో 4-27శాతం తగ్గడం చాలా మందిలో ఆందోళనలు కలిగిస్తున్నాయి. ప్రస్తుత డౌన్‌గ్రేడ్ సైకిల్ ప్రారంభంలో ఉన్న అధిక అంచనాలు, ఇప్పటికే అంతర్నిర్మిత రికవరీ ఆశల కారణంగా ప్రస్తుత 12 నెలల ఫార్వర్డ్ ఎర్నింగ్ వృద్ధి అంచనాలు గత ఇన్‌ప్లెక్షన్ పాయింట్ల కంటే ఎకునకవగా 11-55 శాతం వద్ద ఉన్నాయని జెఎం ఫైనాన్షియల్ తెలిపింది. దీనికి తోడు ప్రస్తుత ఆదాయ వృద్ధి గత సంవత్సరం ఫార్మార్డ్ అంచనాల కంటే చాలా తక్కువగా ఉంది. ఇది




టిసిఎస్, విప్రోలకు 2013-17 కాలం మాదిరిగానే కనిపిస్తోందని, నిరంతర ప్రతికూల ఆదాయాలు ఆశ్చర్యకరంగా తక్కువ స్టాక్ రిటర్న్‌కి దారితీసిందని బ్రోకరేజ్ సంస్థ తెలిపింది. ఇన్ఫోసిస్ ఎర్నింగ్ పర్ షేర్ 12 నెలల ఫార్వర్డ్ ఎర్నింగ్స్ వృద్ధి అంచనా ప్రస్తుతం 11శాతంగా ఉందని కూడా తెలిపింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.